ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తాడేపల్లిగూడెం fb.com/vaartha

PUBLISHED FROM TADEPALLIGUDEM, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, SRIKAKULAM

29-6-2023 గురువారం సంపుటి : 29 సంచిక : 149, పేజీలు : 10+4 వెల : 6.50

జులై 24న 10 రాజ్యసభ సీట్లకు ఎన్నికలు 2లో

అమెరికాలో నగరాలను కమ్మేస్తున్న కార్చిచ్చు పొగ 5లో



బుధవారం న్యూఢిల్లీలో కేబినెట్ నిర్ణయాలను వెల్లడిస్తున్న కేంద్ర మంత్రులు మన్సుఖ్ మాండవీయ, అనురాగ్ ఠాకూర్

## చెరకు రైతులకు మద్దతు ధర
# క్వింటాల్‌కు రూ. 305

**జాతీయస్థాయిలో రిసెర్చి ఫౌండేషన్**

**ప్రధాని అధ్యక్షతన కేంద్ర కేబినెట్ నిర్ణయాలు**

**న్యూఢిల్లీ,జూన్ 28:** కేంద్రప్రభుత్వం చెరకు రైతులకు గిట్టుబాటుధరలను పెంచింది. ప్రస్తుత 2022:23 చెరకు సీజన్‌కు సంబంధించి సహేతుక మైన గిట్టుబాటుధరను క్వింటాలుకు 305 రూపాయలుగా నిర్ణయించింది. బేసిక్ రికవరీరేట్ 10.25శాతంగా అంచనావేసింది. ప్రధాని మోడీ అధ్యక్షతన జరిగిన కేబినెట్ వ్యవహారాల ఆర్థిక కమిటీ ఈమేరకు గిట్టుబాటుధరలనుఆమోదించింది. గతఏడాది అక్టోబరు నుంచి ఈ ఏడాది సెప్టెంబరు చివరివరకూ ఉన్న చెరకు సీజన్‌లో ≫2

# సాగులో కొత్త సంస్కరణలు



**● వ్యవసాయ రంగంలో ఎపికి జాతీయస్థాయి గుర్తింపు ● నిరాటంకంగా ఉచిత విద్యుత్ విధానం అమలు ● 10వేల మె.వా. సోలార్ విద్యుత్ ప్లాంటు ఏర్పాటు: సిఎం జగన్**

**విజయవాడ,జూన్28,ప్రభాతవార్తప్రతినిధి:** జాతీయ స్థాయిలో గుర్తింపును సాధించే విధంగా వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకుని వచ్చేందుకు ఎపి ప్రభుత్వం కార్యచరణ చేపట్టింది. రాష్ట్రానికి అత్యంత ప్రాధాన్యతతో కూడిన ఆర్థిక వనరుగా వ్యవసాయరంగాన్ని తీర్చిదిద్దాలని భావిస్తోంది. ఇప్పటికే రైతు భరోసా కేంద్రాలు, ఇ-క్రాపింగ్, బహుళార్థక ప్రయోజన కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. విత్తనం నుంచి నాణ్యమైన పంట ఉత్పత్తి,మార్కెటింగ్ బాధ్యతల్లో ప్రభుత్వం రైతుకు అండగా ఉంటుంది.రాష్ట్రంలో బలమైన ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దుతామని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు.రైతు భరోసా కేంద్రాలతో పాటుగా వారికి మార్కెటింగ్, యాంత్రీకరణ అంశాల్లో ప్రభుత్వం అండగా నిలుస్తోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయంగాన్ని అభివృద్ధి కోసం చేపట్టిన కార్యక్రమాలపై అధికారులకు ఎప్పటికప్పుడు మార్గదర్శకాలు జారీ చేస్తున్నారు. ఈ క్రమంలో ఆయన ఎప్పటికప్పుడు కీలక సూచనలను చేస్తూ రైతులకు వ్యవసాయ అవసరాల కోసం తొమ్మిదగంటల పాటు పగటి సమయాల్లో ఉచిత విద్యుత్తును అందిస్తామన్న వాగ్దానాన్ని మనం కచ్చితంగా అమలు చేస్తున్నామన్నారు. ఈ పథకానికి అనుగుణంగా విద్యుత్తుకు ఇబ్బంది లేకుండా 10వేల మెగా వాట్ల సోలార్ విద్యుత్తు ప్లాంటు ఏర్పాటు చేస్తున్నామన్నారు.పవన విద్యుత్తును వినియోగించే దిశలో చర్యలు తీసుకుంటున్నామన్నారు. తద్వారా వ్యవసాయానికి ఎటువంటి ఆటంకం తలెత్తకుండా విద్యుత్తును అందుబాటులోకి తీసుకుని వస్తున్నామన్నారు, మనం ఒక పథకాన్ని ప్రకటించిన తరువాత కార్యాచరణలో జాప్యం ఉండకూడదన్నారు. ప్రజలకు మన మీద విశ్వసనీయత ఉంది.అందుకు అనుగుణంగానే మన అడుగులు ముందుకు పడాలన్నారు. గత ప్రభుత్వం రైతులకు విద్యుత్తు సరఫరా విషయంలో తీరని అన్యాయం చేసిందన్నారు.తమ ప్రభుత్వం ఎన్నికల వాగ్దానానికి అనుగుణంగా రైతులందరికి పగటి పూట వ్యవసాయ అవసరాల కోసం తొమ్మిదిగంటల పాటు నిరాటంకంగా విద్యుత్తును సరఫరా చేస్తుందన్నారు.

ఉచిత విద్యుత్తు,మోటార్ల బిగింపు,రైతులకు అవగాహన తదితరంశాలపై సిఎం జగన్ అధికారులకు కీలక ఆదేశాలను జారీ చేసారు..గత ప్రభుత్వం రైతులకు రాత్రి సమయాల వ్యవసాయ అవసరాలకు విద్యుత్తును సరఫరా చేస్తామ్మని ప్రకటించి అందుకు విరుద్దంగా వ్యవహరించిందన్నారు.రైతు అవసరాలకు ఏనాడు సక్రమంగా విద్యుత్తును సరఫరా చేయలేదన్నారు,రాత్రి సమయాల్లో విద్యుత్తు ఇస్తామనడంతో చేలకు నీరు పెట్టేందుకు వెళ్లి రైతులు నానా ఇబ్బందులు పడే వారన్నారు. గత ప్రభుత్వం వ్యవసాయాన్ని ≫2

# 'అమ్మ ఒడి' నిధులు విడుదల



బుధవారం కురుపాంలో అమ్మఒడి నిధులను విడుదల చేస్తున్న సిఎం జగన్

**43 లక్షల మంది తల్లులకు రూ. 6394 కోట్ల పంపిణీ, తల్లుల ఖాతాల్లోకి నిధులు జమ**

**పార్వతీపురం (కురుపాం) జూన్ 28 (ప్రభాత వార్త) :** కురుపాంలో బుధవారం జరిగిన అమ్మఒడి నాలుగవ విడత పంపిణీ కార్యక్రమంలో ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి బటన్ నొక్కి సుమారు 43 లక్షల మంది తల్లుల ఖాతాలకు 6394 కోట్లరూపాయల నిధులను విడుదల చేసారు. పదిరోజుల పాటు పండుగ వాతావరణంలో తల్లుల ఖాతాలలో నిధులు జమ అవుతాయని తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న విద్యాశాఖమంత్రి బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి పాదయాత్రలో యిచ్చిన హామీ మేరకు డబ్బులేక ఏ విద్యార్థి ఇబ్బందులు పడకూడదని, తమ పిల్లలను బడికి పంపించే తల్లులకు భరోసా కల్పిస్తూ అమ్మఒడి పథకం అమలు చేస్తున్నట్లుతెలిపారు. మన రాష్ట్రంలో విద్యకు అమలు చేస్తున్న ≫2



## భీమ్ ఆర్మీచీఫ్ ఆజాద్‌పై కాల్పులు

**సహ్రాన్‌పూర్,జూన్ 28:** ఆజాద్ సమాజ్ పార్టీ జాతీయ అధ్యక్షుడు భీమ్ ఆర్మీ చీఫ్ చంద్రశేఖర్ ఆజాద్ కాన్వాయ్‌పై గుర్తుతెలియని వ్యక్తులు దాడికి పాల్పడ్డారు. ఉత్తరప్రదేశ్‌లోని సహ్రాన్‌పూర్‌లో ఒక కార్యక్రమంలో పాల్గొనేందుకు వెళుతుండగా కొందరు వ్యక్తులు ఆయనపై బహి ≫2

## ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీ

**విజయవాడ,జూన్28,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపిలోని మెడికల్ కాలేజీల్లో 202 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులను భర్తీ చేసారు. మొత్తం వైద్యకళాశాలల్లో 484 పోస్టుల భర్తీకి చర్యలు చేపటారు. ఇందులో 202 మందితో వైద్యవిద్యార్హతలు, రిజర్వేషన్లు, ఇతర ప్రతిభ అంశాల ఆధారంగా మెరిట్ జాబితాను సిద్ధం చేసారు.ఆ జాబితా ఆధారంగా పోస్టింగులు లభించాయి.ఇదే సందర్భంలో నిర్వహించిన సాధారణ బదిలీల ద్వారా బోధనాసుపత్రుల్లో పనిచేసే వైద్యుల్లో 170 మందికి స్థానచలనం కలిగింది.ఈ ప్రక్రియ అనంతరం మరో 17 మందికి పరస్పర బదలీలు జరిగాయి. పాత మెడికల్ కాలేజీ నుంచి కొత్తగా అందుబాటులోకి వస్తున్న కొత్త వైద్యకళాలల ఆస్పత్రులకు రెండేళ్ల నిబంధనల్లో వెసులుబాటు కల్పించి 15 మంది వైద్యులను బదలీ చేసారు.రాష్ట్రంలో ఈ విద్యాసంవత్సరం నుంచే అందుబాటులోకి వస్తున్న వైద్యకళాశాలల్లో వైద్య విద్యాబోధ నకు సిబ్బంది కొరత లేకుండా ప్రభుత్వం ఏర్పాట్లు చేసింది. ఇప్పటికే నూతనంగా ఈ విద్యాసంవత్సరం నుంచి తరగతులు ప్రారంభమవుతున్న వైద్యకళాశాలల్లో అవసరమైన అన్ని స్థాయిల బోధనేతర సిబ్బందిని, వైద్యులను, ఇతర విభాగాల నిపుణులను ప్రభుత్వం అందుబాటులోకి తీసుకుని వచ్చింది.




E-book today at www.marutisuzuki.com or visit your nearest Maruti Suzuki dealership. | Maruti Suzuki vehicles are now available under CSD & CPC* | For bulk order, mail at: nishant.vijayvergia@maruti.co.in.

AUTHORISED DEALERS: CENTRAL ANDHRA: VISHNU CARS PVT. LTD.: (NELLORE) CALL: 9100776888. NOVELTY REDDY & REDDY: (BHIMAWARAM) CALL: 9948814222. MITHRA AUTO: CALL: 8297174444. SANTOSH: CALL: 9209094999. VARUN: CALL: 9885260333. BHARGAVI: (NELLORE) CALL: 9848074447. JAYALAKSHMI: (GUNTUR) CALL: 7093522444, (ONGOLE) CALL: 9618599433. REDDY & REDDY MOTORS: (ELURU) CALL: 9133377574. E-OUTLETS: VARUN: (GUDIWADA) CALL: 9885260333, (JAGGIAHPET) CALL: 9885260333, (NUZVID) CALL: 9885260333. MITHRA AUTO: (MACHILIPATNAM) CALL: 8886063493. JAYALAKSHMI: (CHIRALA) CALL: 9100980063, (TENALI) CALL: 9100790152, (NARASARAOPET) CALL: 9959963538. BHARGAVI: (KAVALI) CALL: 7658923339, (GUDUR) CALL: 7658923339. REDDY & REDDY: (JANGAREDDY GUDAM) CALL: 9912911455, (TANUKU) CALL: 9553514455.

*Offer includes consumer offer, retail support, exchange offer, and ISL/ Corporate offer (wherever applicable) on S.Presso (Petrol- all variants except AGS). *Terms & Conditions apply. The terms and conditions are subject to change without any prior notice. The Limited edition is due to the addition of the Accessories kit. Accessories and features shown in the pictures may not be a part of the standard equipment and may vary according to the variant. Creative Visualization. The black glass shade on the vehicle is due to the lightning effect. Images used are for illustration purposes only. Colors shown may vary from actual body colors due to printing on paper. All offers are brought to you by Maruti Suzuki dealers only. Offers may vary from variant to variant. All offers shown are valid for limited period & for limited stock only. For more details, please contact your nearest ARENA dealership. Maruti Suzuki India Limited reserves the right to discontinue offers without notice. Above offer is valid till 30th June 2023.



బుధవారం ముంబయిలో మహారాష్ట్ర డిప్యూటీ సిఎం ఫడ్నవీస్‌కు కాలిబొటన వేలుతో తిలకం దిద్దుతున్న ఓ దివ్యాంగురాలు

# కాలివేలితో తిలకం దిద్దిన దివ్యాంగురాలు

## ఉద్వేగానికి గురైన ఫడ్నవీస్

**ముంబై, జూన్ 28:** మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు. రాష్ట్రంలోని జలగావ్ ప్రాంతంలో ప్రత్యేక అవసరాలున్న వ్యక్తుల కోసం దీపస్తంభ్ ఫౌండేషన్ నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న ఆయనకు ఓ యువతి తిలకం దిద్దారు. ఈ క్రమంలో చోటు చేసుకున్న సన్నివేశంతో ఆయన కళ్లు చెమర్చాయి. 'ఇప్పటి వరకు ఎందరో తల్లులు, సోదరీమణుల నుంచి నేను ఆశీర్వాదం తీసుకున్నాను. తిలకం స్వీకరించాను. ఇప్పుడు కూడా నాకు తిలకం దిద్దేందుకు ఓ సోదరి బొటనివేలు నా నుదిటి మీదకు చేరింది. అయితే అది చేతి వేలు కాదు..కాలి బొటనవేలు. జీవితంలో ఎదురయ్యే ఇలాంటి క్షణాలు ఒక్కసారిగా ఉద్వేగానికి గురిచేస్తాయి. కళ్లు చెమర్చేలా చేస్తాయి. ఈ సోదరి నాకు తిలకం దిద్ది, అదే వేళ్లతో హారతి ఇచ్చింది. అప్పుడు ఆమె మోహంలో చిరునవ్వు, కళ్లల్లో ఒకరకమైన మెరుపు కనిపించింది. 'నాకు ఎలాంటి పరిస్థితి ఎదురైనా సరే..నాకు ఎవరి జాలి, దయ అవసరం లేదు. ఆ పరిస్థితులను దాటుకొని వెళ్తాను అని ఆ మెరుపును చూస్తే నాకనిపించింది' అని ఫడ్నవీస్ ట్వీట్ చేశారు. అలాగే ప్రతిపోరాటంలో ఆమెకు అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.

# సాగులో కొత్త సంస్కరణలు

≫పూర్తిగా నిర్లక్ష్యం చేసిందన్నారు. ఈ పరిస్థిలను పాదయాత్ర సమయంలో తాను స్వయంగా చూసానన్నారు. ఎన్నికల ప్రణాళికలోను తాము వ్యవసాయానికి పగటి పూట తొమ్మిదిగంటల పాటు ఉచిత విద్యుత్తును అందిస్తామని ప్రకటించామన్నారు. అన్నట్లుగా ఆ వాగ్దానాన్ని నిలబెట్టుకున్నామన్నారు. ఇందుకు అనుగుణంగా వ్యవసాయ రంగంలో సంస్కరణలు అమలు చేస్తున్నామన్నారు. రాష్ట్ర ఆదాయ వనరుల్లో ప్రధానమైనదిగా వున్న వ్యవసాయం మరింత శక్తివంతం కావాలన్నారు. రైతులకు గత ప్రభుత్వం విద్యుత్తు రాయితీని భారీ మొత్తంలో పెండింగ్‌పెట్టిందన్నారు. తమ ప్రభుత్వం రూ.8655కోట్లు విద్యుత్తు రాయితీలను రైతులకు చెల్లించిందన్నారు. నాణ్యమైన విద్యుత్తును తొమ్మిది గంటలపాటు, నిరంతరాయంగా సరఫరా చేయడం కోసమే మీటర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ విషయంపై రైతులకు అధికారులు అవగాహన కలిగించాలన్నారు. ఉచిత సరఫరా, మీటర్లు అమరిక తదితరంశాలపై రైతులకు పూర్తి స్థాయిలో అవగాహన కలిగించాలని అధికారులను ఆదేశించారు. వ్యవసాయానికి అవసరమైన విద్యుత్తు విషయంలో మరో మూడు, నాలుగు దశాబ్దాలు పాటు ఇబ్బందులు లేకుండా మనం చర్యలు తీసుకుంటున్నామన్నారు.

10వేల మోగా వాట్ల విద్యుత్తు ప్లాంట్లు ఏర్పాటుకు సంబంధించిన ప్రణాళిక, ఒప్పందం తదితర ఏర్పాట్లు చురుగ్గా ముందుకు సాగాలన్నారు. క్షేత్ర స్థాయిలో గ్రామసచివాలయాల ఉద్యోగులు, గ్రామ వాలంటీర్లు ఉచిత విద్యుత్తు. మోటారుల గురించి రైతులకు నేరుగా వివరించాలన్నారు. వ్యవసాయ మోటార్లు అమర్చినంత మాత్రం చేత రైతులకు అదనంగా ఒక్క రుపాయి కుడా పడదన్నారు. మీటర్లు ఏర్పాటు చేయడం వలన ప్రతి 15 నిమిషాలకు ఒక పర్యాయం విద్యుత్తు సరఫరాను గురించి తెలుసుకునే వీలు కలుగుతుందన్నారు. దీని వల్ల ఎటువంటి అంత రాయం కలుగకుండా తొమ్మిదిగంటల పాటు విద్యుత్తు సరఫరా చేయవచ్చునన్నారు. విద్యుత్తు బిల్లుల మొత్తాన్ని ప్రభుత్వం నేరుగా రైతుల బ్యాంకు ఖాతాల్లో జమచేస్తుందన్నారు,.ఆ తరు వాత రైతులు అదే నగదును విద్యుత్తు బిల్లు కింద డిస్కములకు చెల్లిస్తారన్నారు. ఈ మొత్తం ప్రక్రియలో రైతులకు ఏ మాత్రం భారం పడద న్నారు. ఈ విషయమై రైతులకు పూర్తి అవగాహన కల్పించాలన్నారు. ఆ మేరకు అన్ని గ్రామ సచివాల యాల్లో పోస్టర్లు తప్పని సరిగా ప్రదర్శించాల న్నారు. నాణ్యమైన విద్యుత్తును పగటిపూట తొమ్మిదిగంటలపాటు సరఫరా చేయడానికే మీటర్లు వ్యవస్థను అందుబాటులోకి తీసుకుని వచ్చినట్లు అధికారులు రైతులకు అర్ధమయ్యే విధంగా చెప్పా లన్నారు. ఆ ప్రక్రియలో భాగంగా గ్రామ, మండల, డివిజన్, జిల్లా స్థాయిలో ఏర్పాటు చేసిన కమి టీలు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ఈ కార్యక్ర మంపై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు.

ప్రజలకు ముఖ్యంగా రైతులకు మెసెజ్ క్లియరుగా ఉండాలన్నారు. ఎక్కడా అపోహలకు అవకాశం ఇవ్వకూడదన్నారు. ట్రాన్స్ ఫార్మర్లు, మీటర్లు ఏర్పాటులో నాణ్యతకు అత్యంత ప్రాధాన్యతను ఇవ్వాలన్నారు. మనం ఒక పని చేసామంటే అది కచ్చితంగా అమలు కావాలన్నారు. మన కార్యక్ర మంలో నాణ్యాత ప్రమాణాలతో కూడిన ప్రయోజనం అత్యవసరమన్నారు. మీటర్లు, ట్రాన్స్‌పోర్టుల ఏర్పాటుల్లో నాణ్యత విషయంలో రాజీపడకూడదన్నారు. అవసరమైతే కేంద్రప్రభుత్వ ఎజెన్సీ (ఈఈఎస్ఎల్)తో మాట్లాడాలన్నారు. వ్యవసాయరంగంలో వస్తున్న మార్పులపై మన పొరుగు రాష్ట్రాలు, దేశాలు ప్రశంసిస్తున్నాయన్నారు.



ఢిల్లీలో బుధవారం స్కూటర్ మెకానిక్ అవతారమెత్తిన రాహుల్ గాంధీ

# ఆజాద్‌పై కాల్పులు

≫ రంగంగా కాల్పులుజరిపారు. ఈ ఘటనలో ఆయనకు తూటా తగలడంతో చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై పోలీస్ అధి కారి డా. విపిన్ టాడా మాట్లాడుతూ చంద్రశేఖర్ ఆజాద్ కాన్వాయ్‌పై కొందరు కారులోవెళుతూ కాల్పులు జరిపారు. ఆయనకు ఒక తూటా తగిలింది. ఆజాద్ పరిస్థితి ప్రస్తుతం బాగానే ఉంది. చికిత్స నిమిత్తం ఆయన్ను సిహెచ్‌సి ఆసుపత్రికి తరలించామని, ఈఘటనపై పోలీసులు దర్యాప్తు కొనసాగుతున్నదని తెలిపారు.

మరోవైపు చంద్ర శేఖర్‌పై కాల్పులు జరిపిన వ్యక్తులు హర్యానా లైసెన్స్ నంబరు ప్లేటు కలిగిన కారులోవచ్చి కాల్పులు జరిపి ఆయన్ను గాయపరిచినట్లు గుర్తించారు. ఈ ఘటన సమయంలో చంద్ర శేఖర్ ఆజాద్ టయోటా ఫార్చ్యూనర్ వాహనంలో ప్రయాణిస్తున్నారు. కారు లోని సీటు, డోర్‌పై బుల్లెట్లు తగిలినట్లుగుర్తించారు. ఆయన ప్రయాణిస్తున్న కారుసమీపంలోకి దూసు కొస్తూ పలు రౌండ్ల కాల్పులు జరిపారని ఆయన పోలీసులకు వివరాలు అందించారు.

# జులై 24న 10 రాజ్యసభ సీట్లకు ఎన్నికలు

## కేంద్ర ఎన్నికల సంఘం నోటిఫికేషన్

**న్యూఢిల్లీ,జూన్ 28:** ప్రస్తుతం ఖాళీగా ఉన్న పది రాజ్యసభ స్థానాల ఎన్నికలకు కేంద్ర ఎన్నికల సంఘం నోటిఫికేషన్ జారీచేసేందుకు సిద్ధంచేస్తోంది. గోవా, గుజరాత్, పశ్చిమబెంగాల్ వంటి రాష్ట్రాల్లో ఈస్థానాలు న్నాయి. ప్రస్తుత ఎంపిల పదవీకాలం జులై ఆగస్టుల్లో ముగియనున్నందున వారి స్థానాలకు ఎన్నికలు నిర్వహించాల్సి ఉంది. వీరిలో విదేశాంగశాఖమంత్రి జైశంకర్‌కూడా ఉన్నారు. గోవా రాజ్యసభ స్థానంతోపాటు గుజరాత్ లోని మూడు, పశ్చిమబెంగాల్‌లోని ఆరుస్థానాలకు వచ్చేనెల 24వ తేదీ జరుగుతుందని తెలిపింది. ఉదయం తొమ్మిది గంటలనుంచి సాయంత్రం నాలుగు గంటలవరకూ నిర్వహిస్తారు. ఓట్లలెక్కింపు అదేరోజు జరుగుతుంది. వచ్చేనెల ఆరవ తేదీ నోటిఫికేషన్ జారీచేస్తారు. నామినేషన్ల దాఖలుకు తుదిగడువు జులై 13గా నిర్ణయించారు. నామినేషన్ల పరిశీలన జులై 14వ తేదీ నిర్వహిస్తారు నామినేషన్ల ఉపసంహారణకు జులై 17వ తేదీగా నిర్ణయించినట్లు ఎన్నికల సంఘం ప్రకటించింది. అలాగే పశ్చిమ బెంగాల్‌లోని ఒక స్థానానికి ఉప ఎన్నికనుకూడా నిర్వహిస్తోంది. టిఎంసి ఎంపి ల్యూయిజిన్హో ఫలీరో రాజీనామాతో ఈ స్థానం ఖాళీ అయింది. ఈస్థానానికి కూడా ఉప ఎన్నిక నిర్వహించనున్నట్లు కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించింది.

# ముస్లిములకు బక్రీదు శుభాకాంక్షలు తెలిపిన సిఎం జగన్

**విజయవాడ, జులై 28, ప్రభాతవార్త ప్రతినిధి** :ముస్లీం సోదర సోదరీమణులకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి బక్రీద్ శుభాకాంక్షలు తెలియచేశారు. త్యాగం, సహనం బక్రీద్ పండుగ ఇచ్చే సందేశాలన్నారు. "దైవ ప్రవక్త ఇబ్రహీం మహోన్నత త్యాగాన్ని స్మరించుకుంటూ... ఈ పండుగ జరుపుకుంటారన్నారు. భక్తి భావం, విశ్వాసం, కరుణ, ఐక్యతకు సంకేతమైన ఈ పండుగను భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుపుకోవాలని" సిఎం జగన్ ఆకాంక్షించారు. అల్లాహ్ ఆశీస్సులు ప్రజలందరికి ఎల్లప్పుడు ఉండాలని ముఖ్యమంత్రి జగన్ అభిలషించారు.

# ప్రజా సంపదను దోచుకుంటున్న పాలకులు

## పీపుల్స్ మార్చ్ పాదయాత్రలో భట్టి

**మోతె, జూన్ 28, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో ప్రజల సంపదను అందకుండా పాలకులు దోచుకుంటారని కాంగ్రెస్ పార్టీ శాసనసభ పక్షనేత భట్టి విక్రమార్క అన్నారు. బుధవారం మోతె మండల కేంద్రం నుండి కొనసాగిన పీపుల్స్ మార్చ్ పాదయాత్రలో మండల ప్రజలు, రైతులు నిరుద్యోగులు, మహిళలతో, ఏకమై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని కెసిఆర్ కుటుంబంతో పాటు బిఆర్ఎస్ మంత్రులు, ఎమ్మెల్యేలు సంపదని దోచుకుంటున్నారని అన్నారు. రైతుబందు పేరుతో వేలఎకరాలు ఉన్న భూస్వామ్య కుటుంబాలు కోటీశ్వరులు అవుతున్నారని అన్నారు. దళితులకు మూడెకరాలు భూమి ఇస్తామని చెప్పి భూములను లాక్కుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దళితున్ని ముఖ్యమంత్రి చేస్తామని సిఎం రెండు దపాలుగా దళితులను మోసం చేసి కుటుంబ పాలన చేస్తున్నారన్నారు. దరణి పేరుతో తెలంగాణ ప్రభుత్వం రైతుల భూములన్ని లాక్కుంటుందని అన్నారు. మేము అధికారంలోకి వస్తే ఉమ్మడి నల్గొండ జిల్లాలో పెండింగ్‌ఉన్న జలయజ్ఞం ప్రాజెక్టులన్ని పూర్తిచేస్తామని, ఎస్ఎల్‌బిసీ టన్నెల్ స్వరంగం పూర్తిచేసి నల్గొండ జిల్లాకు నీల్లు అందిస్తామని అన్నారు. సాగర్ ఎడమ కాలువ ద్వారా నీటిని చివరి ఆయకట్టు వరకు అందిస్తామని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే నిరుద్యోగులకు ఉద్యోగాలు, నిరుద్యోగ భృతి నెలకు 4000 రూపాయలు అందిస్తామన్నారు. రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రూపాయలను రుణమాఫీ చేస్తామన్నారు. కౌలు రైతులకు కూడా రైతుబంధు అందిస్తామని అన్నారు. ఇండ్లు లేని నిరుపేద కుటుంబాలకు 5 లక్షల రూపాయలతో ఇందిరమ్మ ఇళ్లను నిర్మిస్తామన్నారు. మహిళా పొదుపు సంఘాలకు బ్యాంకు రుణాలు అందిస్తామని పావుల వడ్డీ రుణాలను సకాలంలో అందిస్తామన్నారు. కుటుంబంలో మహిళలకు గ్యాస్ సిలిండర్‌ను 500 రూపాయలకు అందిస్తామన్నారు.

SINGAM KUIL RED WEDNESDAY
DrawDate on:28/06/23

DAY - SINGAM SERIES Dr No:193
1st Prize Rs.100000/- 563427
2nd Prize Rs.7000/- 44047
3rd Prize Rs.3500/-
07027 11180 11256 22723 41666
53978 71177 88844 95540 95988
4th Prize Rs.200/-
0580 0817 1017 1614 3457 3782 4426
5600 7135 9522
5th Prize Rs.100/-
1487 2424 3026 3126 4990 5274 8458
8708 8975 9770
6th Prize Rs.50/-
0022 1775 3163 4326 6277 7309 9104
0057 1974 3198 4735 6338 7327 9205
0264 2142 3219 4763 6492 7387 9266
0484 2254 3530 4844 6503 7409 9376
0535 2561 3538 4896 6586 7605 9494
0553 2591 3588 5080 6722 7710 9604
0634 2738 3713 5175 6772 7784 9624
0847 2739 3845 5240 6929 8198 9786
1014 2801 3883 5248 6957 8360 9837
1228 2862 3937 5342 7104 8665 9898
1250 2864 3951 5436 7176 8756
1327 2899 3991 5537 7211 8867
1343 3017 3999 5939 7240 8881
1445 3030 4000 5993 7272 8949
1677 3151 4101 6073 7294 9022

DAY - KUIL SERIES Dr No:193
1st Prize Rs.100000/- 375298
2nd Prize Rs.7000/- 04634
3rd Prize Rs.3500/-
06227 23045 23540 36810 46808
60716 63946 66348 89107 97096
4th Prize Rs.200/-
0633 0662 1316 2411 3205 7713 8377
8532 8712 9569
5th Prize Rs.100/-
0457 1262 2462 2628 2791 3769 5623
6303 7508 7647
6th Prize Rs.50/-
0133 1642 3688 5271 6248 7494 8844
0320 1649 3803 5365 6305 7559 8954
0360 1751 4198 5476 6354 7725 9069
0467 1896 4235 5561 6359 7832 9194
0533 1995 4245 5578 6555 7945 9271
0596 2169 4262 5603 6610 7973 9362
0687 2199 4306 5626 6741 8094 9368
0784 2256 4345 5696 6821 8180 9449
0928 2509 4453 5701 6830 8444 9946
1009 2540 4468 5719 6865 8473 9978
1072 2804 4801 5730 6898 8601
1289 3016 5097 5928 7193 8602
1329 3424 5165 5933 7216 8642
1333 3510 5197 5967 7290 8753
1416 3681 5228 6165 7385 8760

ROSA DEAR PEARL WEDNESDAY
DrawDate on:28/06/23

DAY - ROSA SERIES Dr No:193
1st Prize Rs.100000/- 495370
2nd Prize Rs.7000/- 50953
3rd Prize Rs.3500/-
02625 12126 23396 78968 86408
91680 93743 96898 96930 97559
4th Prize Rs.200/-
0363 2653 4052 6040 7301 7534 7746
8922 9161 9675
5th Prize Rs.100/-
4105 4924 6657 7544 7604 7756 8295
8506 8975 9873
6th Prize Rs.50/-
0026 1460 3336 4677 6111 7299 8900
0122 1593 3406 4772 6238 7339 9268
0353 1753 3415 5177 6314 7405 9295
0419 1799 3521 5274 6418 7571 9324
0529 2074 3524 5278 6430 7769 9403
0624 2093 3537 5308 6534 7934 9487
0651 2130 3778 5401 6599 8012 9552
0696 2234 3844 5570 6613 8438 9727
0736 2287 3996 5623 6650 8484 9745
0802 2548 4117 5725 6674 8582 9883
0855 2600 4173 5857 6834 8627
1111 2689 4224 5873 6888 8669
1140 3074 4307 5944 7012 8828
1283 3140 4380 6071 7020 8848
1303 3293 4535 6080 7286 8875

DAY - DEAR SERIES Dr No:193
1st Prize Rs.100000/- 234243
2nd Prize Rs.7000/- 64341
3rd Prize Rs.3500/-
07023 27622 30399 33184 35724
44315 52574 59791 66860 75438
4th Prize Rs.200/-
0154 1476 3279 3707 4769 5120 5681
6285 7045 8640
5th Prize Rs.100/-
1562 1815 3533 3576 5706 5811 6507
6710 8196 9071
6th Prize Rs.50/-
0028 1215 2538 4019 5837 7063 8501
0101 1218 2619 4044 5927 7224 8594
0161 1224 2728 4124 6096 7239 8690
0163 1798 2769 4373 6264 7344 9132
0281 1901 2791 4400 6470 7443 9212
0431 1981 2821 4448 6480 7533 9522
0510 2008 2854 4508 6508 7617 9661
0647 2036 3061 4562 6539 7620 9746
0775 2041 3096 4599 6563 7634 9937
0786 2263 3282 5142 6731 7789 9981
0841 2291 3333 5291 6813 7815
0847 2430 3437 5419 6827 8062
0960 2446 3537 5421 6851 8121
0974 2507 3589 5759 7014 8328
1208 2527 3764 5761 7051 8339

THANGAM VAIRAM FORTUNE WEDNESDAY
DrawDate on:28/06/23

DAY - THANGAM SERIES Dr No:193
1st Prize Rs.100000/- 599302
2nd Prize Rs.7000/- 49839
3rd Prize Rs.3500/-
00267 21888 37787 38328 43683
51142 54967 69101 69297 70926
4th Prize Rs.200/-
0588 1437 2525 3425 4172 5364 5708
6542 6780 6799
5th Prize Rs.100/-
0438 0713 1665 2458 3106 4138 6393
7108 8900 9015
6th Prize Rs.50/-
0054 1952 3480 4608 6154 7512 9335
0178 1958 3502 4800 6162 7624 9341
0184 2095 3508 4988 6349 7713 9363
0186 2276 3519 4989 6394 8029 9365
0313 2313 3537 5009 6483 8231 9434
0447 2383 3568 5048 6602 8278 9640
0455 2480 3637 5445 6653 8367 9762
0600 2650 3702 5648 6724 8457 9783
0875 2708 3749 5722 6742 8461 9898
1139 2848 3852 5726 6902 8500 9918
1208 2889 3913 5764 7348 8541
1341 3260 3991 5797 7359 8681
1352 3310 4125 5847 7467 8712
1772 3321 4341 5896 7468 8967
1847 3382 4543 6097 7492 9034

DAY - VAIRAM SERIES Dr No:52
1st Prize Rs.50000/- 257956
2nd Prize Rs.7000/- 90389
3rd Prize Rs.3500/-
18573 32088 39645 39848 40818
43014 48221 53783 59620 84668
4th Prize Rs.200/-
1414 1951 2099 2469 2657 3741 4739
6680 7068 8646
5th Prize Rs.100/-
0041 0831 0842 3087 3231 3841 4786
4903 5438 7377
6th Prize Rs.50/-
0277 2059 3232 5267 6992 8109 9341
0508 2068 3287 5334 7108 8239 9519
0620 2096 3364 5427 7193 8351 9525
0621 2169 3570 5515 7201 8458 9681
0687 2201 3583 5883 7216 8576 9703
0749 2212 3634 5942 7271 8623 9781
0775 2294 4007 5957 7304 8734 9903
0996 2634 4543 6049 7353 8766 9928
1013 2739 4577 6150 7375 8860 9977
1027 2797 4623 6339 7572 9035 9994
1038 2810 4741 6384 7591 9075
1073 2834 4941 6396 7650 9099
1135 2840 4964 6662 7718 9175
1193 3080 4970 6694 7814 9199
1353 3176 5226 6843 7894 9218

NALLANERAM MANI FORTUNE WEDNESDAY
DrawDate on:28/06/23

DAY - NALLANERAM SERIES Dr No:193
1st Prize Rs.50000/- 637295
2nd Prize Rs.7000/- 29922
3rd Prize Rs.3500/-
02714 23603 32414 36163 53595
59769 73196 73554 88703 88959
4th Prize Rs.200/-
0174 3028 3355 4210 4219 6659 7133
8943 9651 9762
5th Prize Rs.100/-
0558 0716 1012 1727 2138 2502 3323
7842 8666 9470
6th Prize Rs.50/-
0019 1316 2296 3161 4265 6839 8803
0226 1402 2349 3240 4610 6949 9008
0381 1467 2496 3527 4840 7083 9039
0478 1587 2543 3624 5021 7206 9045
0516 1609 2692 3704 5193 7232 9225
0519 1670 2695 3709 5196 7409 9338
0542 1671 2737 3747 5229 7526 9375
0694 1683 2776 3791 5615 7541 9426
0741 1713 2821 3847 5702 7805 9643
0757 1797 3039 3848 5789 8021 9733
0846 1835 3056 3870 5817 8065
0901 1840 3059 3963 6280 8095
0929 2164 3107 4012 6519 8181
0985 2195 3125 4135 6635 8201
1113 2257 3126 4204 6697 8403

DAY - MANI SERIES Dr No:52
1st Prize Rs.50000/- 788244
2nd Prize Rs.7000/- 73329
3rd Prize Rs.3500/-
19248 26079 31250 33175 38322
54329 71272 75970 83530 97261
4th Prize Rs.200/-
1197 2407 2424 3255 4397 5171 6173
6276 6281 7713
5th Prize Rs.100/-
1008 3284 5403 5433 5884 7551 7704
8311 8965 9917
6th Prize Rs.50/-
0006 2216 3636 5017 6087 7423 9087
0030 2231 3690 5044 6206 7545 9375
0469 2262 3815 5119 6285 7727 9377
0489 2406 3840 5151 6415 7807 9490
0537 2796 4133 5229 6450 7906 9504
0671 2805 4291 5263 6628 8069 9528
0770 2817 4509 5281 6653 8168 9768
0839 2830 4573 5512 6672 8226 9792
0913 2920 4826 5534 6713 8252 9843
1013 2957 4842 5540 6754 8328 9866
1112 3090 4904 5652 6789 8358
1351 3091 4913 5718 6933 8540
1419 3155 4922 5853 6957 8555
1691 3248 4944 5866 7043 8714
2133 3507 4988 5934 7173 8891

KUMARAN VISHNU STAR WEDNESDAY
DrawDate on:28/06/23

DAY - KUMARAN SERIES Dr No:193
1st Prize Rs.50000/- 243438
2nd Prize Rs.7000/- 25173
3rd Prize Rs.3500/-
20754 36011 39000 49456 58317
58512 81918 85443 88991 93882
4th Prize Rs.200/-
0016 3659 3740 5637 6464 8240 9019
9368 9513 9862
5th Prize Rs.100/-
0508 0859 1919 3839 4274 4545 6195
6209 7074 9818
6th Prize Rs.50/-
0087 1537 2783 4549 6639 8199 9021
0274 1578 2930 5086 6685 8347 9143
0357 1625 2942 5242 6686 8436 9151
0359 1650 3393 5318 6717 8483 9271
0370 1714 3426 5467 6790 8514 9283
0382 1884 3530 5510 7060 8524 9323
0413 1944 3727 5677 7113 8709 9339
0545 2010 3785 5745 7216 8795 9510
0553 2202 3957 5852 7334 8796 9721
0685 2212 4149 5986 7404 8832 9996
0687 2278 4157 6259 7457 8862
0706 2282 4175 6261 7700 8864
1077 2425 4384 6316 7709 8937
1176 2647 4486 6578 7820 8944
1462 2747 4489 6626 7881 8968

DAY - VISHNU SERIES Dr No:193
1st Prize Rs.50000/- 836475
2nd Prize Rs.7000/- 53769
3rd Prize Rs.3500/-
01535 02866 20181 20584 27741
40789 47905 67902 76249 82330
4th Prize Rs.200/-
0354 0486 0726 2782 3092 4605 4995
6493 6745 8966
5th Prize Rs.100/-
0099 0418 0629 4919 6404 7571 7722
7874 8986 9545
6th Prize Rs.50/-
0114 1793 2943 4741 6272 7895 8964
0202 1846 2946 4818 6488 7916 9141
0319 1924 3129 4894 6625 7974 9247
0386 1976 3137 5006 6637 8036 9289
0582 2010 3221 5056 6659 8148 9320
0607 2223 3421 5061 6744 8365 9324
0695 2287 3710 5062 6819 8595 9403
0708 2589 3997 5091 6933 8688 9425
0863 2642 4002 5833 6949 8723 9512
1035 2647 4094 5864 7314 8737 9760
1211 2681 4115 6044 7342 8833
1212 2683 4248 6045 7555 8838
1344 2815 4343 6186 7563 8881
1363 2853 4648 6224 7788 8909
1391 2855 4673 6254 7815 8941

SWARNALAXMI LION EMERALD WEDNESDAY
DrawDate on:28/06/23

SWARNALAXMI SERIES Dr No:193
1st Prize Rs.50000/- 436143
2nd Prize Rs.7000/- 69934
3rd Prize Rs.3500/-
14488 25517 36604 47339 58252
69442 71720 82184 82707 93656
4th Prize Rs.200/-
0431 0780 1816 2158 2684 3965 4001
5664 6232 8555
5th Prize Rs.100/-
0751 1484 1753 3605 3639 4414 7195
7975 9022 9258
6th Prize Rs.50/-
0320 1215 3339 4743 6567 7663 8903
0446 1227 3545 4754 6638 7683 8983
0456 1242 3556 4888 6639 7794 9002
0470 1376 3567 4924 6762 7982 9193
0484 1547 3645 5022 6773 7996 9244
0643 1662 3898 5405 6856 7997 9269
0662 2085 3935 5451 6946 8010 9335
0785 2096 3939 5504 6955 8073 9489
0806 2591 4134 5777 7053 8151 9500
0835 2628 4243 5779 7147 8328 9821
0875 2713 4345 5831 7219 8357
1043 2787 4462 5857 7265 8612
1148 2861 4598 6004 7350 8618
1171 3001 4691 6178 7404 8810
1209 3076 4727 6445 7592 8894

DAY - LION SERIES Dr No:52
1st Prize Rs.50000/- 135519
2nd Prize Rs.7000/- 92516
3rd Prize Rs.3500/-
13720 24689 35337 35873 46654
46895 57979 68489 79620 81397
4th Prize Rs.200/-
1981 1987 3908 4082 4338 4868 6328
6643 7412 8785
5th Prize Rs.100/-
2176 2626 3212 5440 5585 7186 8120
8197 8451 9538
6th Prize Rs.50/-
0241 1550 3114 4408 6073 7756 8896
0308 1587 3158 4479 6090 7866 9026
0421 1614 3370 4488 6174 7896 9140
0577 1637 3372 4599 6175 7991 9160
0636 1719 3422 4782 6276 8178 9441
0664 1725 3435 4919 6299 8267 9600
0827 2084 3441 5290 6382 8292 9651
0855 2163 3442 5348 6506 8412 9706
0999 2504 3527 5404 6565 8443 9707
1048 2535 3569 5436 6682 8502 9745
1118 2561 3670 5506 6715 8507
1135 2576 3970 5629 6975 8663
1427 2622 4170 5745 7117 8692
1497 2906 4346 5999 7271 8752
1545 2907 4384 6032 7435 8769

# 'అమ్మ ఒడి' నిధులు విడుదల

≫ పధకాలను యితర రాష్ట్రాల వారు అమలు చేయుటకు అద్యయనం చేస్తున్నారని, విద్యారంగంలో మన రాష్ట్రం దేశానికే ఆదర్శంగా ఉందని తెలిపారు. విద్యారంగంలో డిజిటల్ విధానాన్ని అమలుచేస్తూ బైజూస్ కంటెంట్‌తో టాబ్‌లు పంపిణీ చేసినట్లు తెలిపారు. శాసనసభ్యులు పాముల పుష్పశ్రీవాణి మాట్లాడుతూ ప్రజల చిరకాలకోరిక మేరకు పార్వతీపురం జిల్లాను ఏర్పాటుచేసినందుకు ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రంలో విద్యఅభివృద్ధికి అమ్మ ఒడి, విద్యాకానుక, నాడు-నేడు, విద్యాదీవెన, వసతిదీవెన వంటి తొమ్మిది పదకాలు ముఖ్యమంత్రి అమలు చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలలో కూడా సీట్లు లేవని బోర్డులు పెడుతుండటం రాష్ట్రంలో విద్యానాణ్యతకు ప్రామాణికమని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న నాణ్యమైన విద్యతో ప్రభుత్వ పాఠశాలలలో చదువుకున్న విద్యార్థులు ప్రైవేటు విద్యాసంస్థలకు పోటీగా రాష్ట్ర స్థాయి ర్యాంకులు, ప్రవేశ పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధిస్తున్నారన్నారు. నియోజకవర్గంలో ప్రజలకు కావలసిన నాలుగు ప్రోజెక్టులు మంజూరు చేయాలని కోరారు. గుమ్మడిగెడ్డ మినిరిజర్వాయరు, గరుగుబిల్లివద్ద వంతెన, జంఝావతి నదిపై ఉల్లభద్ర వద్ద లిఫ్ట్ ఇరిగేషను ప్రోజెక్టు, జీడి పప్పు ప్రోసెసింగ్ యూనిట్ మంజూరు చేయాలని కోరారు. జిల్లా కలెక్టరు నిశాంత్ కుమార్ మాట్లాడుతూ 2022 సంవత్సరం ఏప్రిల్ 4వ తేదీన పార్వతీపురం జిల్లా ఏర్పడిందని, ప్రభుత్వ పథకాల అమలుతో జిల్లా అభివృద్ధి సాధిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో 85 వేల మంది తల్లులకు 129 కోట్ల రూపాయలు అమ్మఒడి నాలుగవ విడత నిధులు అందజేస్తున్నట్లు తెలిపారు. నాడు-నేడు పధకంలో భాగంగా మొదటి విడతలో 486 పాఠశాలలలో 111 కోట్లరూపాయలతో పనులు పూర్తిచేయడం జరిగిందని, రెండవ విడతలో 545 పాఠశాలలలో 145 కోట్లతో పనులు జరుగుతున్నట్లు తెలిపారు. జిల్లాలో 10వేల మంది విద్యార్థులకు ట్యాబ్ లు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ప్రస్తుతం అమలు చేస్తున్న పధకాలు భవిష్యత్ తరాలకు ఫలాలు అందుతాయని తెలిపారు. కార్యక్రమంలో కె.జి.బి.వి. తొమ్మిదవ తరగతి విద్యార్థి ఎస్. మణిశ్వరి, కురుపాం ఎపి మోడల్ స్కూలు విద్యార్థిని సుచరిత మాట్లాడుతూ తమ పాఠశాలలలో కల్పించిన సదుపాయాలు చాలా బాగున్నాయని, నాడు నేడు పధకం ద్వారా అన్నిరకాల వసతులు కల్పించారని, కార్పొరేట్ విద్యాసంస్థలకు దీటుగా ఇంగ్లీషుమీడియం ప్రవేశ పెట్టడంతో తాను తెలుగు మీడియం నుండి ఇంగ్లీషు మీడియం నకు మారినట్లు తెలిపారు. జగనన్న విద్యాకానుక ద్వారా అందిస్తున్న వస్తువులు తమకు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని, పౌష్టికాహారం గోరుముద్ద పధకం ద్వారా అందిస్తున్నారని సంతోషం వ్యక్తంచేసారు. డిజిటల్ విద్యా విధానంలో బైజ్యూస్ ద్వారా పాఠ్యాంశాలు అందిస్తున్నారని, ఇంగ్లీషు మీడియం విద్యావిధానంలో విప్లవం తీసుకువచ్చిందని తెలిపారు. ఉత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులకు జగనన్న ఆణిముత్యాలు ద్వారా అందిస్తున్న ప్రోత్సహం తమకు స్ఫూర్తిదాయకమన్నారు. హెలిపాడ్ నుండి సభావేదిక వద్దకు వచ్చే మార్గంలో ముఖ్యమంత్రికి ప్రజలు పూలతో స్వాగతం పలికారు. రోడ్ షోలో ముఖ్య మంత్రికి స్వాగతం పలుకుతూ ఏర్పాటుచేసిన తప్పెటగుళ్లు, సవర, కోలాటంనృత్యం, సిరంతాన్ నృత్యం మరియు సభావేదిక వద్ద ఏర్పాటుచేసిన రేలారేలారే, ధింసానృత్యం, శివశ్రీ నృత్య నికేతన్ వారి నాట్య కార్యక్రమాలు ప్రజలను అలరించాయి. కార్యక్రమంలో ముందుగా ముఖ్యమంత్రి లబ్దిదారులతో ఫోటోదిగిన అనంతరం, జిల్లాకు సాధించిన అవార్డులు, ప్రగతిపై ఏర్పాటుచేసిన ఫోటోఎగ్జిబిషన్‌ను తిలకిం చారు. జాతీయ ఉత్తమపంచాయతీ అవార్డు 2023, పదవతరగతి ఉత్తీర్ణత ఫలితాలు, ప్రాథమిక మౌళిక సదుపాయాల కల్పనలో నీతి ఆయోగ్ మొదటి స్థానం, సాలూరు మున్సిపాలిటీ స్వచ్ఛ సర్వేక్షన్ 2022, ఆయుష్మాన్ ఉత్కృష్ట పురస్కార్ 2022 అవార్డులు, మారుమూల ప్రాంతాలకు మొబైల్ కనెక్టివిటీ, ఆర్ఒ ఎఫ్ఆర్ భూములు అభివృద్ధి గురించి జిల్లా కలెక్టరు నిశాంత్ కుమార్ ముఖ్యమంత్రికి తెలియజేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జి మంత్రి గుడివాడ అమర్ నాథ్, ఉప ముఖ్యమంత్రి పీడికరాజన్నదొర, జిల్లా పరిషత్ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, పార్లమెంటు సభ్యులు గొడ్డేటి మాధవి, బెల్లాన చంద్రశేఖర్, పాఠశాల విద్య ముఖ్య కార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్, ఇంటర్మీడియెట్ విద్య కమిషనరు సౌరభ్ గౌర్, పాఠశాల మౌలిక వసతులు కమిషనరు కె.భాస్కర్, జాయింటు కలెక్టరు ఆర్. గోవిందరావు, జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్, శాసనమండలి సభ్యులు పాలవలస విక్రాంత్, శాసనసభ్యులు విశ్వసరాయి కళావతి, అలజంగి జోగారావు, ఎస్.చినవెంకట అప్పలనాయుడు, బిడ్డుగొండ అప్పలనాయుడు, కంబాల జోగులు, ఇతర అధికారులు, అనధికారులు పాల్గొన్నారు.

# క్వింటాల్‌కు రూ. 305

≫క్వింటాలుకు 305 రూపాయలుగా నిర్ణయించినట్లు ప్రకటించింది. వీటికితోడు ప్రతి క్వింటాలుకు రూ.3.05చొప్పున ప్రీమియం కేటాయిస్తారు. ఈ మొత్తం రికవరీరేట్ 10.25శాతానికి దాటకుండా ఉంటుంది. చెరకు రైతుల అభ్యున్నతి సంక్షేమం కోసం ఎలాంటి తగ్గింపులు లేకుండా ధరలునిర్ణయించినట్లు మంత్రి అనురాగ్‌ఠాకూర్ తెలిపారు. చక్కెర మిల్లులు రికవరీ 9.5శాతం తక్కువ ఉంటే రైతులు క్వింటాలుకు 282.125 చొప్పున ధరలు పొందుతారు. గత సీజన్‌లో 275రూపాయలు ఉన్న క్వింటాలుధరను రికవరీ ఆధారంగా ధరలునిర్ణయించారు. క్వింటాలుకు 305రూపాయలుగా ప్రకటించారు. గత సీజన్‌కంటే ఎఫ్ఆర్‌పిని క్వింటాలుకు 5.1శాతం పెరిగింది. అలాగే కేబినెట్ తాజాగా జాతీయస్థాయిలో ఒక రీసెర్చి ఫౌండేషన్ ఏర్పాటుకు ఆమోదం తెలిపింది. ప్రపంచస్థాయిలో ఇతర దేశాలకు ధీటుగా ఈ ఫౌండేషన్ పనిచేసేవిధంగా తీర్చిదిద్దుతున్నట్లు సమాచార మంత్రి వివరించారు. దేశంలో పరిశోధన అభివృద్ధిరంగాన్ని మరింత విస్తృతపరిచేందుకు కేంద్రం ఈనిర్ణయాన్ని ప్రకటించింది. ఇందుకు సంబంధించిన బిల్లును పార్లమెంటులోప్రవేశపెడతారు. ఇప్పటివరకూ ఉన్న సైన్స్ అండ్ ఇంజనీరింగ్ రీసెర్చిబోర్డు చట్టం 2008స్థానంలో ఈ బిల్లు అమలుకువస్తుంది. ఈ రీసెర్చి ఫౌండేషన్‌లో 15నుంచి 25 మంది నిష్ణాతులైన పరిశోధకులు, వృత్తినిపుణులు పర్యవేక్షకులుగా ఉంటారని, పాలకవర్గం ప్రధాని అధ్యక్షతన పనిచేస్తుందని కేబినెట్ వివరాలను సమాచార మంత్రి వివరించారు.

## వారం - వర్జ్యం

**29-6-2023 గురువారం**
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం,
ఆషాఢ మాసం, శుక్ల పక్షం, కార్తె ఆరుద్ర
ఏకాదశి రా.10-36; స్వాతి మ.01-07
వర్జ్యం సా.06-46 ల 08-23
రా.కా.మ.1-30 ల 3-00 వ
యమగండం ఉ.6-00 ల 7-30 వ
దుర్ముహూర్తం ఉ.10-00 ల 10-48 వ
మ.2-48 ల 3-36 వ

## వార్తాఫలం

**మేషం:** ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు. ఆర్థికంగా బాగుంటుంది.

**వృషభం:** అన్ని వ్యవహారాల్లో విజయం సాధిస్తారు. మిత్రులను కలుసుకుంటారు.

**మిథునం:** తీర్థ యాత్రలు చేస్తారు. ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తారు.

**కర్కాటకం:** గృహ లాభం. ఆరోగ్య, ఆహార సలహాలు పాటించండి.

**సింహం:** శుభ కార్యాలకు అధిక ధనం ఖర్చు చేస్తారు. వ్యాపారులకు సామాన్యం.

**కన్య:** ఉద్యోగాభివృద్ధి బాగుంటుంది. ప్రయత్నాలు ఫలిస్తాయి.

**తుల:** క్రయ-విక్రయాలు లాభదాయకం. ఉద్యోగులకు ప్రశంసలు లభిస్తాయి.

**వృశ్చికం:** సంతోషంగా గడుస్తుంది. స్త్రీలకు శుభ యోగం. వ్యాపారులకు బాగుంటుంది.

**ధనుస్సు:** వృత్తి ఉద్యోగాల్లో వున్నవారికి బాగుంటుంది. ముఖ్యమైన పనులు పూర్తి.


**మకరం:** విందు-వినోదాల్లో పాల్గొంటారు. స్త్రీలకు శుభ యోగం.

**కుంభం:** ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తారు. ప్రతికూలతలున్నా పనులు పూర్తి.

**మీనం:** ఆలోచనల్లో స్థిరత్వం లోపిస్తుంది. ఆరోగ్య సమస్యలుంటాయి.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# భావితరాలకు ఆదర్శం ప్రవక్తల జీవితం



## నేడు బక్రీద్ పర్వదినం

**శ్రీకాళహస్తి, జూన్ 28 ప్రభాతవార్త:** నేడు పవిత్ర పండుగ బక్రీద్. ముస్లింలు ప్రపంచవ్యాప్తంగా జరుపుకునే రెండు పండగల్లో రెండవది బక్రీద్. మక్కాలో బుధవారం బక్రీద్ పండగ సందర్భంగా ఈదుల్ అజ్‌హా ప్రార్థనల్ని కోట్లాది మంది భక్తులు ఆచరించనున్నారు. భారత దేశంలో నేడు బక్రీద్ జరుపుకో నున్నారు. ఇందుకు పుణ్యక్షేత్రమైన శ్రీకాళహస్తి ముస్తాబు అవుతుంది. ఉదయం 7. గంటల నుంచే వివిధ ఈద్‌గాహ్‌లలో ప్రార్థనలకు సన్నాహాలు చేస్తున్నారు. నమాజు ఆచరించి వెళ్లి ఖుర్‌బానీ ఇవ్వాల్సి ఉంటుంది కాబట్టి ఉదయం 9గంటల లోపల అన్ని ఈద్‌గాహ్‌లలో నమాజులు పూర్తి చేయుటకు సన్నాహాలు జరుగుతున్నాయి.

**ఖుర్బానీ ప్రాధాన్యత:**
ముస్లిం సోదరులు ప్రపంచవ్యాప్తంగా జరుపుకునే పండగల్లో రెండు ప్రధానమైనవి. ఇందులో 30 రోజుల పాటు ఉపవాస దీక్షలు ఆచరించి జరుపుకునే పండగను రంజాన్ అంటారు. ఇస్లాం మత వ్యాప్తి కోసం దేవుని ఆజ్ఞ కోసం తన కన్నబిడ్డను సైతం తన చేతులతో బలి (ఖుర్బానీ) ఇచ్చిన రోజూ బక్రీద్ అంటారు. మానవుడు ఆచరించాల్సిన నాలుగు ధర్మాలను పవిత్ర రంజాన్ మాసంలో ఆచరించగా ఐదవది అయిన హాజ్ సందర్శనం బక్రీద్‌లో ఆచరిస్తారు. 'బక్రీ' అంటే మేక అని ఈద్ అంటే 'పండగ' అని అర్థం. బక్రీద్ అంటే దైవాజ్ఞను పాటించే భక్తులు దేనైనా సమర్పిస్తారు( ఖుర్బానీ )అనటానికి నిదర్శనంగా చెప్పవచ్చు. మానవుని సృష్టించిన దేవుడు ప్రపంచంలో అన్ని విధాల సదుపాయాల్ని కల్పించి వాటిని అనుభవిస్తూ తనను ధ్యానం చేయమని ఆదేశించాడు. ఈ ఆదేశాలను ఆచరించిన ప్రవక్తల జీవితాలను భావి తరాలకు అందించేందుకు పవిత్ర ఖుర్ ఆన్‌లో పలు సంఘటనలను పొందుపరచారు. అలాగే హదీసుల్లో వివరించారు. బక్రీద్ ప్రాధాన్యతకు సంబంధించి ఖురాన్‌లోని అల్ తౌబా 24లో పేర్కొన్నారు. ఇబ్రహీం సొలైలా అలాహోసొల్లాం భగవంతుని ఆజ్ఞతో తన కన్న బిడ్డను బలి ఇవ్వటం గమనిస్తే 'త్యాగనిరతి'కి నిదర్శనంగా చెప్పవచ్చు, ఈ పండగ సందర్భంగా జరిపే ప్రార్థనలను 'ఈదుల్ ఆజహ్' అని చెబుతారు. పండగలంటే కొత్త బట్టలు ధరించటం, సంతోషంగా గడపడమే కాదు. అన్ని జన్మల్లో కెల్లా అత్యుత్తమమైప మానవ జన్మను ప్రసాదించిన భగవంతునికి కృతజ్ఞతలు తెల్పుకుంటూ, భక్తి ప్రవత్తులతో ఆయన సన్నిధిలో సామూహికంగా మోకరిల్లి తమ జీవితాలను సన్మార్గంలో నడుపుటకు ప్రార్థిస్తూ పునరంకితం చేసుకోవటం అని చెప్పవచ్చు. ఈ నేపథ్యంలోనే పవిత్ర స్థలమైన 'మక్కాలో' హాజ్ జరపటం అని చెప్పవచ్చు.

**బక్రీద్ ప్రాధాన్యత ఏమిటి**
బక్రీద్ అంటే మేకను బలి ఇవ్వటం అని చెబుతారు. అయితే ఈ సంఘటన వెనుక సంఘటనలు ఏమిటని పరిశీలిస్తే భగవంతుని ఆజ్ఞ కోసం కన్నబిడ్డలను కూడా నిర్దాక్షిణ్యంగా బలి ఇచ్చే ప్రవక్తలున్నారా? అనే కథనం సాక్ష్యంగా ఉంది. ప్రవక్తల్లో ఒకరైన ఇబ్రహీం ఖలీలుల్లా భగవంతుని మార్గంలో నడుస్తుండే వారు. అయితే వారి తాత తండ్రులు విగ్రహారాధన చేసే వారు. కానీ ఇబ్రహీం మాత్రం విగ్రహారాధన కూడదనే వారు. భగవంతుడు బావి తరాలకు తమ భక్తుల చరిత్రలను చాటిచెప్పటానికి ఎన్నో పరీక్షలు చేసే వారు. అలాంటి పరీక్షల్లో ఇబ్రహీం ఖలీలుల్లా కూడా ఒకరై ఇస్లాం చరిత్రలో చిరస్థాయిగా నిలిచారు. ఇబ్రహీం ఖలీలుల్లాను 'దేవుని మిత్రుడనే' పేరు కూడా ఉంది. ఆతన్ని భగవంతుడు పరీక్షించ దలచారు. 80 సంవత్సరాల వయసు స్ల వరకు ఇబ్రహీం ఖలీలుల్లాకు సంతతి లేదు. తరువాత వారి ప్రార్థనలతో రెండవ భార్య హాజీరాకు ఓ మగసంతానం కల్గింది. ఈ బిడ్డకు వారు ఇస్మాయిల్‌జబీ ఉల్లా అని పేరు పెట్టారు. 80 సంవత్సరాల తరువాత మగసంతానం కల్గటంతో ఇబ్రహీం ఖలీలుల్లా వారి భార్యలు సారా సొల్లే అలాహోసొల్లాం, హాజీరాలు ఎంతో ప్రేమానురాగాలతో చూసుకునే వారు. అయితే దేవుడు ఆయన్ను పరీక్షించదలచి దైవదూత జిబ్రాయిల్ ద్వారా ఓ సందేశాన్ని పంపారు. దాని ప్రకారం 80 సంవత్సరాల తరువాత జన్మించిన చిన్నారిని, పురిటిలో ఉన్న భార్య హాజీరాను నేటి జమ్ జమ్ బావి ఉన్న చోట నాడు మనుషులే కాదు. కనీసం పక్షులు కూడా సంచరించని ఎడారిలో కనీసం నీటి చుక్క కంటికి కనబడని ప్రాంతంలో వదలి పెట్టారు. భార్య హాజీరా తనను ఎందుకు ఇక్కడ వదలి పెడుతున్నారని ప్రశ్నించగా ఇది దైవాజ్ఞ అని ఇబ్రహీం ఖలీలుల్లా సమాధానం చెప్పటం గమనించదగ్గ విషయం. ఆమెతో పాటు ఇష్కఇజా(చర్మపు సంచి)లో ఖర్జూరపు కాయలు,కొంత నీటిని మాత్రమే ఉంచారు. ఎడారిలో ఓ పెద్ద కొండ వెనుక వదలి పెట్టారు. ఆయన ఇచ్చిన ఖర్జూరపు కాయలు, నీరు పూర్తికాగా మంచినీటి కోసం ఆమె పరితపించి పడిన అగచాట్లు వర్ణనాతీతం. ఆ చిన్నారి పాలకోసం ఏడుస్తూ నేలమీద కాలు రువ్వగా వచ్చిన నీటి కొలనే నేడు 'జమ్ జమ్' అంటారు. హాజీరా నీటి కోసం ఆహారం కోసం పరితపించిన ప్రాంతాన్నే 'నేడు హాజ్‌కు వెళ్ళు యాత్రికులు' సంచరించే సఫా, మరువా మైదానాలంటారు. ఈ ప్రాంతాల్లో నేడు హాజ్ యాత్రికులు తప్పని సరిగా (ఫర్జ్) సందర్శిస్తారు.

**దేవుని ఆజ్ఞతో బిడ్డను బలి ఇచ్చిన ప్రవక్త**
తరువాత ఇస్మాయిల్‌జబీ ఉల్లాకు నాలుగుసంవత్సరాల వయస్సు వచ్చింది. రోజుల బిడ్డగా ఉన్నపుడే పరీక్షలను ఎదుర్కొన్న ఆయనకు మరో అగ్నిపరీక్ష ఎదురైంది. తన తండ్రి ఇబ్రాహీం ఖలీలుల్లా ఎంతో ప్రేమగా చూసుకునే వారు. భగవంతుడు మరో సారి తన మిత్రుడు అయిన ఇబ్రాహీం ఖలీలుల్లాకు పరీక్ష పెట్టారు. ఆయన కలలో వరుసగా మూడు రోజులు 'నీకు అత్యంత ప్రీతిపాత్రమైన దానినిత్యజించాలని' వచ్చింది. మొదటి రోజు కలకు పరిహారంగా ఒంటెలను ఖుర్బానీ ఇస్తారు. రెండవ రోజూ అలాగే కల వచ్చింది. 60 సురఖ్ (బాగా ఆరోగ్యంగా) ఉన్న ఎరుపు రంగు కల్గిన ఒంటెలను బలిదానం ఇచ్చారు. మూడో రోజు కూడా అలాగే కల వచ్చింది. దాంతో ఖలీలుల్లా ఆలోచనలో పడ్డారు. తనకు ప్రపంచంలో అన్నింటి కన్నా అత్యంత ప్రీతిపాత్రమైనది తన బిడ్డ ఇస్మాయిల్. కాబట్టి దైవాజ్ఞ తన బిడ్డను బలి కోరుతోందని నిర్ణయించుకున్నారు. అయితే కన్నతండ్రి కడుపుతీపి ఆతన్ని కలచి వేస్తున్నా భగవంతుని ఆజ్ఞ పాటించటం తన ధర్మంగా భావించారు. దాంతో తన సతీమణిని ఇస్మాయిల్‌ను తన సే న్నహితుని మిలాఖత్( కలపటానికి) కోసం తీసుకెళుతున్నాను చక్కగా అలంకరించాలని సూచిస్తారు. భర్త మాటను జవదాటని హాజిరా ఇస్మాయిల్‌ను ముస్తాబు చేసారు. అయితే'సైతాన్' హాజీరాను, ఇస్మాయిల్‌ను పలుమార్లు రెచ్చగొడుతూ ఇ బ్రహీం భగవంతుని ఆజ్ఞతో బలి ఇవ్వటానికి తీసుకెళుతున్నారని భగ్నపరచుటకు ప్రయత్నించినా ఫలించలేదు. ఆ చిన్నారి ఇస్మాయిల్‌ను సైతాన్ నిన్ను మీ తండ్రి భగవంతుని ఆజ్ఞతో బలి ఇవ్వటానికి తీసుకెళుతున్నారన్నపుడు దేవుని ఆజ్ఞను పాటించటం కన్నా తనకు ఏం కావాలని ప్రశ్నించటం గమనించదగ్గ విషయం. ఇబ్రహీం చేతిలో తాడు(రోప్) కత్తి కళ్ళ నుంచి నీరు పెల్లుబుతుండగా గుండె నిండా విషాదంతో మైదానంలోకి తీసుకెళ్ళారు. అయితే తండ్రి తనను బలి ఇచ్చే టప్పుడు ఆయన చేతులు వణుతాయని తాను గిల గిల్లాడే సమయంలో ఓర్చుకోలేరు కాబట్టి తండ్రీ! నన్ను బలి ఇచ్చేటప్పుడు మీరు కళ్ళకు గంతలు కట్టుకోండి. నా కాళ్ళు చేతులు కట్టిపడేయండి, తనన్ను బోర్లా పడుకోబెట్టండి అని సూచించటం ఆ తండ్రి గుండెల్ని పిండివేసింది. ఆ తండ్రి కొడుకుల త్యాగనిరతి భావితరాలకు మార్గదర్శకంగా మారింది. అయితే బలి ఇచ్చే సమయంలో కత్తి తెగకపోవటం ఇబ్రాహీం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేయటం కత్తి నుంచి అశరీర వాణి 'ఇబ్రహీం నేను నీ ఆజ్ఞను పాటించాలా? దేవుని ఆజ్ఞను పాటించాలా? అని' ప్రశ్నించటం సత్యసంధతకు నిదర్శనంగా నిలిచింది. దేవుడు తన మిత్రుని దైవాజ్ఞ పాలనను మెచ్చి జిబ్రాయిల్ ద్వారా స్వర్గం నుంచి ఓ దుంబా( మంచి జాతి పొట్టేలు లాంటిది)ను పంపటం కత్తి దాని మెడమీద తెగటం జరిగింది. దీనినే ఖుర్బానీ అంటారు. ఈ సంఘటనకు నిదర్శనంగా నేడు 'బక్రీద్' పండగను జరుపుకుంటున్నారు.

**హాజ్ యాత్ర**
దైవప్రవక్త ఇబ్రాహీం ఖలీలుల్లా, ఆయన కుమారుడు కలసి నిర్మించిన నగరమే 'మక్కా'. అక్కడ దైవప్రార్థనకు నిర్ధారించిన స్థలమే కాబా. ప్రపంచంలోని కోట్లాది మంది ముస్లింలు బక్రీద్ సందర్భంగా దర్శించుకునే,నిర్వహించే హాజ్ యాత్ర. గతంలో హాజ్ యాత్రను ఎంతో వ్యవప్రయాసలతో నిర్వహించేవారు. కానీ నేడు సునాయాశంగా మారింది. రవాణా సదుపాయాలు పెరిగాయి. మన దేశం నుంచి కూడా హాజ్ యాత్రకు వెళ్లటానికి ప్రభుత్వాలు పలు వెసులుబాట్లు కల్పిస్తున్నారు.



## జులై 3న పెదజీయర్ స్వామి

# చాతుర్మాస్యదీక్ష సంకల్పం

**తిరుమల,జూన్ 28ప్రభాతవార్తప్రతినిధి:** రామానుజాచార్యుల వంశపారంపర్య ఆచారంలో భాగంగా తిరుమల తిరుపతి దేవస్థానం హెచ్‌హెచ్ పెద్ద జీయర్‌స్వామి చాతుర్మాస దీక్ష సంకల్పం జులై 3న నిర్వహిస్తారు. హైందవ సనాతన వైదిక ధర్మంలో ఈ చాతుర్మాస దీక్షలకు ఎంతోప్రాముఖ్యత ఉంది. శ్రావణ, భాద్రపద, ఆశ్వయుజ, కార్తీక పవిత్ర మాసాలలో ఆచార్యపురుషులు స్నాన,జప,హోమ, వ్రత దానాదులను లోకకల్యాణార్థం నిర్వహించడం ఆనవాయితీ. ఇందులో భాగంగా పెద్దజీయర్‌స్వామి నేతృత్వంలో చాతుర్మాస దీక్ష సంకల్పం అత్యంత వైభవంగాచేపడతారు. వ్యాసపూర్ణిమ మరుసటిరోజు నుండి ఈ చాతుర్మాసదీక్ష సంకల్పం చేయడం విశేషం.
తిరుమల క్షేత్ర సాంప్రదాయాన్ని పాటిస్తూ ముందుగా పెద్దజీయంగారు తిరుమలలో బేడి ఆంజనేయస్వామి ఆలయం పక్కన ఉన్న జీయం గారు మఠంనుంచి చిన్నజీయంగారు శిష్య బృందంతో కలసి ముందుగా వరాహస్వామి ఆలయాన్ని, స్వామిపుష్కరిణి దర్శించిన అనంతరం ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఆలయానికి విచ్చేస్తారు.
ఇక్కడ ఆలయ మహాద్వారం వద్ద టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, ఆలయ అర్చకులు మర్యాదపూర్వకంగా పెద్దజీయం గారు,చిన్నజీయంగారు శిష్యులను ఆహ్వానిస్తారు. జీయంగార్లు వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్న తరువాత రంగనాయకుల మండపంలో పెద్ద జీయర్‌కి మేల్‌ఛాట్‌వస్త్రాన్ని, చిన్నజీయర్‌కి నూలు చాటువస్త్రాన్ని బహుకరిస్తారు. స్వామివారి తీర్థప్రసాదాలు అందజేస్తారు. ఈ శాస్త్రోక్త కార్యక్రమంతో చాతుర్మాసదీక్ష ప్రారంభిస్తారు.

## రేపటి నుంచి తిరుపతి కపిలేశ్వరుని పవిత్రోత్సవాలు



**తిరుమల,జూన్ 28ప్రభాతవార్తప్రతినిధి:** ప్రసిద్ధ పుణ్యక్షేత్రం తిరుపతినగరంలోని తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో శైవాలయం కపిలేశ్వర స్వామి ఆలయంలో రేపటినుంచి జులై 2వతేదీ వరకు మూడురోజులు పవిత్రోత్సవాలు శాస్త్రోక్తంగా నిర్వహిస్తారు. ఈ పవిత్రోత్సవాలకు గురువారం సాయంత్రం అంకురార్పణ జరుగుతుంది. ఏడాది పొడవునా ఆలయంలో జరిగే అర్చనలు, ఉత్సవాల్లో తెలియక ఏవైనా దోషాలు జరిగినా, ఆలయ పవిత్రతకు ఎలాంటిలోపం రానీయకుండా శైవాగమ శాస్త్రం ప్రకారం ఈ ఉత్సవాలు నిర్వహిస్తారు. జూన్ 30వతేదీ శుక్రవారం మొదటిరోజు ఉదయం ఉత్సవమూర్తులకు స్నపనతిరుమంజనం, సాయంత్రం కలశపూజ,హోమం, పవిత్రప్రతిష్ట నిర్వహిస్తారు. రెండవరోజు జులై 1వతేదీ శనివారం ఉదయం పవిత్రసమర్పణ, సాయంత్రం యాగ శాలలో పూజ,హోమం చేపడతారు. జులై 2న ఆదివారం ఉదయం మహాపూర్ణాహుతి, కలశోద్వాసన, పవిత్ర సమర్పణ నిర్వహిస్తారు. సాయంత్రం 6గంటలకు పంచమూర్తులైన కపిలేశ్వరస్వామి, కామాక్షిఅమ్మవారు, విఘ్నేశ్వరుడు, సుబ్రమణ్య స్వామి, చండికేశ్వరస్వాములకు ఏకాంతంగా ఆస్థానం నిర్వహిస్తారు.

## ఎసిబికి పట్టుబడిన చందర్లపాడు వీఆర్వో



**చందర్లపాడు (విజయవాడ), జూన్28,ప్రభాత వార్తప్రతినిధి:** ఎన్టీఆర్ జిల్లా చందర్లపాడుకు చెందిన వీఆర్వో వడ్లమూడి వెంకట నరసింహారావు రూ.నాలుగు వేలు లంచాన్ని కక్షిదారుడునుంచి తీసుకుంటూ బుధవారం ఎసిబికి పట్టుబడ్డాడు. చందర్లపాడుకు చెందిన పాపోలు శ్రీనివాసరావు విజయవాడ కరెన్సీనగర్‌లో నివాశముంటున్నారు. ఆయన తన స్వగ్రామంలో 8సెంట్లు భూమి ఉంది. ఖాళీగా ఉన్న ఈ స్థలంకు సంబంధించి స్వాధీనం కోసం ప్రాసెసింగ్ చర్యలు కోసం వీఆర్వో వెంకట నరసింహారావు అలియాస్ వాసును ఆశ్రయించారు. తనకు ఈ పనిచేసి పెడితే రూ.13000 ఇవ్వాలని వాసు డిమాండ్ చేసాడు. అడ్వాన్సుగా రూ.4వేలు ఇవ్వాలని డిమాండ్ చేసారు. దాంతో పాపాలో శ్రీనివాసరావు ఎసిబి 14400 కాల్ సెంటర్, ఎసిబి యాప్ ద్వారా అవినీతి నిరోధకశాఖాధికారులకు ఫిర్యాదు చేసారు ఇది గమనించిన రాష్ట్ర డిజిపి రాజేంద్రనాథ్‌రెడ్డి ఆదేశాలు,.ఆయన సూచనలను అనుసరించి ఈ రోజు శ్రీనివాసరావు వీఆర్వో వాసుకు లంచం ఇస్తుండగా ఎసిబి అధికారులు రెడ్‌హెండెడ్‌గా పట్టుకున్నారు. ఎసిబికి పట్టుబడిన వీఆర్వో వాసుపై గతంలోను పలు అవినీతి ఆరోపణలున్నాయి.

## విచక్షణారహితంగా ఇద్దరు కుమారులపై తండ్రి కత్తితో దాడి

**శ్రీకాకుళం, జూన్ 28 ప్రభాతవార్త:** శ్రీకాకుళం జిల్లాలో ఓ దారుణమైన ఘటన వెలుగులోకి వచ్చింది. భార్యపై ఉన్న అనుమానంతో కుటుంబం మొత్తాన్నే హతమార్చాలని అనుకున్నాడో వ్యక్తి. ఈ క్రమంలో తన ఇద్దరు కుమారులపై విచక్షణారహితంగా కత్తితో దాడి చేశాడు. ఈ ఘటనలో పెద్దకుమారుడు అక్కడికక్కడే మృతి చెందగా రెండో కుమారుడు తీవ్ర గాయాలతో హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నాడు. సమాచారం అందిన వెంటనే ఈఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం జిల్లాలోని ఎచ్చెర్ల మండలం కుప్పిలికి చెందిన కుప్పయ్య అనే వ్యక్తికి భార్య హారమ్మపై ఉన్న అనుమానంతో ఏడాదిగా ఆమెను వేధింపులకు గురి చేస్తున్నాడు. దీంతో పాటు భార్య తప్పు చేసేందుకు తన కుటుంబ సభ్యులే సహకరిస్తున్నారన్న అనుమానంతో కుటుంబ సభ్యులందరినీ హతమార్చాలని పథకం వేశాడు. అతడి ఇద్దరుకుమారులు వేరే జిల్లాలో ఉపాధి పనులు నిమిత్తం వెళ్లి ఇటీవలే గ్రామదేవత పండగ కోసం కుప్పిలి వచ్చారు. అందరూ ఒకేచోట ఉండడంతో ఇదే అదనుగా భావించిన కుప్పయ్య మంగళవారం రాత్రి ఇంటిలో నిద్రిస్తున్న కుటుంబ సభ్యులపై విచక్షణా రహితంగా దాడికి పాల్పడ్డాడు. ఈ క్రమంలో మొదట తన పెద్దకుమారుడు కొంద్రు తాతారావు (26)పై కత్తితో దాడి చేశాడు. ఈ ఘటనలో తాతారావు అక్కడికక్కడే మృతి చెందాడు అనంతరం మరో కుమారుడు కామరాజుపై దాడి చేయగా తీవ్ర గాయాలతో అతడు ప్రస్తుతం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో చికిత్సపొందుతున్నాడు. ఈ ఘటనలో భార్య హారమ్మ, కుమార్తె లక్ష్మి తప్పించుకుని తమ ప్రాణాలను కాపాడుకున్నారు.

## ఎఎన్‌యులో ఆన్‌లైన్ సేవలు

### సర్టిఫికెట్‌ల కోసం ఇ-సర్వీస్‌ను ప్రారంభించిన విసి



ఆన్‌లైన్ సేవలను ప్రారంభిస్తున్న విసి ప్రొఫెసర్ పి.రాజశేఖర్ తదితరులు

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,జూన్28, ప్రభాతవార్త:** వర్సిటీలో విద్యను అభ్యసించిన విద్యార్థులకు ఆన్‌లైన్ సేవలను అందించే ఉద్దేశ్యంతో బుధవారం వీసి ప్రొఫెసర్ పి.రాజశేఖర్ ఈ-సర్వీసెస్‌ను ప్రారంభించారు. వర్సిటీ ఏర్పాటుచేసినప్పటి నుంచి నేటి వరకు విద్యార్థులకు సంబంధించిన అన్ని సర్టిఫికెట్‌లకు వర్సిటీకి రాకుండానే పొందే అవకాశం కల్పించింది. www.anue-services.in ద్వారా దరఖాస్తు చేసుకున్న వారికి సర్టిపికెట్‌లను వారికి పంపుతారు. సర్టిఫికెట్‌లను సంబందిచిన వివరాలను మొబైల్, కంప్యూటర్, ఇంటర్నెట్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు. సంబందింత సర్టిఫికెట్‌కు నిర్ణయించిన ఫీజులను ఆన్‌లైన్ ద్వారా క్రెడిట్, డెబిట్, నెట్‌బ్యాకింగ్, యూపిఏ ద్వారా చెల్లించి దరఖాస్తులు చేసుకోవాలి. సర్టిఫికెట్‌లను రెండు విధాలుగా ఫీజులు చెల్లించుకోవచ్చు. సాధారణ విధానంలో ఫీజు దరఖాస్తు చేసుకుంటే 20రోజులలో, తత్కాల్ ద్వారా ఫీజు చెల్లిస్తే 3రోజులలో అభ్యర్థులు సూచించిన చిరునామాకు సర్టిఫకెట్‌లు పోస్ట్ చేయడం జరుగుతుంది. రెగ్యులర్ విధానంలో చదివిన విద్యార్థులకు మాత్రమే ఈ అవకాశం ఉంది. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య బి.కరుణ, సిఇ బి.నర్సారెడ్డి, ఏసిఇ రెడ్డి ప్రకాశరావు, వికాస అధ్యక్షుడు టి.అనిల్‌కుమార్, ప్రధాన కార్యదర్శి కావూరి శ్రీనివాసరావు, డాక్టర్ గోపీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## కలిమిశ్రీకి కుసుమ ధర్మన్న సాహిత్య సేవా పురస్కారం



**విజయవాడ,జూన్28,ప్రభాతవార్తప్రతినిధి:** సుప్రసిద్ధ అంబేద్కరిస్టు,బహుజన సాహిత్య ఉద్యమకర్త కుసుమ ధర్మన్న స్మారక పురస్కారం విజయవాడకు చెందిన సీనియర్ పాత్రికేయుడు, సాహిత్యవేత్త కలిమికొండ సాంబశివరావు (కలిమిశ్రీ)కి లభించింది. తొలి అంబేద్కరిస్టు కవిగా కుసుమ ధర్మన్న ప్రసిద్ధులు,"మా కొద్దీ నల్ల దొరతనం" అంటూ నినాదం చేసారు. ఆయనపేరిట ఆయన మనవరాలు డాక్టర్ రాధా కుసుమ హైదారాబాద్‌లో ఏర్పాటు చేసి కళాపీఠం ప్రతి ఏటా కలిమిశ్రీకి కుసుమ ధర్మన్న సాహిత్య సేవా పురస్కారాలు అందిస్తోంది. ఈ అవార్డును అందుకోనున్న కలిమిశ్రీ ఆధునీక తెలుగు సాహిత్యంలో ప్రసిద్ధులు, మంచి కార్టూనిస్ట్‌గాను గుర్తింపు పొందారు. నవ్యాంధ్ర రచయితల సంఘం ప్రధాన కార్యదర్శిగా, నవమల్లెతీగ సామాజిక సాంస్కృతిక, సాహిత్య పత్రికల ద్వారా ఆయన సాహిత్య,కళా సేవను అందిస్తున్నారు. రాష్ట్ర,జాతీయ,అంతర్జాతీయ స్థాయిలో పలు సాహిత్య కార్యక్రమాలు, కవి సమ్మేళనాలను నిర్వహించారు. కలిమిశ్రీకి కుసుమ ధర్మన్న సాహిత్య సేవా పురస్కారం కింద కలిమిశ్రీకి రూ.11,116ల నగదుతో పాటు జ్ఞాపిక, శాలువాతో సత్కారం చేస్తారు. జూలై16న విజయవాడలో జరిగే ప్రత్యేక సాహిత్య కార్యక్రమంలో కలిమిశ్రీకి కుసుమ ధర్మన్న సాహిత్య సేవా పురస్కారం అందజేస్తారు.

## ప్రభుత్వ ఉద్యోగుల సంఘం నాయకుడికి హైకోర్టులో స్వల్ప ఊరట

**విజయవాడ,జూన్28,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రభుత్వ ఉద్యోగుల సంఘం నాయకుడు కెఆర్ సూర్యనారాయణకు రాష్ట్ర హైకోర్టులో స్వల్ప ఊరట లభించింది. విజయవాడ పటమట పోలీసులు నమోదు చేసిన కేసులో ముందస్తు బెయిల్ పిటిషన్ దాఖలు చేసుకునేందుకు ఆంధ్రప్రదేశ్ హైకోర్టు అనుమతి నిచ్చింది. జూలై7వ తేదిలోఆ సూర్యనారాయణ బెయిట్ పిటిషన్‌పై విచారణ జరిపి నిర్ణయం చెప్పాలని ఏసీబీ కోర్టును హైకోర్టు ఆదేశించింది. ముందస్తు బెయిల్ పిటిషన్‌పై హైకోర్టు బుధవారం విచారణ జరిపింది. ఈ సందర్భంలో విజయవాడ ఎసిబి కోర్టు ఉత్తర్వులు వెలువడే వరకు పిటిషనర్‌పై తొందరపాటు చర్యలు తీసుకోవద్దని పోలీసులను ఆదేశించింది. ఈ కేసు విచారాణాధికార పరిధి తమకు లేదంటునే, కేసు లోతుల్లోకి వెళ్ళాల్సిన అవసరముందని హైకోర్టు కింది కోర్టును ప్రశ్నించింది. ముందస్తు బెయిల్ నిరాకరిస్తూ 12వ ఏడిజే/6వ అదనపు ఎంఎస్‌జే కోర్టు జూన్15న ఇచ్చిన ఉత్తర్వులు రద్దు చేసామని హైకోర్టు వ్యాఖ్యానించింది.
ఎసిబి కోర్టు తాజా విచారణ జరిపి బెయిల్ పిటిషన్‌పై నిర్ణయం తీసుకోవాలని కోరింది. ముందస్తు బెయిల్ పిటిషన్ కింద కోర్టు ఇచ్చిన ఉత్తర్వులను హైకోర్టు రద్దు చేసింది. దీంతో ఈ కేసులో ఏసీబీ కోర్టులో సూర్యనారాయణ పిటిషన్ వేసుకోవచ్చు.

# 'ఆపరేటివ్ ఆర్థోప్లాస్టీ సమ్మిట్' పేరుతో లైవ్‌సర్జరీలు

## బర్డ్ ఆస్పత్రి చరిత్రలో నూతన అధ్యాయం



**తిరుమల,జూన్ 28ప్రభాతవార్తప్రతినిధి:** వైద్య హబ్‌గా రూపుదిద్దుకుంటున్న తిరుపతి నగరంలో తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలోని బర్డ్ ఆస్పత్రి చరిత్రలోనే నూతన అధ్యాయానికి శ్రీకారం చుడుతున్నారు. ఈనెల 30వతేదీ నుండి జులై 2వతేదీ వరకు మూడురోజులపాటు "ఆపరేటివ్ ఆర్థోప్లాస్టీ సమ్మిట్"పేరుతో లైవ్‌సర్జరీలు నిర్వహించే కార్యక్రమం చేపడుతోంది. టిటిడి అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఈ కార్యక్రమానికి సంబంధించి దేశంలోని 200మంది పైగా ఆర్థో వైద్యులు హాజరవుతున్నారు. ఇందుకు సంబంధించి ఏర్పాట్లన్నీ పూర్తయ్యాయని బర్డ్ఆస్పత్రి ప్రత్యేక అధికారి డాక్టర్ రాచపల్లిరెడ్డప్పరెడ్డి తెలిపారు. తిరుపతిలోని బర్డ్ ఆస్పత్రిలో గత నాలుగు సంవత్సరాలుగా పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. రోగులకు అత్యాధునిక వైద్యసదుపాయాలు కల్పించి మెరుగైన వైద్యం అందించడానికి కోట్లరూపాయల ఖర్చుతో ఆధునిక స్కానర్లు, ఎక్స్‌రేమిషన్లు, సిటి స్కానర్లువంటి అనేక యంత్రాలను ఏర్పాటుచేశారు. రోగులకు అందుబాటులో బ్లడ్‌బ్యాంకు ఆధునీకరించారు. బర్డ్ఆస్పత్రికి వచ్చే రోగులకే కాకుండా బయటి ఆస్పత్రుల్లో వైద్యం పొందుతున్న రోగులకు కూడా తక్కువ ఖర్చుకే సిటి, ఎక్స్‌రే, రక్తపరీక్షలుచేసే సదుపాయం అందుబాటు లోకి తెచ్చారు. బర్డ్‌లో కార్పొరేట్ ఆస్పత్రుల్లో వైద్యసేవలు రీతిలో సౌకర్యాలు, పేదలకు ఉచితంగా సర్జరీలు చేస్తూనే నగదు చెల్లించి సర్జరీలు చేయించుకునే సామర్థ్యం ఉన్నవారికి తక్కువ ధరకే మోకీలు మార్పిడి, ఇతర ఆపరేషన్లు నిర్వహిస్తున్నారు.

**లైవ్‌సర్జరీల ప్రాధాన్యత**
తిరుపతిలోని బర్డ్ఆస్పత్రిలో ప్రపంచస్థాయి సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని బర్డ్ఆస్పత్రి ప్రత్యేక అధికారి డాక్టర్ రాచపల్లిరెడ్డప్పరెడ్డి చెప్పారు. దేశంలోని ప్రముఖ వైద్యులు ఇక్కడకు వచ్చి శస్త్రచికిత్సలు చేస్తున్నారు.
ఇక్కడ జరుగుతున్న అరుదైన, క్లిష్టమైన ఆపరేషన్లను ఆస్పత్రి వైద్యులతో బాటు దేశంలోని ఆర్థోవైద్యులు చూసి అవగాహన పెంచుకోవడానికి మూడురోజుల సమ్మిట్‌లో దేశంలోని ప్రముఖ 20ఆర్థోవైద్యనిపుణులు లైవ్‌లో సర్జరీలు చేస్తారు. సర్జరీలకు సంబంధించి ఇంకా తమకు తెలియని విషయాలను సర్జరీ చేస్తున్న ప్రముఖ వైద్యులను అడిగి తెలుసుకునే అవకాశం ఉంది. వైద్యులు నుండి వచ్చిన స్పందనతో స్పాట్ రిజిస్ట్రేషన్ చేసుకునే అవకాశం కూడా కల్పించేలా బర్డ్‌ట్రస్ట్ నిర్ణయించింది. డాక్టర్ వేణుగోపాల్, డాక్టర్ దీపక్ పర్యవేక్షణలో సమ్మిట్ ఏర్పాట్లు పూర్తయ్యాయి. తిరుపతిలోని ఫార్ట్యూన్ గ్రాండ్‌రిడ్జిహోటల్‌లో ఈనెల 30న శుక్రవారం మధ్యాహ్నం 1గంటకు టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, జెఇఒ సదాభార్గవి ప్రారంభిస్తారు.

## అమరావతి ప్రాంతంలో పేదల ఇళ్ల నిర్మాణానికి

# జులై8న సిఎం జగన్ శంకుస్థాపన

**విజయవాడ,జూన్28,ప్రభాతవార్తప్రతినిధి:** సిఆర్డీఎ పరిధిలోని అమరావతిలో పేదలకు ప్రభుత్వం ఇచ్చిన ఇళ్ళ స్థలాల్లో గృహ నిర్మాణాలకు సిఎం జగన్ జూలై8న శంకుస్థాపన చేయనున్నారు. ఇందుకు సంబంధించి అధికారులు ఏర్పాట్లును పర్యవేక్షిస్తున్నారు. అమరావతి ప్రాంతంలో పంపిణీ చేసిన సెంటు స్థలాలకు సంబంధించిన లేఅవుట్లల్లో ఇళ్ల నిర్మాణాలకు సంబంధించి రెవెన్యూ, గృహనిర్మాణ శాఖాధికారులు సమన్వయం చేసుకుంటున్నారు. మూడో ఆప్షన్ కింద నిర్మించే గృహాలను కాంట్రాక్టర్లుకు మ్యాపింగ్ చేసి ఇచ్చేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. లబ్దిదారులు వెంటనే బ్యాంకు ఖాతాలు తెరిచేలా చూడాలని అధికారులు లబ్దిదారులకు ఇప్పటికే సూచించారు. సర్వేకోడ్ జనరేట్ చేసిన లబ్దిదారులకు వెంటనే బ్యాంకు ఖాతాలు తెరిచేలా చూడాలని సూచించారు. సర్వేకోడ్ జనరేట్ చేసిన లబ్దిదారులకు ప్లాట్‌లను జియోట్యాగింగ్ చేయాలని ఎన్టీఆర్, గుంటూరు జిల్లాల కలెక్టర్లు క్షేత్రస్థాయి అధికారులకు ఆదేశాలు జారీచేసారు. లేఔట్‌లలో ఇళ్ల నిర్మాణాలకు నీటి సౌకర్యం, విద్యుత్తు, ఇతర మౌలిక వసతులు కల్పించాలన్నారు. జగనన్న పేరిట ఏర్పాటు చేసే ఈ కాలనీల్లో భూగర్భ మురుగనీటి పారుదల వ్యవస్థ, రక్షిత మంచినీటి వ్యవస్థతో పాటు వైద్యం,విద్యా సదుపాయాలు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకుంటున్నారు.

వార్త

పరాజయం పొందిన సైన్యానికుండే బాధల్లో సగం బాధలు విజేతలకు కూడా ఉంటాయి.

- అనామిక

# మాటల్లోనే గిరిజనాభివృద్ధి!

గిరిజన సంక్షేమం, అభ్యున్నతే ధ్యేయంగా పనిచేస్తున్నామని, దేశ వ్యాప్తంగా యేటా వేలాది కోట్ల రూపాయలు వెచ్చిస్తున్నామని ఒకపక్క నేతలు గొప్పలు చెప్పుకుంటున్నా మరొకపక్క కనీస వైద్యసదుపాయాలు లేక అర్థాకలితో అల్లాడుతున్న లక్షలాదిమంది గిరిపుత్రుల బాధలు వర్ణనాతీతం. వైద్యసదుపాయం మాట అటుంచి గడుపు నిండా తిండిలేక, పౌష్టికాహారం లోపించి, భారత్‌లో లక్షలాదిమంది గిరిపుత్రులు రకరకాల వ్యాధులబారినపడుతున్నారనే వార్తలు ఆందోళన కలిగిస్తున్నాయి. అన్నింటికంటే ముఖ్యంగా బాలలు రేచీకటి, గ్లోకోమా, క్యాటరాక్ విటమిన్ 'ఏ' లోపంతో కంటిచూపు మందగిస్తున్నదనేవార్తలు ఆవేదన కలిగిస్తున్నాయి. సర్వేంద్రియాల్లో కళ్లు అత్యంత ప్రధానమైనవి. అవే మూసుకుపోయి అంధులుగా మారితే ఆ వ్యక్తితోపాటు ఆ కుటుంబ పరిస్థితి ఎంత దారుణంగా ఉంటుందో ఊహించుకోవచ్చు. అవిద్య, అజ్ఞానం, మూఢత్వం, దారిద్ర్యం, ప్రకృతితోపాటు మానవుడి దోపిడీలతో గిరిజన ప్రాంతాలు అతలాకుతలం అవుతున్నాయి. ఆదివాసులకు ప్రత్యేక ప్యాకేజీలంటూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కేటాయిస్తున్న కోట్లాది నిధుల్లో నాలుగోవంతు కూడా వారికి చేరడంలేదు. స్వాతంత్య్రం వచ్చి ఏడున్నర దశాబ్దాలు దాటినా వారి కోసం ప్రత్యేకంగా సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థలు ఏర్పాటు చేసినా ఆశించిన ప్రయోజనాలు చేకూరడం లేదు. ఇప్పటికీ నడవడానికి కూడా సరైన బాటలు లేని గ్రామాలు ఎన్నోఉన్నాయి. వేదికలెక్కి ఎన్ని ఉపన్యాసాలు ఇచ్చినా ఓట్ల కోసం పాకులాడుతున్నారే తప్ప చిత్తశుద్ధి కన్పించడం లేదనే ఆరోపణలు కొట్టివేయలేం. ఎండాకాలంపోయి వర్షాకాలం ఆరంభ మయ్యే సమయంలో పాతనీరు, కొత్తనీరు కలయికతోపాటు వాతావరణంలో వచ్చేమార్పుల వల్ల డెంగ్యూ, మలేరియా లాంటి వ్యాధులు విజృంభించడం వందలాది మంది అసువులు బాయడం యేటా సర్వసాధారణమైపోయింది. ఇటీవల కరోనా తర్వాత ఆరోగ్యపరంగా పరిస్థితులు మరింత విషమించాయి. కరోనాకు గురై బయటపడిన ఆ ప్రభావం నుండి ఇప్పటికీ కోలుకోలేని వేలాది మంది గిరిజనుల పరిస్థితి వర్ణనాతీతంగా ఉంది. ఇతర విష యాలు ఎలావున్నా ఆదివాసుల విషయంలో వైద్యసేవ లను నిర్లక్ష్యం చేయడం ఏమాత్రం క్షమార్హంకాదు. వైద్యం, విద్య విషయాల్లో ప్రత్యేక శ్రద్ధవహించి వారికి కేటాయించిన నిధులు వారికే అందేలా చూడడంలో ఇప్పటికీ ప్రభుత్వాలు విఫలమవుతున్నాయి. వాస్తవంగా చూస్తే 1970లోనే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించి సాంఘిక సంక్షేమశాఖ నుంచి విడదీసి ప్రత్యేకంగా గిరిజన సంక్షేమ శాఖను ఏర్పాటు చేశారు. ఆదిలాబాద్ జిల్లాకు చెందిన కొట్నాక భీమ్‌రావ్‌ను తొలి గిరిజన సంక్షేమశాఖ మంత్రిగా నియమించారు. ఆయన మంత్రిగా బాధ్యతలు చేపట్టగానే ఎంతోకాలంగా మూలన పడి ఉన్న హైమండర్ఫ్ నివేదికలోని సిఫార్సులను అమలు చేసేందుకు నడుం బిగించారు. ఆనాడే గిరిజన ప్రాంతాల అభివృద్ధికి ఐటిడిఏలు అభివృద్ధి చేశారు. గిరిజన ప్రాంతాల్లో ఆరోగ్య కేంద్రాలు ప్రారంభించారు. భవనాలునిర్మించారు. డాక్టర్లను కిందిస్థాయి ఉద్యోగులను కూడా నియమించారు.కానీ వారిని అక్కడికి పంపడంలో విఫలమవుతున్నారు. దీనికితోడు సరఫరా అవుతున్న మందులు నాసిరకం కావడంతో రోగాలు తగ్గక విశ్వాసం సన్నగిల్లి గిరిజనులు నాటు వైద్యంవైపే మొగ్గుచూపుతున్నారు. పసర్లు, వేర్లతో వచ్చీరాని వైద్యం చేసుకొని ఆరోగ్యాన్ని పాడుచేసుకొని ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారు. భారత రాష్ట్రపతిగా గిరిజన తెగకు చెందిన ద్రౌపదిముర్ము బాధ్యతలు చేపట్టిన తర్వాత దేశవ్యాప్తంగా వారి సమస్యలపై చర్చ జరుగు తున్నది. భారత్‌లో దాదాపు ఏడు వందలకుపైగా గిరిజన తెగలు ఉన్నట్లు 2011జనాభా లెక్కల ప్రకారం దేశంలోని పదకొండు కోట్ల మందికిపైగా గిరిజనులు ఉన్నారు. ఆదివాసుల ఆరోగ్యపరిస్థితిని అధ్యయనం చేయడానికికేంద్రం తొమ్మిదేళ్ల క్రితం గ్రామీణ ఆరోగ్యరంగం నిపుణులు డాక్టర్ అభయ్ బంగ్ నేతృత్వంలో ఒక కమిటీని నియమించారు. ఆ కమిటీ దేశ వ్యాప్తంగా గిరిజన ప్రాంతాల్లో పర్యటించి 2018లో ఒక నివేదికను సమర్పించింది. మలేరియా కేసుల్లో 30శాతం ఆదివాసుల ప్రాంతాల్లోనే వెలుగు చూస్తున్నాయని ప్రతి నలుగురు గిరిజనుల్లో ఒకరు అధిక రక్తపోటుతో బాధ పడుతున్నారని వెల్లడించింది. పొగాకును ఎక్కువగా వినియోగించడం వల్ల క్షయవ్యాధి బారినపడుతున్న విషయాన్ని కూడా ఆ నివేదిక బయట పెట్టింది. 2022 లో ప్రధానమంత్రి నరేంద్రమోడీ సెప్టెంబరు నెలను 'పోషణ్ మాసం'గా ప్రకటించారు. దేశవ్యాప్తంగా పౌష్టికాహార లోపంపై జరుగుతున్న పోరాటంలో ప్రజలంతా పాలుపంచుకోవా లని పిలుపు నిచ్చారు. అయినా అది గిరిజన ప్రాంతాల్లో పెద్దగా అమలుకు నోచుకోలేదనే చెప్పొచ్చు. అన్ని ప్రాంతాల్లో నాణ్యమైన ప్రాథమిక ఆరోగ్య సేవలను అందించడమేకాక గిరిజన ప్రాంతాల్లో మలేరియా నియంత్రణ, పోషకాహార లోపం, కుటుంబ నియంత్రణ, ఆరోగ్య సమస్యలు లాంటి వాటిపై అవగాహన పెంపు తదితర ఎన్నో సూచనలను అభయ్ బంగ్ కమిటీ ప్రతిపాదించింది. ఐదేళ్లు కావస్తున్నా అవి త్రికరణ శుద్ధిగా అమలు చేసే ప్రయత్నం చేయకపోవడం దురదృష్టకరం. ఇప్పటికైనా ఎత్తులు, పైఎత్తులు, వ్యూహాలు ప్రతివ్యూహాలు మాని రాజకీయాలకు అతీతంగా వారికి అభ్యున్నతికి పాటుపడాలి. ముఖ్యంగా విద్య,వైద్యం వంటి కనీస సదుపాయాలను అందించాల్సిన బాధ్యత నేతలపై ఉంది. దీనిని విస్మరిస్తే చరిత్ర క్షమించదు.

దేనిని విశ్వసించాలి, దేనిని కోరాలి, దేనిని విధిగా నిర్వహించాలన్న మూడు విషయాలను ముక్తి సాధకుడు ముఖ్యంగా తెలుసుకోవాలి.




థామస్ ఆక్వినాస్

ఇద్దరితో గాని, ముగ్గురితో గాని యదార్థాన్ని గురించి ధైర్యంగా చెప్పలేనివారు బానిసల వంటివారు.



లోవెల్

# ప్రజావాక్కు



## మణిపూర్ సమస్య తీరేదెప్పుడు?

మణిపూర్‌లో నిత్యావసరాల ధరలుఆకాశాన్ని అంటడంతో ప్రజలు అల్లాడిపోతున్నారు. దేశమంతటా ఉన్న ఎండలకుతోడు అక్కడ అల్లర్లవల్ల ప్రజలు వీధుల్లోకిరాలేక, ఇళ్లల్లో ఉండలేక మాడిపోతున్నారు. నిత్యావసరాల ధరలు ఎన్నడూ లేనంతగా పెరిగిపోయాయి. గ్యాస్ సిలిండర్, పెట్రోల్, కూరగాయలు, మాంసం, చేపల ధరలు ఆకాశానంటుతున్నాయి. జరుగుతున్న ఘటనలు చూస్తుంటే అసలు మణిపూర్‌లో ప్రజా ప్రభుత్వం ఉందా అన్న ప్రశ్న ఇప్పుడు తలెత్తుతోంది. ఆందోళనకారులను చర్చలకు పిలిచి సముదాయించే ప్రయత్నం జరగడం లేదు. వారికి నచ్చచెప్పేందుకు స్థానిక నాయకత్వం ముందుకు రావడంలేదు.కుకీలకు సాయంగా నాగా తీవ్రవాదులు కూడా ఆందోళనల్లోపాల్గొంటున్నాయి.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో పనిచేస్తేనే ఈ పరిస్థితులు అదుపులోకి వస్తాయి. ముఖ్యంగా నిత్యావసర వస్తువులను కేంద్రం ఇతర ప్రాంతాల నుంచి మణిపూర్‌కి తరలించిస్థానికులకు అందుబాటులో ఉంచితే కొంతైనా ఉపశమనం లభిస్తుంది.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

## నైతిక విలువలు పతనం

చంద్రబాబునాయుడు వాజ్‌పేయి,నరేంద్రమోడీలతో స్నేహంగా ఉండటం వల్ల ఎన్నికలలో గెలిచి రెండుసార్లు ముఖ్యమంత్రి కాగలిగారు. ప్రత్యేకహోదా ఇవ్వలేదనే కారణంతో బిజెపితో తెగతెంపులుచేసుకున్నారు.నరేంద్రమోడీని నోటికొచ్చినట్టు తిట్టిపోశారు. తరువాత కాంగ్రెస్‌తో చేతులు కలిపారు. ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఓటమి చెందడంతో కొంతకాలంపాటు మౌనంగా ఉండిపోయారు. ఈ మధ్య నరేంద్రమోడీని పల్లెత్తుమాట అనటంలేదు.సందర్భం వచ్చినప్పుడల్లా పొగుడుతున్నారు. ఇలాంటిపనులవల్లనే చంద్రబాబుకు అవకాశవాదిఅని పేరు వచ్చింది.

-మిథునం, హైదరాబాద్

## ఖాళీపోస్టుల భర్తీ ఎప్పుడు?

తెలంగాణలో కొలువులు పుష్కలం, వందలాది పోస్టులకు నాలుగు నోటిఫికేషన్‌లు అని పతాక శీర్షికలో వార్త వెలువడింది. సంతోషమే. కొంచెం ఆలోచన చేస్తే ఇప్పుడున్న ప్రభుత్వ సిబ్బంది మొత్తానికి నెల మొదటి రోజు వేతనం చెల్లించే స్తోమత ప్రభుత్వం ఎప్పుడో కోల్పోయింది. ప్రతిపక్షాలుసైతం ఈపోస్టులు ఎప్పటినుంచిఖాళీగా ఉన్నాయో తెల్పమని అడిగే విజ్ఞత వారి మేధస్సుకు అందడం లేదు. పదవీ విరమణ తాలూకు పైకం చెల్లించే స్తోమత లేకనే విరమణ వయసును ప్రభుత్వం పెంచేసింది.

-వి.ఆర్.ఆర్.ఎ.రాజు, హైదరాబాద్

## ప్రజల సొమ్ము దుర్వినియోగం!

జగనన్న సురక్ష పేరుతో రాష్ట్ర ప్రభుత్వం మరో భ్రమల కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఎప్పుడో నాలుగుసంవత్సరాల నాడు రాష్ట్ర అసెంబ్లీలో మహిళల రక్షణ కోసం దిశ బిల్లు తీసుకువచ్చారు.అప్పుడు తామేదో పెద్దఘనకార్యం చేసినట్టు ఊదరగొట్టారు. ఆ బిల్లు ఇంతవరకు చట్టరూపం దాల్చలేదు. ఇలా అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఏదో ఒక కార్యక్రమం తీసుకోవడం,పత్రికల్లో భారీ ప్రకటనలు, ముఖ్యమంత్రిని ఒక గాంధీ మహాత్మునిగా, అంబేద్కర్‌గానో మంత్రులు కీర్తించే భజన కార్యక్రమంపకడ్బందీగా కొనసాగిస్తున్నారు. సన్నబియ్యం, నాడు-నేడు,ఫ్యామిలీ డాక్టర్,జగనన్నకు చెబుదాం ఇలా చెప్పుకుంటూపోతే పెద్దగ్రంథమే అవుతుంది.వాస్తవానికి గ్రామసచివాలయాల నుంచి జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు అందుతున్న ఫిర్యాదుల్లో నామమాత్రంగా కూడా పరిష్కారానికి నోచుకోవడం లేదు.

-జి.భారతీదేవి, ఏలూరు, ఏలూరుజిల్లా

## నాయకత్వం అంటే..

ఇతరుల బాధ్యతను తనమీద వేసుకుని నడిపించే వాడే నాయకుడు. అటువంటినాయకుడు ఎందరికో మార్గదర్శకుడవుతాడు. నేడు నాయకత్వ లక్షణాలు ఏ మాత్రం లేనిచాలా మంది నాయకులుగా చెలామణి అవుతున్నారు. సమస్యలు ఎదురవగానే ఆవేశంతో ఊగిపోయే వారు నాయకులు కాలేరు. నాయకుడికి ఆత్మనిగ్రహం అవసరం. పదవి,హోదా కావాలి.బరువు, బాధ్యతలు వద్దు అనేవారు నాయకులు కాలేరు. ఇది దిగజారుడు నాయకత్వానికి నిదర్శనం అని చెప్పవచ్చు. ఇలాంటి నాయకులు కాదు మనకి కావాల్సింది. భిన్నంగా ఆలోచిస్తూ, మంచి ప్రవర్తన కలిగి హుందాగా ప్రదర్శించగలిగిన నాయకత్వం అవసరం.ఆలోచనల్లో దార్శనికతమాటల్లో సూటిదనం, నిర్ణయాల్లో పరిపక్వత, చర్చల్లో మేధావితనం వంటి లక్షణాలు ఉన్న వ్యక్తి విలక్షణ నాయకుడవుతాడు. నిస్వార్థ సేవతో అసమాన ప్రతిభ కనబరిచి మంచి నాయకునిగా గుర్తింపు పొందుతాడు.

-కాయల నాగేంద్ర, హైదరాబాద్

## హింసావాదం పనికిరాదు

ఇటీవల కాలంలో మనదేశంలో హింసావాదం పెరిగిపోతుంది.దీనికి కారణం చలన చిత్రాలు యూట్యూబ్‌లు. దేశ రాజధాని ఢిల్లీలో జరిగిన కొన్ని హత్యలు భయంకరంగా ఉన్నాయి.ఒక యువతిని చంపిముక్కలు ముక్కలుగా నరికి అక్కడక్కడ వెదజల్లడం, శవాలను నరికి ఫ్రిజ్‌ల్లో ఉంచడం ఇటువంటి నేరాలు చూస్తుంటే మనం ఎక్కడ ఉన్నాం. ఇండియాలోనా లేక విదేశాలలోనా?మనదేశంలో హింసావాదం మంచిదికాదు.

-సరికొండ రవిప్రకాశ్‌రాజు, సూర్యాపేటజిల్లా

# అధ్యాపకుల కొరతను అధిగమించలేరా?

**విద్యారంగం నిధుల కొరతతో సతమతం అవుతున్నది. ఉన్నత విద్య కోసం 2023 బడ్జెట్లో కేటాయించింది 3,001 కోట్లు మాత్రమే. అంటే మొత్తం బడ్జెట్లో ఒక శాతం మాత్రమే. ఇది యూనివర్సిటీల నిర్వహణా ఖర్చులకు ఎంతమాత్రం సరిపోదు. సంపన్న రాష్ట్రంగా దేశంలోనే నెంబర్‌వన్‌గా చెప్పుకునే తెలంగాణ రాష్ట్రంలో విద్యారంగానికి బడ్జెట్ కేటాయింపులు 10 శాతం కూడా దాటకపోవడం శోచనీ యం. మొత్తంమీద పాఠశాల విద్యలో 20శాతం, ఇంటర్ విద్యలో 55శాతం, ఉన్నతవిద్యలో 60శాతం పోస్టులు ఖాళీగా ఉంచడంతో చదువులు,పరిశోధన, సక్రమంగా, సజావుగా సాగడంలేదు. కార్పొ రేట్ అనుకూల విద్యావిధానాలు అవలంభించడం వల్ల ప్రభుత్వ విద్యాసంస్థలు సహజంగానే తమ ఉనికిని కోల్పోతున్నాయి. ఫలి తంగా నేడు విద్యారంగం అంగడి సరుకుగా మారింది. దానితో కొనగలిగిన వాడికే విద్య అందుబాటులో ఉంటుంది. పేదలకు ఉన్నత విద్య అందని ద్రాక్షగా మిగిలే ప్రమాదం పొంచి ఉంది.**

డాక్టర్ కోలాహలం రామ్‌కిశోర్

రాష్ట్రంలో ఈసారి పాఠశాల విద్యార్థులకు ఉచితంగా పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్స్‌తోపాటు నోట్‌బుక్స్, వర్క్‌బుక్స్ కూడా అందచేయాలన్న ప్రభుత్వ నిర్ణయం అమలుకు ముమ్మర కసరత్తు జరుగుతుంది. ఇందుకోసం ఇప్పటికే ఓ ప్రణాళికను రూపొందించిన అధికారులు 200 పేజీల నాణ్యమైన నోట్‌బుక్స్, వర్క్‌బుక్స్‌ను సిద్ధం చేస్తున్నారు. గోల్కొండ బ్రాండ్‌తో కూడిన ఈ పుస్తకాలు 'మన ఊరు- మనబడి' 'థీం' అట్టలను కలిగి ఉంటాయి. ప్రాథమిక తరగతుల్లోని 11.27 లక్షల మంది విద్యార్థులకు మూడు చొప్పున మొత్తం 33.82 లక్షల వరకు బుక్స్ ఇచ్చేందుకు ప్రభుత్వం రూ.34.70 కోట్లు వెచ్చించింది. ఆరు నుంచి ఇంటర్ వరకు అభ్యసిస్తున్న 12.39 లక్షల మంది విద్యార్థులకు అవసరాన్నిబట్టి ఆరు నుంచి పన్నెండు చొప్పున 1.17 కోట్ల నోట్‌బుక్స్‌ను పంపిణీ చేసేందుకు రూ.56.24 కోట్లు ఖర్చు చేయనున్నది. జిల్లా పరిషత్, మండల పరిషత్ ప్రభుత్వ పాఠశాలలతోపాటు కేజీ బివిలు, మోడల్ స్కూళ్లు, అర్బన్ రెసిడెన్షియల్ సెంటర్లు, తెలంగాణ రెసిడెన్షియల్ స్కూల్ విద్యార్థులకు అందచేయనున్న ఈపుస్తకాలను తెలంగాణ ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేట్ ద్వారా సేకరిస్తున్నారు. రాష్ట్రంలో విద్యార్థులు తొలిసారిగా ఉచితంగా నోట్‌బుక్స్, వర్క్‌బుక్స్ ఇస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని పేదలను దృష్టిలోఉంచుకొని ఈనిర్ణయాన్ని ప్రభుత్వంఅమలు పరుస్తుంది. ఇందుకోసం మొత్తం 90.94 కోట్లు ఖర్చుచేస్తున్నారు. దీంతో అడ్మిషన్లు పెరుగుతాయని విద్యాశాఖ మంత్రి ప్రకటించారు. తెలంగాణ రాష్ట్రం దశాబ్ది ఉత్సవాల సందర్భంగా 'టీశాట్' మరో ముందడుగు వేసింది. తన సేవలను విశ్వవిద్యాలయాలకు విస్తరించాలని నిర్ణయించింది. ఇప్పటికే పాఠశాల, కళాశాల, సాంకేతిక వృత్తి నైపుణ్యం విద్యలకు సంబంధించిన పాఠ్యాంశాలను టీశాట్ ప్రసారం చేస్తున్న విషయం తెలిసిందే. తాజాగా యూనివర్సిటీ పాఠ్యాంశాల ప్రసారానికి సిద్ధమైంది. ఈ మేరకు టీశాట్ రాష్ట్రంలోని కాకతీయ యూనివర్సిటీ మీడియా ప్రొడక్షన్ సెంటర్‌తో ఒప్పందం కుదుర్చుకుంది. ఇందులో భాగంగా కాకతీయ యూనివర్సిటీ పాఠ్యాంశాల వీడియోలను టీశాట్ నెట్‌వర్క్ ఛానళ్ల విద్యారంగ నిపుణులతో ప్రసారం చేయనున్నారు. దీని ద్వారా కాకతీయ యూనివర్సిటీ పరిధిలోని 473 అనుబంధ కళాశాలలకు చెందిన సుమారు 1,00,835 యూజీ, 16,190 పిజీ కోర్సుల విద్యార్థులకు ప్రయోజనం కలగనుంది. అలాగే ఉస్మానియా పరిధిలోని 720 అనుబంధ కళాశాలలకు చెందిన సుమారు నాలుగు లక్షల మంది విద్యార్థులకు పాఠ్యాంశాలు అందిస్తామని తెలంగాణ విద్యాశాఖ మంత్రి తెలిపారు. ఏ నాగరిక సమాజమైనా సమగ్రమైన, నిరంతర అభివృద్ధి సాధించాలి అంటే ఉన్నత ప్రమాణాలతో కూడిన నాణ్యమైన విద్యను విద్యార్థులకు అందించాలి.తద్వారా సామాజిక అవసరాలు నెరవేరుతాయి. గతంలో ఉమ్మడి రాష్ట్రంలో పాలకులు తెలంగాణ ప్రాంతంలో విద్యపై వివక్షత చూపించారు. రాష్ట్రాన్ని అనేక పోరాటాల తరువాత సాధించుకుంటే విద్యా ఉపాధి రంగాలలో సత్వర అభివృద్ధి సాధించుకోవచ్చని ఉద్యమ కాలంలో ప్రజలు ఆకాంక్షించారు. కానీ తెలంగాణ వచ్చిన తర్వాత కూడా ప్రజల ఆకాంక్షలు నెరవేరలేదు. ఉద్యమ సమయంలో కేజీ టూ పీజీ వరకు నాణ్యమైన ఉచిత విద్యను అందిస్తామని పలు వేదికలపై ఉపన్యాసాలతో కెసిఆర్ చెప్పారు. ఇంటికో ఉద్యోగం ఇస్తామని ప్రమాణం కూడా చేశారు. రాష్ట్రాన్ని సాధిస్తే నిర్జీవమైన ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ స్కూళ్లకు ధీటుగా తీర్చిదిద్దుతానని, సామాజికంగా కుల, మత, ఆర్థిక అంతరాలు లేని 'కామన్ స్కూల్' విధానాన్ని అమలు చేస్తానని ప్రకటించాడు. రాష్ట్రంలో ప్రతి జిల్లాకు ఒక యూనివర్సిటీని ఏర్పాటు చేస్తామని కూడా ప్రకటించాడు. విద్యారంగంలోని అన్ని ఖాళీలను



లెక్కతీసి ఎప్పటికప్పుడు శాశ్వత పద్ధతిలో అన్నిరకాల టీచర్ల ఉద్యోగాల భర్తీ చేపడతామని, కొరతలు లేని నాణ్యమైన విద్యను అందిస్తామని అన్నారు. రాష్ట్రం మొత్తం టీచర్లకు కామన్ సర్వీస్ రూల్స్ సమస్యను ఒకే ఒక రోజులో పరిష్కరిస్తామని హామీకూడా ఇచ్చారు. కానీ ఇంతవరకు ఆ హామీల్లో ఒక్కటికూడా నెరవేరలేదు. రాష్ట్రం ఏర్పడిన తొమ్మిది ఏళ్లలో కేవలం ఒకే ఒక్కసారి డిఎస్సీ నిర్వహించి ఏడున్నర వేల టీచర్ పోస్టులను మాత్రమే భర్తీ చేయడం జరిగింది. ప్రస్తుతం ఇంకా 20వేలపోస్టులు ఖాళీగా ఉన్నప్పటికీ ఇప్పటివరకు నియామకాలు చేపట్టింది లేదు. పోయిన సంవత్సరం డిఎస్సీ వేస్తామని ప్రకటించి జూన్ 22న టెట్ పరీక్ష నిర్వహించారు. సంవత్సరం దాటినా డిఎస్సీ ఊసు ఎత్తడం లేదు. కామన్ సర్వీస్ రూల్స్ స్థానంలో వివాదాస్పద కొత్తసర్వీస్ రూల్స్ ఉత్తర్వులు తెచ్చింది. దానితో మరిన్ని కొత్త సమస్యలు తలెత్తాయి. మరికొన్ని కోర్టు కేసుల్లో ఇరుక్కున్నాయి. టీచర్ పోస్టులు ఖాళీగా ఉంటే పిల్లల చదువుకు ఇబ్బంది కలగకుండా విద్యావలంటీర్లను సకాలంలో నియమించేవారు. రాష్ట్రంలో 2020-21 విద్యాసంవత్సరంలో అనేక టీచింగ్ పోస్టులు ఖాళీగా ఉన్నా ప్రభుత్వం ఆ పోస్టులను భర్తీ చేయకుండా కాలయాపన చేస్తుంది. దీనికితోడు కొవిడ్-19 అనంతరం ప్రభుత్వ పాఠశాలల్లో 1.20 లక్షల మంది విద్యార్థులు కొత్తగా అడ్మిషన్ తీసుకున్నారు. పెరిగిన విద్యార్థుల సంఖ్యకు తగినట్లుగా ఆ నిష్పత్తిలో తాత్కాలికంగా విద్యా వలంటీర్లను నియమించాలి. కానీ ప్రభుత్వం చేసిన మరో పొరపాటు ఏమిటంటే గతంలో పనిచేసిన 15వేల మంది విద్యావలంటీర్లను ఉన్నపళంగా తొలగించింది. పైగా ఈ తొమ్మిదేళ్లలో నాలుగు వేలకుపైగా స్కూళ్లను వివిధ కారణాలను చూపి మూసివేసింది. సుమారు 25 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తును గాలికొదిలేసి కేవలం నాలుగు లక్షలమందికి గురుకుల విద్యను అందించి తెలంగాణ ప్రభుత్వం బడాయికి పోతుంది. ప్రభుత్వం గురుకులాల ద్వారా మొత్తం విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తున్నామని చేసే ప్రచారంలో ఎంతమాత్రం సత్యంలేదు. రాష్ట్రంలో 60 లక్షల విద్యార్థులు పాఠశాల స్థాయిలో నమోదు అవుతూ ఉండగావారిలో సుమారు 30 లక్షల 50వేలు ప్రైవేట్ పాఠశాలల్లో, 29 లక్షల 50వేల మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటున్నారు. అలాగే వివిధ పేర్లతో నడుస్తున్న 1002 ప్రభుత్వ గురుకుల పాఠశాలలో కేవలం నాలుగున్నర లక్షల మంది మాత్రమే విద్యను పొందుతున్నారు. 2022 జనవరిలో 'మన ఊరు-మనబడి', 'మనబస్తీ- మనబడి' పేరుతో రాష్ట్రవ్యాప్తంగా మొదటి దశ కింద 9,123 పాఠశాలల్లో వివిధ అధునాతన సౌకర్యాలు కల్పిస్తామన్నారు. కానీ ఇది కూడా పూర్తిగా ముందుకు పడలేదు. మధ్యాహ్నభోజన కార్మికులకు సకాలంలో బిల్లులు చెల్లించకుండా నెలల తరబడి ఆలస్యం చేయడం వల్ల, మధ్యాహ్నం భోజనం ఏజెన్సీలు అప్పుల పాలై వంటచేయడానికి ముందుకు రావడం లేదు.ఇంటర్మీడియేట్ విద్యావ్యవస్థలో పరిస్థితి దారుణంగా ఉంది. రాష్ట్రంలో మొత్తం 407 ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో మొత్తం 5,800 అధ్యాపక పోస్టులు ఉంటే అందులో కేవలం 750మంది మాత్రమే రెగ్యులర్ అధ్యాపకులు పనిచేస్తున్నారు. మిగతా 5100 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. వాటిని కాంట్రాక్ట్ అధ్యాపకులతో, అవుట్‌సోర్సింగ్ అధ్యాపకులతో గంటల ప్రాతిపదికన అధ్యాపకుల చేత పాఠాలు చెప్పిస్తున్నారు. రాష్ట్రంలో విద్యారంగం నిధుల కొరతతో సతమతం అవుతున్నది. ఉన్నత విద్య కోసం 2023 బడ్జెట్లో కేటాయించింది 3,001 కోట్లు మాత్రమే. అంటే మొత్తం బడ్జెట్లో ఒక శాతం మాత్రమే. ఇది యూనివర్సిటీల నిర్వహణా ఖర్చులకు ఎంతమాత్రం సరిపోదు. సంపన్న రాష్ట్రంగా దేశంలోనే నెంబర్‌వన్‌గా చెప్పుకునే తెలంగాణ రాష్ట్రంలో విద్యారంగానికి బడ్జెట్ కేటాయింపులు 10 శాతం కూడా దాటకపోవడం శోచనీయం. మొత్తంమీద పాఠశాల విద్యలో 20శాతం, ఇంటర్ విద్యలో 55శాతం, ఉన్నతవిద్యలో 60శాతం పోస్టులు ఖాళీగా ఉంచడంతో చదువులు,పరిశోధన, సక్రమంగా, సజావుగా సాగడంలేదు. కార్పొరేట్ అనుకూల విద్యావిధానాలు అవలంభించడం వల్ల ప్రభుత్వ విద్యాసంస్థలు సహజంగానే తమ ఉనికిని కోల్పోతున్నాయి. ఫలితంగా నేడు విద్యారంగం అంగడి సరుకుగా మారింది. దానితో కొనగలిగిన వాడికే విద్య అందుబాటులో ఉంటుంది. పేదలకు ఉన్నత విద్య అందని ద్రాక్షగా మిగిలే ప్రమాదం పొంచి ఉంది. ●

# దైనందిన జీవితాల్లో ఫొటోగ్రఫీ ఒక భాగమే

బుర్ర మధుపాళి

ఫొటోలు తీసే సాధనంగా కెమెరా మనందరికీ అనాదిగా పరిచయమే. తమ తమ డ్రాయింగ్ రూముల్లో గోడలకు వేళాడే ఫొటోలు తమ గతజీవితపు ముఖ్య సన్నివేశాలు, వేడుకలను నిత్యం గుర్తు చేస్తుంటాయి. ఫొటోగ్రఫీ అనగా 'వెలుతురుతో రాయడం' అని 'కెమెరా అబ్స్క్యూరా' అనగా చీకటి గది అని అర్థం. 2017 వివరాల ప్రకారం ప్రపంచవ్యాప్తంగా 1.2 ట్రిలియన్ డిజిటల్ ఫొటోలు అందుబాటులో ఉన్నాయని అంచనా. జీవితంలో ఓ భాగమైన కెమెరా ప్రాధాన్యాన్ని గుర్తించిన అంతర్జాతీయ సమాజం ప్రతి యేటా 29జూన్ రోజున ప్రపంచ కెమెరా దినం పాటించడం ఆనవాయితీగా మారింది. డిజిటల్ యుగంలో నేడు ప్రతి ఒక్కరి చేతుల్లో స్మార్ట్‌ఫోన్ రూపంలో కెమెరా దాగిఉంది. ప్రతి క్షణాన్ని కెమెరాలో బంధించడం, ప్రాణాలకు సైతం తెగించి అరుదైన ఫొటోలను సెల్ఫీల రూపంలో తీసుకోవడం అత్యంత ప్రాధాన్య అంశం అయింది. కెమెరా, ఫొటోగ్రఫీ చరిత్ర 1825లో హెలియోగ్రాఫ్ రూపంలో 'జోసెఫ్ నైసీ' చొరవతో ప్రారంభమైంది. 1839లో 'లూయిస్ జాక్వీస్ డగ్యూరె' కృషితో ప్రథమ వెలిసిపోని ఫొటోను తీయడంతో వారిని ఫొటోగ్రఫీ పితామహుడుగా పిలుస్తున్నారు. ఫొటోగ్రఫీ రంగంలో స్థిరమైన ఫొటోఫిలిమ్ రూపకర్తగా 'జార్జ్ ఈస్ట్‌మన్' పరిశోధనలో 1888లో తొలి 'కొడాక్' కెమెరా ఆవిర్భవించింది. 1936లో జపాన్ దేశంలో 'కానన్' కెమెరా తయారు చేయబడి అమ్మకానికి వచ్చింది. 1989లో తొలి డిజిటల్ కెమెరాను జపాన్‌లో 'ఫ్యూజీ' కంపెనీ వాణిజ్యపరంగా విడుదల చేసింది. 2010వరకు మార్కెట్‌లో డిజిటల్ వీడియో కెమెరా అందుబాటులోకి వచ్చింది. ప్రతి ఒక్కరి జీవితంలో ఫొటోల ప్రాధాన్యతను గుర్తించిన అంతర్జాతీయ సమాజం ప్రతియేటా 29 జూన్ రోజున ప్రపంచ కెమెరా దినం జరుపుకోవడం ఆనవా



యితీగా వస్తున్నది. అత్యంత మేలైన డిజిటల్ కెమెరాలను నిర్మించిన కంపెనీగా 'కొడాక్'కు గుర్తింపు ఉన్నది. వేడుకల్లోని సంతోష క్షణాలను బంధించడం, ప్రకృతి అందాలను బంధించడం, నేర ఘటనలకు సాక్ష్యంగా నిలవడం, ముఖ్యసన్నివేశాలను భావితరాలకు అందించడం, సమాజహిత కార్యాలు, చారిత్రాత్మక ఘటనలు, సమాజంలో జరుగుతున్న వాస్తవ పరిస్థితులు లాంటి పలు సందర్భాల్లో కెమెరాలు తీసే ఫొటోలు మనందరికీ తెలుసు. 2000 నాటికి స్మార్ట్‌ఫోన్‌లో కెమెరా ఇమిడి ఉండడంతో సాంప్రదాయ కెమెరాలకు ప్రాధాన్యత తగ్గిందనే చెప్పాలి. కెమెరా లేకుండా నిన్నటి గుర్తులు సజీవంగా కనిపించవు. 'ఒక ఛాయాచిత్రం వేల మాటలకు సమాన అర్థాన్ని ఇస్తుంది' అనేది అతిశయోక్తికాదు. గత స్మృతులకు నిలువెత్తు సాక్ష్యాలు ఛాయాచిత్రాలు. నేడు మన చేతిలో ఇమిడి ఉన్న స్మార్ట్‌ఫోన్ల మాధ్యమంగా సెల్ఫీఫొటోలు తీసుకునే ఆధునిక సాంకేతిక ఉపకరణాలు మనకు చేరువైనాయి. కెమెరాతో ఫొటోలు తీయగలగడం అనేది ఓ అద్భుత కళ. ఒక చక్కటి ఛాయాచిత్రం, ఓ అద్భుత మనో ఉల్లాసానికి కారణం అవుతుంది. ఓఫొటో వేలఏళ్ల చరిత్రకు సాక్షిగా నిలుస్తుంది. నేటి స్మార్ట్‌ఫోన్‌లో ఇమిడి ఉన్న అత్యాధునిక కెమెరాను ఉపయోగించి నిత్యం ఎన్నో అద్భుత సన్నివేశాలను బంధిస్తున్నాం. నేటి అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందించిన కెమెరాతో క్షణాల్లో ఫొటోతీయడం, వేల ఫొటోలను సేవ్ చేసుకోగలగడం, ఫొటోలను తిరిగి మెరుగుపరుచుకోగలగడం లాంటి వసతులు అందుబాటులోకి వచ్చాయి. ప్రపంచ కెమెరా దినం సందర్భంగా మన స్మార్ట్‌ఫోన్‌ను ఉపయోగించి పలు సన్నివేశాలను బంధించడం, మన ఫొటోలను సామాజిక మాధ్యమాల ద్వారా బంధుమిత్రులకు పంపించడం, కెమెరా మెలుకువలు తెలుసుకోవడం, ఫొటోగ్రఫీ పోటీలు నిర్వహించవచ్చు. కెమెరా ప్రాధాన్యతను గుర్తించి అవసరమైన సందర్భాల్లో పలు వేడుకలు సమావేశాలు,సభలు,సంఘటనలు, ప్రకృతి రమణీయతలు, పండుగలు, సంస్కృతులు మొదలైన చిరస్మర ణీయ సన్నివేశాలను బంధించేసదవకాశాలను అందిపుచ్చుకోవాలి. ●

# ఇండియా,అమెరికాలపై చైనా ప్రభావం!

డాక్టర్ కె.ఆసయ్య,ఐఐఎస్

బహుళత్వ ప్రపంచంలో అమెరికా, ఇండియాల మధ్య అవగాహనతో కూడిన ఒప్పందాలు ఆయా దేశాల్లో శాంతి సమాధానాన్ని ఏర్పర్చుకొనుటకు తోడ్పడతాయి. ఎందుకంటే ఇండియాకు శాంతికాముక దేశంగా పేరుంది. అమెరికా ఏకైక అగ్ర రాజ్యంగా తన పాత్రను అరకొరగా పోషిస్తూ పక్షపాతంతో మాజీ కమ్యూనిస్టు దేశాలను పూర్తిగా ఎదగకుండా అమెరికా తన మిత్ర దేశాలైన నాటో దేశాలను రష్యాకు వ్యతిరేకంగా యుద్ధం చేయిస్తుంది. రష్యా తెలియకుండానే అమెరికా ఉచ్చులోపడి తన కూటమిని ఐక్యంగా ఉంచాలనే తపనతో యుద్ధాలు చేస్తూ తననుతాను కరిగించేసుకొంటోంది.ఈ యుద్ధాన్ని విరమింప చేయడానికి ఇండియా ప్రయత్నం ఫలించడం లేదు. కాని రష్యా నుండి ఆయిల్‌ను అతి తక్కువ ధరకు ఖరీదు చేసి అటు రష్యాను, ఇటు వినియోగదారి దేశాలను కాపాడుతుంది. శాంతిని నెలకొల్పేందుకు ఇండియా ప్రయత్నించినా నాటో దేశాలకు అనుకూలంగా తీర్పులు చేయాలి. అది భారత ప్రధానికి ఇష్టం లేకపోయినా తన పనిచేసుకొంటూ భౌగోళిక రాజకీయ దౌత్య ప్రయోగంతో ఇండియా అమెరికాను కన్విన్స్ చేస్తుంది. ఇండియా, అమెరికా సంబంధాలు ప్రధాని నరేంద్రమోడీ అమెరికా సందర్శనంతో మరింత బలపడ్డాయని భారతవిదేశాంగ కార్యదర్శి వివరించారు. మోడీ అమెరికా సందర్శన 2023 కంటే 2011లో ఇండియా అమెరికాల మధ్య అణు ఒప్పందం కుదిరినప్పుడు ప్రధాని డాక్టర్ మన్మోహన్‌సింగ్‌కు ఎంతో ప్రాధాన్యత అమెరికా అధ్యక్ష సెక్రటేరియట్ ఇచ్చింది. ప్రధాని మోడీ సందర్శన ఇండియా అమెరికాల మధ్య అపనమ్మకంతో జరిగింది. అదేమంటే అమెరికా నాటోకు సహాయపడుతూ రష్యా-ఉక్రెయిన్ యుద్ధంపై అమెరికా విధించిన ఆంక్షలు ఇండియా పూర్తిస్థాయిలో అమలు చేయకుండా రష్యా ఆయిల్‌ను విరివిగా ఇండియా కొనుగోలు చేయడం దాన్ని వ్యతిరేకిస్తూ అమెరికా ఆంక్షలు విధించగా ఇండియా పాటించకుండా అమెరికాను పట్టించుకోకుండా ఇండియా తటస్థవిధానాన్ని అమలు చేసింది. అదే విధంగా ఇండియా రక్షణవ్యవస్థ అంతా 92 శాతం సోవియెట్ రష్యాతో ముడిపడి ఉంది. ఆ ఆధారభూతమైనస్థితిని తగ్గించడానికి అమెరికాతో 14 శాతంపైగా రక్షణ, రక్షణపరికరాల ఒప్పందాలను ఇండియా అమెరికాల మధ్య జరిగినట్లు అమెరికా రక్షణశాఖ ప్రకటించింది. ఫైటర్ విమానాల కొనుగోలుపై రెండు బిలియన్ డాలర్లపైగా రెండు దేశాల మధ్య జరిగింది. ఇండియా అమెరికా చరిత్రలో ప్రముఖంగా జెఇ-ఎఫ్-414 ఫైటర్ జెట్ ఇంజన్స్‌ను



రెండు దేశాలలో తయారు చేసే ఒప్పందం దీనివలన రెండు దేశాలలో ఉద్యోగాలు లభిస్తాయి. కావలసిన రామెటీరియల్ ఉపయోగానికి వస్తుంది. ఈ ఒప్పందం వల్ల ఇండో అమెరికా భద్రతయేకాకుండా ఇండియా చైనాతో ఎదుర్కొంటున్న సరిహద్దు ఒప్పందాలతో సతమతవుతున్నవాటికి సమాధానం దొరుకుతుంది. చైనా పదేపదే ఇండియా సరిహద్దులలో ఉల్లంఘనకు పాల్పడుతూ బెదిరించడం కూడా తగ్గుతుంది. అమెరికా ఇండియాతో మరింత సన్నిహితంగా ఉంటూ అటు చైనాను, ఇటు రష్యాను ఇండియాను ఇబ్బందులకు గురిచేయకుండా చేస్తూ వ్యూహాత్మకమైన భాగస్వామ్యాలను ఏర్పర్చుకున్నాయి.క్వాడా దేశాల ఒప్పందంలో ఇండియా ప్రాధాన్యతను పెంచేందుకు అమెరికా అధ్యక్షుడు జోబిడైన్ ఇండియాకు ఎంతో మద్దతునిస్తున్నాడు. ఈక్వాడ్ అగ్రిమెంట్ ద్వారా అమెరికాకే ఎక్కువ ప్రయోజనం చేకూరుతుంది. ముఖ్యంగా అమెరికా ఆధీనంలో ఉన్న తైవాన్‌ను సంరక్షించుటకుఇండియా భాగస్వామ్యం అవసరం. అంతేకాకుండా చైనా ప్రభావం నుండి జపాన్, ఆస్ట్రేలియా, హాంకాంగ్‌లను పరిరక్షించడంలో ఇండియా ప్రధాన పాత్ర పోషించాలని ఆశించుతుంది. ఇండియా అమెరికా చొరవతో 2025లో చందమామ వద్దకు వెళ్లే వ్యామగాములలో ఇండియాను కూడా చేర్చేందుకు రెండు దేశాలు అంగీకరించాయి. అంతరిక్షయానంలో ఇండియా ఉన్నతి సాధించింది. దీని మరింతగా దగ్గరగా అయ్యేందుకు బైడెన్, మోడీలు అంగీకరించారు. అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ ఉపాధ్యక్షునిగా, సెనెట్ విదేశాంగ శాఖ ఛైర్మన్‌గా చాలాకాలం పనిచేయడం వలన ఎంతోనైపుణ్యం కలిగి చైనాతో పలు విధాలుగా ఒప్పందాలు కుదుర్చుకున్నా 2019-కొవిడ్‌కి చైనాయే కారణం అని ఎంచిన అమెరికా ఇప్పుడు సైలెంట్‌గా వ్యవహరిస్తోంది. ఐక్యరాజ్యసమితి వీటో అధికారం వలన ముందుకు సాగడం లేదు. వెనుకబడే ఉంది. కనుక ఐరోపాతో ఉన్న నాటో దేశాల కూటమిని అమెరికా ప్రోత్సహిస్తుంది. అందులో చేరమని అమెరికా ఇండియాను ఎప్పుడో ఆహ్వానించింది. కానీ తటస్థంగా ఇండియా స్వతంత్రంగా వ్యవహరించేందుకే మొగ్గుచూపుతుంది. చైనా నుండి ఇండియాను కాపాడేందుకు అమెరికా సిద్ధంగా ఉంది. ఇండియా కూడా క్వాడ్ ఒప్పందంతో తైవాన్‌ను రక్షించడంలో సహకరించవలెనని కోరుకుంటుంది. ఏదిఏమైనా ఇండియా ఎప్పుడు ఏదోపెద్ద దేశసహకారం పొందుతుంది. కనుక ఇండియా అమెరికాతో కలిసికట్టుగా పనిచేస్తూ ఇండియా సరిహద్దులు, పాకిస్థాన్ ఉగ్రవాదం నుండి కూడా దూరంగా ఉంటుంది. ఇండియా అభివృద్ధితో ముందుకుపోవాలని ప్రధాని మోడీ కోరుకుంటున్నారు. రష్యా అంతర్యుద్ధానికి ఇండియా దూరంగా ఉంది. పాశ్చాత్యదేశాలకు అమెరికాతో పనిచేయాల్సిన అవసరం ఎంతో ఉంది. ●

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ఆయన దార్శనికుడు: పివికి మోడీ ప్రశంస

**న్యూఢిల్లీ, జూన్28:** మాజీ ప్రధానమంత్రి పివి నరసింహారావుపై ప్రధాని నరేంద్రమోడీ ప్రశంసలు కురిపించారు. పివి 102వ జయంతి సందర్భంగా ఆయన్ను గుర్తుచేసుకున్న మోడీ పివి



ఎంతో దూర దృష్టి కలిగిన నేత అని కొని యా డారు. అంతే కాకుండా దేశాభి వృద్ధికి ఆయన చేసిన సేవలు ఎనలేనివని ప్రశంసించారు. పివి నరసింహారావు జయంతి సందర్భంగా ఆయన్ను స్మరించుకుంటున్నాం. ఆయన దూరదృష్టి, దేశాభివృద్ధి పట్ల ఆయనకు ఉన్న నిబద్ధత ఎనలేనివి. జాతీయ ప్రగతికి ఆయన చేసిన అమూల్యసేవలను మేము గౌరవిస్తున్నాం అని ప్రధాని మోడీ ట్వీటర్‌లో పేర్కొన్నారు. ఆయన దార్శనికుడని కొనియాడారు. పివి జయంతి సందర్భంగా కాంగ్రెస్ నివాళులు అర్పించింది. భారత ఆర్థిక వ్యవస్థలో సరళీకృత సంస్కరణలను తెచ్చి న పివిని ఆయన జయంతి సందర్భంగా గుర్తుచేసుకుంటున్నాం. స్థానికంగానే కాకుండా విదేశీ గడ్డపైనా భారత్‌ను పునర్ ఆవిష్కరించిన రాజనీతిజ్ఞుడు పివి నరసింహారావుకు వినయపూర్వక నివాళులు అని కాంగ్రెస్ పార్టీ ట్వీట్ చేసింది. పివి ప్రవేశపెట్టిన ఆర్థిక సంస్కరణలు ఎప్పటికీ గుర్తుండిపోతాయని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జునఖర్గే పేర్కొన్నారు.

# ముంబయిని ముంచెత్తిన భారీ వర్షాలు



**ముంబయి,జూన్ 28:** ముంబయి మహానగరాన్ని భారీ వర్షాలు పట్టిపీడిస్తున్నాయి. అనేక లోతట్టుప్రాంతాల్లో వర్షపునీటితో మోకాలిలోతులో మునిగిపోయి ఉన్నాయి వాహనాలుసైతం చక్రాలకుపైబడి నీట మునిగాయి. అలాగే అనేక కాజ్‌వేలు, సబ్‌వేలలోకి వర్షపునీరు ప్రవేశించడంతో వాహనాల రాకపోకలు అత్యంత కష్టంగా మారింది. దీనితో అంధేరి సబ్‌వేలో రాకపోకలపై బృహన్‌ముంబయి అధికారులు నిషేధం విధించారు. ముంబయి సబర్బన్ మలద్‌లో ఒక చెట్టుకూలి ఒక వ్యక్తి చనిపోయినట్లు బిఎంసి ప్రకటించింది. స్థానిక రైలు ట్రాఫిక్ సెంట్రల్, పశ్చిమరైల్వే రూట్లలో కొంతమేర దెబ్బతిన్నాయి. మరికొన్ని మార్గాల్లో రైళ్లు ఆలశ్యంగా నడిచాయి. అంధేరి సబ్‌వేలో 1.5 నుంచి రెండు అడుగులమేర నీరునిలిచిపోయింది. దీనివల్ల అక్కడి నుంచి వాహనాల రాకపోకలను ఎస్‌వి రోడ్డుకు బదలా యించినట్లు ముంబయి ట్రాఫిక్‌పోలీస్ ట్వీట్‌చేసింది. విద్యుత్ సరఫరా, రవాణా బెస్ట్ బస్సులు ప్రత్యామ్నాయ మార్గాలకు మళ్లించారు. కేట్కిపాద, దహిసర్ ఈస్ట్ ప్రాంతంవైపుగా వాహనాలను మళ్లించారు. 24 గంటలపాటు ఉదయం నుంచి మొత్తం 26 సంఘటనలు చోటుచేసుకున్నాయి. చెట్లు కూలిపోయాయి. విద్యుత్ షాక్‌లు 15 వరకూ జరిగాయి. ఇళ్లు పాక్షికంగా కానీ, పూర్తిగా కానీ ధ్వంసం అయినట్లు బిఎంసి వెల్లడించింది. వర్షాలు పొరుగుననే ఉన్న థాణెనగరానికిసైతం ముప్పు వాటిల్ల చేసాయి. అనేకప్రాంతాల్లో వర్షపు నీరు నిలిచిపోయి ఇళ్లు ధ్వంసం అయ్యాయి. కౌశల్‌దోషి అనే 38 ఏళ్ల వ్యక్తి తీవ్ర గాయాలపాలయ్యాడు. అయితే ఆతడిని ఆసుపత్రికి తరలించేటప్పటికే మృతిచెందినట్లు బిఎంసి అధికారులు ప్రకటించారు. తూర్పు, పశ్చిమ సబర్బన్ ప్రాంతాల్లో 12.44 మిల్లీమీటర్లు, 42.41 మిల్లీమీటర్లు, 40.46 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదయింది. ఉదయం ఎనిమిదినుంచి 12 గంటలవరకూ బుధవారం భారీగా వర్షాలు కురిసాయి. ముంబయి మున్సిపల్‌కమిషనర్ ఇక్బాల్‌సింగ్ చాహల్ ఇతర సీనియర్ అధికారులు మిథి నది సమీపంలో పర్యటించి పరిశీలనచేసారు. నిర్మాణంలో ఉన్న కోస్తారోడ్డు వొర్లిప్రాంతంలో కూడా తనిఖీలునిర్వహించారు. గడచిన రెండుమూడురోజులుగా ముంబయి మహానగరాన్ని భారీ వర్షాలు ముంచెత్తుతున్నాయి. ఇదిలా ఉంటే ముంబయికి నీటి సరఫరాచేసే చెరువుల్లో ఏడుశాతం నీటిమట్టం తగ్గిపోవడంతో బిఎంసి పదిశాం మంచినీటి కోతను వచ్చేనెల 1వ తేదీనుంచి అమలుచేస్తోంది. ఇదిలా ఉంటే థాణేలో భారీ వర్షాలకు 36 ఏళ్ల మహిల తీవ్రంగా గాయపడింది. ఆమెనివసిస్తున్న ఇల్లు కూలిపోవడంతో ఆమెకు తీవ్రగాయాలయ్యాయి.

# వాగ్నర్ గ్రూప్‌కి భారీ మొత్తం చెల్లింపులు: పుతిన్

## యేడాదిలో రూ.8 వేల కోట్లు చెల్లించామన్న రష్యా అధ్యక్షుడు

**మాస్కో, జూన్28:** గత వారం తిరుగు బాటు చేసిన తన పెంపుడు సైన్యం వాగ్నర్ గ్రూప్‌కు చెల్లింపులపై రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ బయటపెట్టారు. కేవలం ఏడాదిలోనే దాదాపు రూ.8 వేల కోట్లకు పైగా చెల్లించినట్లు ఆయన ప్రకటించారు. ఉక్రెయిన్‌తో యుద్ధంలో పాల్గొన్న వాగ్నర్ గ్రూపు సైనికులకు వేతనాలు, ఇతర రివార్డుల రూపంలో వీటిని అందచేసినట్లు పుతిన్ పేర్కొన్నారు. రక్షణశాఖ అధికారులతో మాస్కోలో జరిగిన సమావేశంలో అధ్యక్షుడు ఈ వివరాలను వెల్లడించారు. మే 2022 నుంచి మే 2023 మధ్యకాలంలో వాగ్నర్ గ్రూపు సిబ్బంది జీతాలు, ఇతర అలవెన్సుల రూపంలో 86.26 బిలియన్ రూబుల్స్‌ను ప్రభుత్వం చెల్లించింది. ఉక్రెయిన్‌పై సైనికచర్యలో పాల్గొన్నవారికి అన్ని వనరులు, సౌకర్యాలను ప్రభుత్వమే సమకూరుస్తోంది. వీటిని రక్షణశాఖ, ప్రభుత్వ బడ్జెట్ నుంచే అందచేస్తున్నాం. మనమే ఆ గ్రూపుకు పూర్తిగా నిధులు సమకూర్చాం అని రక్షణశాఖ అధికారులకు వ్లాదిమిర్ పుతిన్ వివరించారు. ఇదే సమయంలో వాగ్నర్ గ్రూప్ చీఫ్ యెవిజినీ ప్రోగిజన్ సంపాదనపై దర్యాప్తు చేపట్టనున్నట్లు పుతిన్ ప్రకటించారు. అతడు బిలియన్ రూబిళ్లను సంపాదించాడని వాగ్నర్ గ్రూపుతో పాటు వారి చీఫ్‌కి చెల్లించిన డబ్బు ఎలా ఖర్చయిందో నిగ్గు తేలుస్తామని ఉద్ఘా టిం చారు. ఈ సందర్భంగా తిరుగుబాటు అంశాన్ని పుతిన్ ప్రస్తావించారు. ఒక



వేళ అది విజయవంతమైతే మాత్రం మన శత్రువులు దాన్ని అవకాశంగా మలచుకునే వారని అన్నారు. దాంతో కొన్నేళ్లుగా సాధించిన విజయాలను కోల్పోయేవాళ్లమని అభి ప్రాయపడ్డారు. అనేక ఆఫ్రికన్, మధ్య ప్రాచ్య దేశాల్లో కార్యకలాపాలు సహా మాస్కో ప్రయోజనాలకోసమే పనిచేస్తున్న కిరాయి సైన్యం వాగ్నర్ ఉనికిని రష్యా గతంలో ఖండించింది. కానీ, ఉక్రెయిన్ యుద్ధం మొదలైన తర్వాత రష్యా దాడిలో కీలకంగా మారినప్పటి నుంచి వాగ్నర్ గ్రూప్‌ను మాస్కో ధృవీకరించింది. గతవారం రష్యాపై తిరుగుబాటు చేసి వెనక్కి తగ్గిన వాగ్నర్ గ్రూప్ చీఫ్ ప్రిగోజిన్ రోస్టోవ్ ఆన్ డాన్‌ను వీడి తిరిగి బెలారస్‌కు వెళ్లారు. ఆయనతో పాటు ప్రైవేట్ సైన్యం తిరిగి సరిహద్దు లోని వాటి స్థావ రాలకు వెళ్లాయని రష్యా అధి కారులు తెలిపారు. ప్రిగోజిన్‌పై నమోదైన క్రిమినల్ కేసులను కూడా ఉపసంభరించుకున్నట్లు వెల్లడించారు. రష్యా అధ్యక్షుడు పుతిన్ పెంచి పోషించిన యవ్జెనీ ప్రిగోజిన్ ఆయనపైనే తిరుగుబాటు చేశారు. రష్యా నాయకత్వాన్ని కూలదోసి, కొత్త అధ్యక్షుడిని నియమిస్తామంటూ జూన్ 24న ప్రతిజ్ఞ చేశారు. చావడానికైనా చంపడానికైనా సిద్ధమని లొంగిపోయే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు.

# బియ్యం కొరతతో ఇక నగదు పంపిణీ

## కర్ణాటక సర్కార్ నిర్ణయం

**బెంగళూరు, జూన్28:** కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ ఇచ్చిన అయిదు హామీల్లో ఒకటైన అన్నభాగ్య పథకం అమలుకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఈ పథకాన్ని జులై 1 నుంచి అమల్లోకి తీసుకురావల్సి ఉండగా అందుకు అవసరమైన బియ్యం సేకరణ సాధ్యం కావడంలేదు. దీంతో సిద్ధరామయ్య సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది.



ఉచిత బియ్యానికి బదులుగా నగదు ఇస్తామని ప్రకటించింది. కిలో బియ్యానికి రూ.34 చొప్పున అయిదు కిలోల బియ్యానికి సమానమైన డబ్బును బిపిఎల్ ఖాతాదారుల బ్యాంకు ఖాతాల్లో జమ చేయనున్నట్లు తెలిపింది. ఈ మేరకు బుధవారం జరిగిన కేబినెట్ సమావేశంలో నిర్ణయం తీసుకుంది. కేబినెట్ భేటీ నిర్ణయాలను రాష్ట్ర ఆహార, పౌరసరఫరాల శాఖ మంత్రి కెహెచ్ మునియప్ప మీడియాకు వెల్లడించారు. ఫుడ్‌కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ప్రకారం కిలో బియ్యానికి ప్రామాణిక ధర రూ.34గా ఉంది. బిపిఎల్ ఖాతాదారులకు ఉచితంగా బియ్యం పంపిణీ చేసేందుకు మేం విశ్వప్రయత్నాలు చేశాం. కానీ మన రాష్ట్రానికి అవసరమైన బియ్యాన్ని సరఫరా చేసేందుకు ఏ సంస్థా ముందుకు రావడం లేదు. ఇక అన్నభాగ్య పథకాన్ని జులై 1 నుంచి ప్రారంభించాల్సి ఉంది. బియ్యం కొరత కారణంగా పథకం అమలును ఆపలేం. అందుకే అందుకు సమానమైన డబ్బులను ఇవ్వనున్నాం. బియ్యం అందుబాటులోకి వచ్చే వరకు కిలో బియ్యానికి రూ.34 చొప్పున నగదును అందిస్తాం. జులై 1 నుంచి ఈ నగదు నేరుగా ఖాతాదారుల బ్యాంకు ఖాతాల్లో జమ అవుతుంది. ఒక రేషన్ కార్డులో ఒక వ్యక్తి ఉంటే నెలకు రూ.170 వస్తాయి. అదే ఇద్దరు వ్యక్తులు ఉంటే రూ.340. అయిదుగురు కుటుంబసభ్యులుంటే నెలకు రూ.850 జమచేస్తాం అని మంత్రి వివరించారు. అన్నభాగ్య పథకం కుటుంబంలో ప్రతి ఒక్కరికి నెలకు 5 కిలోల చొప్పున బియ్యాన్ని ఉచితంగా అందిస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చింది. ఇప్పటికే కేంద్రం అందిస్తున్న 5 కిలోల బియ్యానికి ఇది అదనం. అయితే ఇందుకు అవసరమైన ధాన్యం సేకరణ విషయంలో ఇటీవల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య మాటల యుద్ధం నడిచింది. అన్నభాగ్య పథకం అమలు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం బియ్యం ఇచ్చేందుకు నిరాకరిస్తోందంటూ కాంగ్రెస్ ఆరోపిస్తుండగా బియ్యం ఇస్తామని తాము ఎలాంటి హామీ ఇవ్వలేదని కేంద్రం స్పష్టంగా చెప్పింది. దీంతో ఎన్నికల హామీలను అమలు చేయడంలో సిద్ధూ సర్కార్ విఫలమైందంటూ బిజెపి నేతలు విమర్శలు గుప్పించారు. ఈ నేపథ్యంలోనే కర్ణాటక ప్రభుత్వం ఈ కీలక నిర్ణయం తీసుకుంది.



# సేంద్రీయ ఎరువుల వినియోగానికి ప్రోత్సాహం

## పిఎం పథకం అమలుకు కేంద్ర కేబినెట్ నిర్ణయం

**న్యూఢిల్లీ,జూన్ 28:** కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌లోపొందుపరిచిన విధంగా పిఎం ప్రణామ్ పథకాన్ని ప్రోత్సహిస్తోంది. ప్రత్యామ్నాయ ఎరువులను రూపొందించి రసాయన ఎరువులపై భారం తగ్గించేందుకు ఈ పిఎంప్రణామ్‌పథకాన్ని తీసుకువచ్చింది. కేంద్ర బడ్జెట్‌తో ఈపథకం అమలుచేస్తామని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పేర్కొన్న సంగతి తెలిసిందే. ఈపథకం కింద కేంద్రం రాష్ట్రాలకు ప్రోత్సాహకాలు అందచేస్తుంది. రసాయన ఎరువులపై ఎక్కువ ఆధారపడకుండా ప్రత్యామ్నాయ ప్రకృతి సహజమైన ఎరువులను ఉత్పత్తికి ప్రోత్సహిస్తుందని కేంద్ర ఎరువులు రసాయనాలశాఖ మంత్రి మన్సుక్ మాండవీయ చెప్పారు. పదిలక్షల టన్నుల ఎరువులను ఒకరాష్ట్రం వినియోగిస్తుంటే మూడులక్షల టన్నుల రసాయన ఎరువుల వినియోగం తగ్గుతుందని, అలాగే సబ్సిడీకూడా మ ఊడువేల కోట్లు ఆదా అవుతుందని మంత్రి వివరించారు. కేంద్రం ఇందుకు సంబంధించి ఆదా అయిన సబ్సిడీలో అంటే 1500 కోట్లు ఆరాష్ట్రానికి అందిస్తుందని తెలిపారు. ఈపథకం వల్ల సేంద్రీయ వ్యవసాయ విధానం ఎక్కువ అమలుకు వస్తుందని ప్రధానిమోడీ ఆశించినట్లుగా సాంప్రదాయ ఎరువుల వినియోగం భారీగాపెరుగుతుందని మన్సుక్ మాండవీయ చెప్పారు.



# రూ.16 లక్షల కోట్ల కొవిడ్ రుణాలు స్వాహా!

**వాషింగ్టన్, జూన్28:** కొవిడ్ సమయంలో అమెరికాలో చిరు వ్యాపార సంస్థలను ఆదుకోవడానికి ఇచ్చిన 1.2 ట్రిలియన్ డాలర్ల రుణాల్లో చాలా భాగం పక్కదారి పట్టాయని ఎస్‌బిఎ ఇన్‌స్పెక్టర్ జనరల్ నివేదిక పేర్కొంది. ప్రభుత్వం మొత్తం రెండు విడతలుగా రిలీజ్ చేసిన ఈ నిధుల్లో 200 బిలియన్ డాలర్ల మేరకు అవినీతి చోటు చేసుకొందని వెల్లడించింది. తప్పుడు క్లెయిమ్‌ల ద్వారా వీటిని దోచుకొన్నట్లు గుర్తించారు. కొవిడ్ సమయంలో చిరు వ్యాపారాలను కాపాడేందుకు అమెరికాలో పే చెక్ ప్రొటెక్షన్ ప్రోగ్రాం, ది ఎకనామిక్ ఇంజూరీ డిజాస్టర్ లోన్స్ కార్యక్రమాలను చేపట్టారు. ఇందుకోసం 1.2 ట్రిలియన్ డాలర్లను వెచ్చించారు. వీటిల్లో కనీసం 17 శాతం పక్కదారి పట్టాయని తేల్చారు. ముఖ్యంగా ఇఐడిఎల్ కార్యక్రమంలో మరో 64 మిలియన్ డాలర్ల వరకు లెక్కతప్పాయి. ఈ కార్యక్రమాల కింద 2.21 కోట్ల రుణాలు ఇవ్వగా వీటిల్లో 45 లక్షల రుణాలు అక్రమార్కుల చేతికి వెళ్లాయని వెల్లడించారు. కొవిడ్ సమయంలో వీలైనంత తొందరగా సొమ్మును లబ్ధిదారులకు చేర్చే క్రమంలో ఎస్‌బిఎ నిబంధనలు సరళీకరించింది. నిజమైన లబ్ధిదారులకే సొమ్ము అందుతుందని భరోసాగా ఉంది. మరోవైపు ఆర్థిక సంక్షోభ సమయంలో తేలిగ్గా సొమ్ము లభిస్తుండటంతో మోసగాళ్లు పెద్దఎత్తున ఈ పథకం కింద డబ్బు పొందారు అని ఎస్‌బిఎ ఐజి నివేదికలో పొందుపర్చారు.

# బ్రిటన్‌ప్రధాని రిషిసునాక్‌కు 'పెన్నుపోటు!'

**లండన్, జూన్ 28:** బ్రిటన్‌ప్రధాని రిషిసునక్‌కు పెన్నుపోటు తగిలింది. బాధ్యతలు చేపట్టినప్పటినుంచి వరుస విమర్శలు ఎదుర్కొంటున్న రిషి సునాక్ మరో వివాదంలోకి వచ్చారు. ఆయన ఉపయోగిస్తున్న ఒక పెన్నుపై నిపుణులు ఆందోళనలు వ్యక్తంచేస్తున్నారు. అది



ఎరేజబుల్ ఇంక్‌తో ఉన్న పెన్నుకావడమే అందుకు కారణం. ఇంతకీ ఆ పెన్ను వివరాలేమిటని ఇపుడు ఆరాతీస్తున్నారు. రిషిసునక్ గతంలో ఆర్థికమంత్రిగా ఉన్న సమయం నుంచే డిస్పోజబుల్ పైలట్‌వి పెన్నులను వినియోగిస్తున్నారు. ఇపుడు ప్రధాని అయిన తర్వాత కదూఅ అవే పెన్నులను అధికారిక కార్యక్రమాల్లో ఉపయోగిస్తున్నారు. 15 రోజులక్రితం కేబినెట్ సమావేశంలోనూ సునాక్‌చేతిలో ఈపెన్ను కనిపించింది. ఇటీవల మాల్డోవాలో జరిగిన యూరోపియన్ పొలిటకల్ కమ్యూనిటీ సమావేశంలో అధికారిక పత్రాలపైనా ఇదే పెన్నుతో సంతకాలుచేసారు. దీనితో ఈపెన్నుపై ఆందోళనలు వ్యక్తం అవుతున్నాయి. ఈపెన్నుతో రాసిన దాన్ని తుడిచివేసుకునే సదుపాయం ఉండటంతో ఇది భద్రతాపరంగా అంత సురక్షితం కాదనే వాదనలు వెల్లువెత్తాయి. ఈమేరకు ఒక ఆంగ్లపత్రిక కథనం కూడా ప్రచురించింది. ఇలాంటి పెన్నులను ఇంక్‌పెన్నుతో రాయడం నేర్చుకనేవారు ఎక్కువగా ఉపయోగిస్తారు. దీనితో ఏదైనా తప్పుగా రాస్తే దాన్ని ఇంక్ ఎరాడికేటర్స్‌తో తొలగించేందుకు వీలుంటుంది. అయితే రిషి సునాక్ కూడా ఈ పెన్ను ఉపయోగించడంతో అధికారి పత్రాల్లో ఆయన రాసిన అంశాలను ఎవరైనా తొలగించే అవకాశం ఉంటుందని నిపుణులు చెపుతున్నారు. అధికారులకు లేదా ప్రభుత్వ పనులను లిఃతపూర్వకంగా భద్రపరిచేందుకు చరిత్రకారులకు ఇచ్చే పత్రాలను ఇలా ఎరేజబుల్ పెన్నుతో రాసినపుడు అవి మారిపోయే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు. ఈ పెన్నుల వాడకం వల్ల రాజకీయ నాయకులపై ప్రజల్లో విశ్వాసం సన్నగిల్లుతుందన్నారు. అయితే దీనిపై 10 డౌనింగ్‌స్ట్రీట్‌లోని విశ్వసనీయ వర్గాలు స్పందిస్తూ ప్రధాని తనకు సంబంధించిన అన్ని పత్రాలను భద్రంగా నిక్షిప్తంచేసుకుంటారని తెలిపారు. అటు సునాక్ మీడియా కార్యదర్శికూడా ఈపెన్నును సివిల్ సర్వీస్‌లో విరివిగా వినియోగిస్తారనిప్రధాన ఇఎప్పుడూ ఈ పెన్నుతో తన వ్యాఖ్యలను రాసి ఎరేజ్‌చేసే ప్రయత్నంచేయలేదు. భవిష్యత్తులోచేయరుకూడా అని చెప్పారు. కాగాయుకె రిటైల్ మార్కెట్‌లో ఈపెన్నుధర సుమారు 4.75 పౌండ్లు అంటే భారత కరెన్సీలో సుమారు 495 రూపాయలుగా ఉంటుంది.

# ముంబయికి నీటి కష్టాలు జులై ఒకటి నుంచి కోతలు

**ముంబయి, జూన్28:** వాణిజ్య రాజధాని ముంబయిని నీటి కొరత వేధిస్తోంది. రుతుపవనాల రాక ఆలస్యం కావడం వల్ల నగర వాసులకు నీటి కష్టాలు తప్పేట్లు లేదు. నగరానికి నీటిని సరఫరా చేసే రిజర్వాయర్లలో తగినంత నీరు లేకపోవడంతో జులై ఒకటి నుంచి 10 శాతం నీటికోత విధించాలని స్థానిక సంస్థ బిఎంసి నిర్ణయించింది. నగరవాసులంతా పొదుపుగా నీటిని వినియోగించాలని బిఎంసి కమిషనర్ ఇక్బాల్‌సింగ్ చాహల్ కోరారు. జులై ఒకటి నుంచి 10 శాతం నీటి కోత విధించాలని బిఎంసి నిర్ణయం తీసుకుంది. నగరానికి నీటిని సరఫరా చేసే రిజర్వాయర్ల నిల్వలు ఏడు శాతానికి తగ్గడమే అందుకు కారణం అని ఆయన తెలిపారు. స్థానిక సంస్థ గణాంకాల ప్రకారం రిజర్వాయర్లలో 7.26 శాతం మాత్రమే నీటి నిల్వలు ఉన్నాయి. 2021, 2022లో ఇదే సమయంలో నీటి నిల్వలు వరుసగా 16.44 శాతం, 9.04 శాతంగా ఉండటం గమనార్హం. ముంబయికి ప్రతిరోజు ఏడు రిజర్వాయర్ల నుంచి 3,800 మిలియన్ల లీటర్ల నీరు సరఫరా అవుతోంది. ఇదిలా ఉంటే ఈ యేడాది రుతుపవనాల రాక ఆలస్యమైంది. ఈ ఆదివారమే ముంబయిని వర్షాలు పలకరించాయి. నగరంలో వర్షాల తీవ్రత పెరిగిందని, రానున్న అయిదు రోజుల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని బిఎంసి వెల్లడించింది. దీంతో నీటికోత నిర్ణయంలో మార్పు జరగవచ్చని తెలుస్తోంది.

# ఉమ్మడిశిక్షాస్మృతిపై ముస్లిం లా బోర్డు ఆగ్రహం

## అర్ధరాత్రి భేటీ - కీలక నిర్ణయం




**భోపాల్, జూన్ 28:** దేశంలో ఉమ్మడి పౌరస్మృతి అమలు కోసం కేంద్రం తీవ్ర ప్రయత్నాలు చేస్తోంది. ఇందులో భాగంగా ప్రధాని మోడీ మంగళవారం మధ్యప్రదేశ్‌లో ఉమ్మడి పౌరస్మృతికి మద్దతుగా కీలక వ్యాఖ్యలు చేశారు. ఓ దేశం రెండు చట్టాలపై ముందుకు సాగలేదంటూ ప్రధాని మోడీ చేసిన వ్యాఖ్యలు కాకరేపుతున్నాయి. వీటిపై ఇప్పటికే విపక్షాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాయి. మోడీ కామెంట్స్‌పై మంగళవారం అర్ధరాత్రి సమావేశమైన ముస్లిం పర్సనల్ లా బోర్డు సుదీర్ఘంగా చర్చించింది. భారత్‌లో ఉమ్మడి పౌరస్మృతి అమలు కోసం ప్రధాని మోడీ కీలక వ్యాఖ్యలు చేసిన నేపథ్యంలో మంగళవారం అర్ధరాత్రి ముస్లిం పర్సనల్ లా బోర్డు అత్యవసరంగా భేటీ అయింది. ప్రధాని మోడీ మంగళవారం భోపాల్‌లో బిజెపి కార్యకర్తలను ఉద్దేశించి మాట్లా డుతూ, ఒకే దేశంలో రెండు చట్టా లు పనిచేయ వని, రాజ్యాంగం పౌరులం దరికీ సమాన హక్కులను ప్రస్తావిస్తున్నదని, సుప్రీంకోర్టు తీర్పులు కూడా ఏకరీతి చట్టాలను కోరుతున్నాయని చెప్పారు. ఈ వ్యాఖ్యలపై ముస్లిం లాబోర్డు చర్చించింది. దాదాపు మూడు గంటల పాటు ముస్లిం పర్సనల్ లాబోర్డు ప్రధాని వ్యాఖ్యలపై చర్చించింది. దీనికి సంబంధించిన చట్టపరమైన అంశాలను వారు చర్చించారు. న్యాయవాదులు, నిపుణులు చెప్పిన అంశాలను పరిగణనలోకి తీసుకుని లా కమిషన్‌కు తమ అభిప్రాయాలను సమర్పించాలని ముస్లిం లా బోర్డు నిర్ణయించింది. ప్రభుత్వం త్వరలో ముసాయిదా బిల్లును తీసుకురావాలని యోచిస్తున్నట్లు నివేదికలు వస్తున్న నేపథ్యంలో ఇందులో భాగస్వాముల అభిప్రాయాలను కోరుతూ లా కమిషన్ సంప్రదింపుల ప్రక్రియ కొనసాగిస్తోంది. ఈ నేపథ్యంలో లా కమిషన్‌కు తమ అభిప్రాయాలు చెప్పాలని ముస్లిం పర్సనల్ లా బోర్డు నిర్ణయం తీసుకుంది. ఉమ్మడి పౌరస్మృతి అనేది దేశంలోని ప్రతి ఒక్కరికీ వంచే మతం–ఆధారిత వ్యక్తిగత చట్టాలు, వారసత్వం, దత్తత, వారసత్వ నియమాలను నిర్దేశిస్తుంది. అలాగే రాజ్యాంగంలోని ఆర్టికల్ 44 భారతదేశ భూభాగం అంతటా ఒకే విధమైన పౌర కోడ్‌ని లక్ష్యంగా పెట్టుకోవాలని సూచించింది. ఈ నేపథ్యంలో ఉమ్మడి పౌరస్మృతి అమలుకు కేంద్రం సిద్ధమవుతోంది.

# యుపిలో పండుగల ఆంక్షలు మాంసం బ్యాన్

## యోగీ సర్కార్ మార్గదర్శకాలు విడుదల

**లక్నో, జూన్ 28:** ఉత్తరప్రదేశ్‌లో పండుగల సందర్భంగా ఎక్కడా అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా యోగీ ఆదిత్యనాథ్ నేతృత్వంలోని బిజెపి ప్రభుత్వం మార్గదర్శకాలు విడుదల చేసింది. ఇందులో పండుగల వేళ ప్రజలు




పాటించాల్సిన అంశాలు, అలాగే పలు చోట్ల మాంసంద అమ్మకాలపై నిషేధం వంటి ఉత్తర్వులు ఉన్నాయి. పండుగల సీజన్ ముగిసేవరకూ ఈ ఆంక్షలు అమల్లో ఉంటాయని ప్రభుత్వం తెలిపింది. యుపిలో జులై 4 నుంచి ప్రారంభమయ్యే కన్వర్ యాత్ర కోసం నిర్ణయించిన మార్గాల్లో బహిరంగంగా మాంసం అమ్మకాలను నిషేధించాలని ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయించింది. రాబోయే పండుగ సీజన్‌కు ముందు పోలీసు కమిషనర్లు, డివిజనల్ కమీషనర్లు జిల్లా మేజిస్ట్రేట్లు, పోలీసు సూపరింటెండెంట్‌లతో సహా సీనియర్ అధికారులతో సిఎం యోగీ ఆదిత్యనాథ్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో తీసుకున్న నిర్ణయాల మేరకు ఆదేశాలు జారీచేశారు. ఈ యేడాది అధిక మాంసం కారణంగా శ్రావణ మాసానికి రెండు నెలల వ్యవధి ఉందని సిఎం యోగీ చెప్పారు. ఈ సందర్భంగా శ్రావణ శివరాత్రి, నాగపంచమి, రక్షాబంధన్ పండుగలు జరుపుకుంటామన్నారు. పవిత్రమైన శ్రావణ మాసంలో జులై 4 నుంచి సంప్రదాయ కన్వర్ యాత్ర ప్రారంభం కానుంది. దీనికి ముందు జూన్ 29న బక్రీద్ జరుపుకోనున్నారు. శాంతిభద్రతల దృష్ట్యా ఈ సమయం సున్నితంగా ఉంటుందని తెలిపారు. కాబట్టి మనం నిరంతరం అప్రమత్తంగా, జాగ్రత్తగా ఉండాలని అధికారులకు యోగీ సూచించారు. భక్తుల విశ్వాసాన్ని గౌరవిస్తూ కన్వార్ మార్గంలో బహిరంగ ప్రదేశాల్లో మాంసాన్ని విక్రయించరాదని, మార్గం పరిశుభ్రంగా, శానిటైజ్‌గా ఉండాలని, వీధిలైట్లు ఏర్పాటు చేయాలని, వాతావరణం వేడిగా ఉన్నందున తాగునీటికి కూడా ఏర్పాట్లు చేయాలని యోగీ ఆదేశాలు ఇచ్చారు. భక్తులకు ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలన్నారు.

# దేశంలో కరోనా తాజా కేసులు - 65 ఇద్దరు మృతి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జూన్28:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 65 కేసులు నమోదయ్యాయి. మృతి ఇద్దరు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,49,94,097కు చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,60,613 మంది కోలుకోగా 1579 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,31,905కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,69,794కి చేరగా, 80,21,148మంది వరకు కోలుకున్నారు. 1,48,554మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 69,06,968కి చేరింది.అందులో 68,33, 963మంది కోలుకున్నారు.71,941మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,88,615కి చేరింది.అందులో 40,48,239 మంది కోలుకున్నారు .40,357మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య 36,10,594కి చేరింది. అందులో 35,72,501మంది కోలుకున్నారు. 38, 080మంది మరణించారు. ఉత్తరప్రదేశ్‌లో 21,45, 401మందికి కరోనా సోకింది. 21, 21,618మంది కోలుకున్నారు. 23,706మంది మర ణించారు. పశ్చిమబెంగాల్‌లో కేసుల సంఖ్య 21,25, 394కి చేరింది.అందులో 21,03,722మంది కోలు కున్నారు. 21,552మంది మరణించారు. దేశ రాజధాని ఢిల్లీలో 20,40,770మందికి కరోనా సోకగా, అందులో 20,14,094మంది డిశ్చార్ అయ్యారు.

# అమెరికాలో నగరాలను కమ్మేస్తున్న కెనడా కార్చిచ్చు పొగ!

**వాషింగ్టన్, జూన్ 28:** కెనడాలో వ్యాపించిన కార్చిచ్చు అమెరికాలోని నగరాలకూ కష్టాలను తీసుకొచ్చింది. కెనడా నుంచి దట్టమైన పొగ అమెరికా నగరాలకు చేరుకొంది. దీంతో అక్కడ గాలి నాణ్యత గణనీయంగా పడిపోయింది. గ్రేట్ లేక్, మధ్య, తూర్పు అమెరికాల్లో ఈ పొగ ప్రభావం తీవ్రంగా కనిపిస్తోంది. వాతావరణ రక్షణసంస్థ ఎయిర్‌నౌడాట్‌కామ్ ప్రకారం ఇల్లినాయిస్, లోయర్ మిషిగాన్, దక్షిణ విస్కన్సన్‌లో గాలి నాణ్యత దారుణంగా ఉన్నట్లు తెలుస్తోంది. మంగళవారం మధ్యాహ్నం షికాగో, డెట్రాయిట్, మిల్వాకీలో గాలి నాణ్యత అత్యల్పస్థాయికి చేరిందని



పేర్కొన్నారు. మిన్నెసోటలో 23వ సారి మంగళవారం గాలి నాణ్యత హెచ్చరికలను జారీచేశారు. బుధవారం రాత్రి వరకూ వాతావరణం ఇలానే ఉంది. ఇక మిన్నియాపోలీస్, సెయింట్ పాల్‌లో కూడా గగనత మార్గాలు మొత్తం ఇలానే ఉంటాయని మిషిగాన్ వాతావరణ శాఖ హెచ్చరించింది. పిల్లలు, వృద్ధులు, అనారోగ్యంతో ఉన్నవారు వీలైనంత వరకు ఇళ్లలోనే ఉండాలని షికాగో ప్రభుత్వం హెచ్చరికలు జారీచేసింది. దీంతో చాలా వరకు డేకేర్ సెంటర్లు, క్రీడా ప్రాంగణాలు మూసివేశారు. సాధారణంగా అత్యవసర సేవలు అందించే ఫ్లైట్ ఫర్ లైఫ్' సంస్థ విస్కన్సన్‌లో ఓ ప్రమాదం కాల్‌కు స్పందించలేదు. వైమానిక విభాగం నిబంధనల ప్రకారం కనీసం 3.2 కిలోమీటర్ల మేరకు మార్గం కనిపిస్తేనే ఈ సేవలు అందుబాటులో ఉంటాయి. ప్రస్తుతం 2.4 కిలోమీటర్ల మార్గం మాత్రమే కనిపిస్తోంది. కెనడాలో ప్రభుత్వ నివేదికల ప్రకారం 76,129 చదరపు కిలోమీటర్లలో అడవులు, ఇతర ప్రదేశాల్లో కాలిపోయాయి. ఈ అడవుల్లో కార్చిచ్చు జూన్ 1వ తేదీన మొదలైంది. 1989లో వచ్చిన కార్చిచ్చు కారణంగా రికార్డుస్థాయిలో 75,596 కిలోమీటర్ల మేరకు అడవి అగ్నికి ఆహుతైంది. ఈ సారి కార్చిచ్చు దానిని మించిపోయింది.

# ప్రజల దృష్టి మరల్చడానికే ఉమ్మడిశిక్షాస్మృతి ప్రస్తావన

## కాంగ్రెస్ సీనియర్ నేత పి.చిదంబరం

**న్యూఢిల్లీ, జూన్28:** దేశంలో ఉమ్మడి పౌరస్మృతిని అమలు చేయాల్సిన ఆవశ్యకత ఉందంటూ ప్రధానమంత్రి నరేంద్రమోడీ చేసిన



వ్యాఖ్యలకు ప్రతిపక్షాల నుంచి పెద్ద ఎత్తున విమర్శలు వ్యక్తమవుతున్నాయి. తాజాగా కాంగ్రెస్ సీనియర్ నేత, కేంద్ర మాజీ మంత్రి పి.చిదంబరం కూడా దీనిపై ఘాటుగా స్పందించారు. ద్రవ్యోల్బణం, నిరుద్యోగం, అల్లర్ల నుంచి ప్రజల దృష్టి మరల్చడానికే మోడీ యూసిసి ప్రస్తావించారని దుయ్యబట్టారు. దీన్ని బలవంతంగా ప్రజలపై రుద్దితే ప్రజల్లో వర్గ విభజనలు మరింతగా పెరుగుతాయన్నారు. ఉమ్మడి పౌరస్మృతి అంటే ఓ సాధారణ ప్రయోగం అని ప్రధాని భావిస్తున్నారు. లా కమిషన్ నివేదికను ఆయన చదవాలి. ప్రస్తుత పరిస్థితుల్లో యూసిసి సాధ్యం కాదని ఆ నివేదిక చెబుతోంది. బిజెపి నేతల మాటలు, చర్యల వల్ల దేశం ఇబ్బందులు ఎదుర్కొంటోంది. ప్రజలపై యూసిసిని బలవంతంగా రుద్దడం వల్ల ప్రయోజనాలు ఉండవు అని చిదంబరం విమర్శించారు. ఉమ్మడి పౌరస్మృతి అనేది ఓ ఆశాజనిత లక్ష్యం లాంటిది అని ఆయన అభిప్రాయపడ్డారు.

# అగ్నివీర్‌గా బిజెపి ఎంపి రవికిషన్ కుమార్తె!



**న్యూఢిల్లీ, జూన్ 28:** ప్రముఖ నటుడు, బిజెపి ఎంపి రవికిషన్ కుమార్తె ఇషితా శుక్లా సైన్యంలో చేరారు. త్రివిధ దళాల్లో సైనిక నియామకాల కోసం కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన అగ్నిపథ్ పథకం కింద ఆమె అగ్నివీర్‌గా మారారు. ఈ విషయాన్ని రవికిషన్ సామాజిక మాధ్యమాల్లో వెల్లడిస్తూ సంతోషం వ్యక్తం చేశారు. ఢిల్లీ డైరెక్టరేట్‌కు చెందిన 7 గర్ల్ బెటాలియన్ లో ఆమె సభ్యురాలని వెల్లడించారు. ప్రస్తుతం ఆమె వయసు 21 సంవత్సరాలు. రవికిషన్ చెప్పిన ఈ వార్తతో నెట్టింట్లో కామెంట్ల వర్షం కురిసింది. ఒక స్టార్ కూతురు అయిన ఆమె ఇలా భిన్నమైన కెరీర్ ఎంచుకోవడాన్ని అభినందించారు. ఆమె ప్రయాణం దేశ యువతకు స్ఫూర్తి అంటూ ఎంపి సహచరులు ప్రశంసించారు. సినిమా పరిశ్రమకు చెందిన నటీనటుల పిల్లల్లో కొందరైనా భిన్నమైన రంగాన్ని ఎంచుకుంటున్నందుకు సంతోషం. ఆమెకు అభినందనలు అని ఒకరు రాసుకొచ్చారు.

# సిపిఎం పోరుకేక పాదయాత్ర

## 2013 భూసేకరణ చట్టాన్ని అమలు చేయాలి

## భూమికి భూమి ఇవ్వాలి - ఉపాధి కల్పించాలి

## పోలవరం నిర్వాసితుల పట్ల కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల వైఖరి మారాలి

**పోలవరం 28 ప్రభాతవార్త:** పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి ఇళ్ళు,భూములు సర్వం త్యాగం చేసిన నిర్వాసితులైన త్యాగమూర్తులకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ఇవ్వడంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఎందుకు ఆలస్యం చేస్తున్నారని సిపిఎం రాష్ట్ర




కార్యవర్గ సభ్యులు వై వెంకటేశ్వరరావు ప్రశ్నించారు.పోలవరం ప్రాజెక్టు నిర్వాసితుల సమస్యలపై సిపిఎం ఆధ్వర్యంలో పోలవరం నుండి విజయవాడ వరకు పోరుకేక ఉప పాదయాత్రను బుధవారం పోలవరం అంబేద్కర్ విగ్రహం దగ్గర నుండి ప్రారంభించారు.సిపిఎం కు మద్దతుగా తెలుగుదేశం,కాంగ్రెస్ నాయకులు మద్దతు ఇచ్చారు.ఈ సందర్భంగా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ పాలకులకు గిరిజనుల ఓట్లు మాత్రమే కావాలి,వారి అభివృద్ధి సంక్షేమం పట్టదని అని అన్నారు.పోలవరం ప్రాజెక్టు వల్ల రాష్ట్ర ప్రజలకు ఎంతో ఉపయోగంగా ఉంటున్నారు.కానీ ప్రాజెక్టు కోసం సర్వం త్యాగం చేసిన గిరిజన,గిరిజనేతర నిర్వాసితుల జీవితాలు ఎవరికి అంతు పట్టడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.పోలవరం ప్రాజెక్టు ముంపు గ్రామాలకే కాకుండా మండల కేంద్రమైన పోలవరం గ్రామం కూడా నష్టం జరుగుతుందన్నారు.నిర్వాసిత గ్రామాలన్ని పునరావాస గ్రామాలకు తరలి వెళ్లడంతో పోలవరంలో సాగే వ్యాపారాలన్నీ కుంటు పడ్డాయన్నారు.రాష్ట్రంలో పాలక పార్టీలన్నీ నిర్వాసితుల సమస్యల కోసం మాట్లాడటం లేదన్నారు.కేంద్ర ప్రభుత్వం పోలవరం నిర్మాణానికి నిధులు ఇవ్వకపోవడం దారుణమని విమర్శించారు.నిర్వాసితు పునరావాస కోసం కేంద్రం నుండి నిధులు రాబట్టడంలో రాష్ట్ర వైసీపీ ప్రభుత్వం విఫలమైందని అన్నారు.పోలవరం మండలంలో ముంపుకు గురవుతున్న గ్రామాలన్నీ ఖాళీ చేయించాలని వారికి ఇస్తామన్న పరిహారం ఇవ్వలేదన్నారు. పోడు భూముల సమస్య పరిష్కారం కాలేదన్నారు.పునరావాస కాలనీలో కనీసం సౌకర్యాలు లేవని,ఉపాధి లేక చాల ఇబ్బందులు పడుతున్నారన్నారు. బొడ్డుకృష్ణ, గొంతువేణు, తామనాయుత్యాలమ్మ, గుడెల్లి వెంకటరావు, బొరగం భూంచంద్రరావు, సముద్రాల సాయికృష్ణ, కామ బాలరాజు, మిడియం గంగాదేవి కొమరం పోసిరత్నం భారీ సంఖ్యలో గిరిజనులు ఉన్నారు.

# వైభవంగా ఆలయాల కుంభాభిషేకాలు

## - అనుబంధ ఆలయాల పూర్వ వైభవానికి కృషి: ఎమ్మెల్యే

**శ్రీకాళహస్తి,జూన్ 28 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా నిర్వహిస్తున్న ఆలయాల పూర్వవైభవానికి ప్రణాళికలు సిద్ధం చేసామని అమలు చేస్తున్నామని స్థానిక శాసనసభ్యుడు బియ్యపు మధుసూదనరెడ్డి అన్నారు.



కుంభాభిషేకంలో పాల్గొన్న ఎమ్మెల్యే మధుసూధనరెడ్డి, తారక శ్రీనివాసులు

బుధవారం పట్టణంలోని ముత్యాలమ్మగుడివీధిలో వెలసిన చక్రేశ్వరస్వామి, పానగల్‌లో వెలసిన చల్లేశ్వరస్వామి ఆలయాల మహాకుంభాభిషేకం కార్యక్రమాలకు ఎంఎల్ఏ ముఖ్యఅతిథిగా వచ్చారు. కుంభాభిషేకం కార్యక్రమాలను ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు పర్యవేక్షణలో ఏర్పాట్లు చేసారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన ఎంఎల్ఏ మాట్లాడుతూ శ్రీకాళహస్తీశ్వరాలయానికి చుట్టుపక్కల గ్రామాల్లో కూడా ఆలయాలున్నాయన్నారు. జిల్లాలోని శ్రీకాళహస్తి నియోజకవర్గంలో శైవక్షేత్రంగా విరాజిల్లుతుందన్నారు. శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా ఉన్న అన్ని ఆలయాలను బాగు చేయించాలన్నది లక్ష్యంగా వివరించారు. ఇందుకు దేవస్థానం నుంచి ప్రత్యేక గ్రాంటును నిధిగా ఏర్పాటు చేసి అభివృద్ధి చేయటానికి ప్రయత్నిస్తున్నట్లు వివరించారు. శ్రీకాళహస్తీశ్వరాలయానికి వస్తున్న భక్తులు ఇక్కడ బస చేసేందుకు వీలుగా కైలాసగిరుల్లో ఉన్న ఆలయాల సందర్శనకు ప్రత్యేక ప్రణాళిక రూపొందిస్తున్నట్లు ఎంఎల్ఏ మధుసూదనరెడ్డి వివరించారు.గతంలో పాలకులు ఆలయాల గురించి పట్టించుకోలేదన్నారు. అయితే ప్రస్తుత ప్రభుత్వం ధర్మకర్తల మండలి చిన్న ఆలయాల అభివృద్ధికి కట్టుబడి ఉందన్నారు.యువ చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు సారధ్యంలో శిథిలావస్థలో ఉన్న ఆలయాలకు మహార్దశ కల్పించుటకు చర్యలు తీసుకుంటున్నారని వివరించారు. సాధారణంగా 12 సంవత్సరాలకొక మారు ఆలయాలకు కుంభాభిషేకాలు జరుపుట ఆనవాయితీ. ఈ సందర్భంలో పూరాణ ప్రసిద్ధి చెందిన అపురూప శిల్ప కళతో విరాజిల్లుతున్న చల్లేశ్వరస్వామి ఆలయం శిథిలావస్థకు చేరుకుంది. దానికి రూ.30లక్షలతో ఆధునీకరించారు.ఆలయ జీర్ణోద్ధారణతో పాటు ఆలయం కనుమడేటట్లు రూ.30లక్షలు వెచ్చించి సిమెంటు రోడ్డును నిర్మించారు.అలాగే ముత్యాలమ్మగుడి వీధిలోని జెట్టిపాలెంలో వెలసిన చక్రేశ్వరస్వామి ఆలయ ముఖమండపం,ముఖ ద్వారాలు రూ.20లక్షలతో ఆధునీకరించారు. వీటికి మూడు రోజుల పాటు సంప్రదాయ బద్ధంగా పూజలు నిర్వహించారు. ఇక్కడ శివలింగం ఎదురుగా నంది విగ్రహం లేకపోవటంతో దానిని కూడా ఏర్పాటు చేసారు. బుధవారం మహాకుంభాభిషేకం ఆలయ అభిషేక ప్రధానార్చకులు డాక్టర్ స్వామినాధన్ గురుకుల్ పర్యవేక్షణలో ఆలయ పారోహితులు అర్థగిరి స్వామి, వేదపండితులు వేద మంత్రాలతో వేదోక్తంగా నిర్వహించారు.మూడు రోజుల పాటు ఏర్పాటు చేసిన కలశాల జలాలతో మూలవిరాట్టులకు విశేషాభిషేకాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో ఇఒ సాగర్‌బాబు, ధర్మకర్తల మండలి సభ్యులు బుల్లెట్ జయశ్యాం, రమాప్రభ, కొండూరు సునీత, దేవస్థానం ఇఇ నూకా రత్నం, ఎఇఒ లోకేష్‌రెడ్డి,సూపరింటెండెంట్ శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.



# శంకరాపురంలో విచ్చలవిడిగా రంగు రాళ్ల తవ్వకాలు

## అడ్డొచ్చిన ఫారెస్టు అధికారులపై దాడులు

**దాచేపల్లి, జూన్ 28, ప్రభాతవార్త:** శంకరాపురంలో రంగురాళ్ళ తవ్వకాలకు అడ్డుఅదుపు లేకుండా పోతోంది.రంగురాళ్ళ కోసం తవ్వకాలు చేస్తూ, లక్షల సంపాదనకు అలవాటుపడి అడ్డొచ్చిన ఫారెస్టు అధికారులపై దాడులకు సైతం తెగబడుతున్నారు. పచ్చని కొండలను గునపం పోట్లతో గుల్ల చేస్తున్నారు. .రంగురాళ్ళ తవ్వకాలను అటవీ, పోలీసుశాఖలు ఎన్ని అడ్డుకోవడానికి ఎన్ని ప్రయత్నాలు చేసినా రంగురాళ్ళ మాఫియా వాటిని బెడిసికొడుతూ యధేచ్ఛగా రంగురాళ్ళ తవ్వకాలు కొనసాగిస్తున్నారు. తాజాగా మంగళవారం రాత్రి ఫారెస్టు అధికారులపై దాడి చేయడం కలకలం రేపింది.ఫారెస్టు డిప్యూటీ రేంజ్ అధికారి మురళి తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.జిల్లా ఫారెస్టు అధికారి ఆదేశాలమేరకు మాదినపాడు గేటులో పగలు ఇద్దరు, రాత్రి ఇద్దరు రెగ్యులర్ గా విధులు నిర్వహిస్తుంటారు. మంగళవారం రాత్రి మా బీట్ ఆఫీసర్,మాడుగల బీట్ ఆఫీసర్ ఇద్దరు విధులు నిర్వహిస్తుండగా రాత్రి 9గంటల సమయంలో రంగురాళ్ళ ఆటోలో వస్తున్నాయని సమాచారం మేరకు శంకరాపురం వైపు వెళ్ళగా అటుగా రంగురాళ్ళతో వస్తున్న ఆటోను ఆపబోగా ఆటో ఆపకుండా దాచేపల్లి వైపు వస్తుందగా వెంబడించటం జరిగిందని రంగురాళ్ల తరలిస్తున్నవారు శంకరాపురంలో వారికి తెలిసిన వాళ్ళ ఇండ్లలో వెళ్ళిపోయి మరలా మేము వారిని వెంబడించబోగా రంగురాళ్ళ మాఫియా మా బీట్ అధికారులపై దాడి చేయడం జరిగిందని ఈ విషయాన్ని నిన్న రాత్రి 11గంటల సమయంలో స్థానిక పోలీస్ స్టేషన్‌లో వివరించామని తెలపారు . ఇలా మాపై రంగురాళ్ళ మాఫియా దాడి చేస్తే విధులు నిర్వర్తించలేమని ఫిర్యాదు చేశామని దానికి పోలీసులు స్పందించి పగలు ,రాత్రి మాకు రక్షణ కల్పిస్తామని అన్నారని ఫారెస్టు రేంజ్ అధికారి మురళి తెలిపారు.

# రాయలసీమ సాగు నీటి వ్యవస్థపై శ్వేతపత్రం విడుదల చేయాలి

## - రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షుడు దశరధరామిరెడ్డి

**తిరుపతి,జూన్ 28ప్రభాతవార్తప్రతినిధి:** రాయలసీమ సాగునీటి వ్యవస్థ వాస్తవ పరిస్థితి, అభివృద్ధికి చేపట్టాల్సిన ప్రాధాన్యత కార్యాచరణకు స్వతంత్ర సంస్థతో సమీక్ష చేపట్టి, శ్వేతపత్రం విడుదల చేయాలని రాయలసీమ సాగునీటిసాధన సమితి అధ్యక్షుడు బొజ్జా దశరధ రామిరెడ్డి డిమాండ్ చేశారు. సాగునీటి మౌళిక వసతుల అభివృద్ధికి కార్యాచరణ చేపట్టాలని ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి విజ్ఞప్తి చేశారు. రాయలసీమ సాగునీటి వ్యవస్థపై వాస్తవ పరిస్థితులను సమగ్రసమాచారంతో గాడిలో పెట్టాలన్నారు. ఆంధ్రప్రదేశ్‌కు 2022-23 వ సంవత్సరానికి నీటిసంవత్సరం తుంగభద్ర, కృష్ణానదుల వరవళ్లతో పునీతమైందని, రాయలసీమ నుంచి ఈ నదులు నిరంతరం నీరు ప్రవహించినా, రాయలసీమ సాగునీటి ప్రాజెక్టుల నిర్ధేశిత ఆయకట్టులో సగానికి కూడా నీరందలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాయలసీమ సాగునీటి వ్యవస్థ అభివృద్ధికి ప్రాధాన్యతతో నిర్ణయాలు ముఖ్యమంత్రి తీసుకుంటారని ఆశాభావం వ్యక్తం చేశారు.



# కురబలకు సహకరించిన పార్టీకే మద్దతు

## - కురుబ, కురుమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జబ్బాల శ్రీనివాసులు

**తిరుపతి ప్రెస్‌క్లబ్,జూన్ 28 ప్రభాతవార్త:** రాయలసీమలోని 30 నియోజకవర్గాల్లో గెలుపు ఓటములను శాసించే స్థాయిలో ఉన్న కురుబ, కురుమ కులస్తులకు ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా ఏ పార్టీ అయితే పూర్తి



సమావేశంలో మాట్లాడుతున్న కురుబ,కురుమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జబ్బాల శ్రీనివాసులు

సహకారమందిస్తుందో 2024 ఎన్నికల్లో ఆ పార్టీకి తమ పూర్తి మద్దతు ఉంటుందని ఆంధ్రప్రదేశ్ కురుబ,కురుమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జబ్బాల శ్రీనివాసులు స్పష్టం చేశారు.బుధవారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఆయన గత నెల మే 28న స్థానిక యూత్ హాస్టల్ నందు ఎన్నిక చేయబడిన తిరుపతి జిల్లా కమిటీ సభ్యులు,మండల కమిటీ సభ్యులను మీడియాకు వివరించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ తిరుపతిలో కనకదాస కూడలి ఏర్పాటు,కనకదాస భవన నిర్మాణం కోసం 3 ఎకరాల భూమి,తిరుమలలో కనకదాస సత్రం ఏర్పాటుకు,రాయలసీమలోని 4 జిల్లాల్లో జిల్లాకు ముగ్గురు ఎమ్మెల్యేలు,ఇద్దరు ఎమ్మెల్సీలు,ఒక ఎంపి సీటు కోసం ప్రయత్నం,రాయలసీమకు ఒక రాజ్యసభ సభ్యుడు,కురుబలను ఎస్టీ జాబితాలో చేర్చడం కోసం,టిటిడి పాలకమండలిలో ఒకరికి స్థానం కల్పించేలా కమిటీలు కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో కురుబ,కురుమ సంఘం తిరుపతి జిల్లా గౌరవాధ్యక్షుడు కె.రెడ్డికుమార్, అధ్యక్షుడు మంగిరి రెడ్డెప్ప, కార్యనిర్వాహక అధ్యక్షుడు డి. పోతయ్య, ప్రధాన కార్యదర్శి ఆర్.రమేష్,కార్యదర్శి టి.రవి,కోశాధికారి జి.శ్రీనివాసులు, ఉపాధ్యక్షులు బి.శంకరయ్య, ఎం.రఘురాం, పి.శంకరయ్య,తదితరులు పాల్గొన్నారు.

# టిడిపికి వచ్చే ఎన్నికల్లో అనుకూల పరిస్థితులున్నాయి

# ఇప్పుడు వర్గపోరులు వద్దు: చంద్రబాబు

**విజయవాడ,జూన్28,ప్రభాతవార్తప్రతినిధి:** పార్టీలో అంతరా ్గత పోరును సృష్టించే దిశలో కొన్ని నియోజవరా ్గల్లో నాయకులు వ్యవహరిస్తున్నారని తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు నారా చంద్రబాబు వ్యాఖ్యానించారు.అటువంటి వారు తీరు మార్చుకోవాలన్నారు.రాష్ట్రంలో టీడీపీ విజయానికి అన్ని అనకూలపరిస్థితులున్నాయన్నారు.ఇటువంటి పరిస్థితుల్లో అంతర్గత సమస్యలు వెలుగులోకి రాకుండా ప్రజలంతా సమన్వయంతో వ్యవహరించాలన్నారు.నియోజకవరా ్గల ఇన్‌చార్జీల నియామకం,ఆయా నియోజకవర్గంలో నాయకుల పనితీరుపై బుధవారం తెలుగుదేశం పార్టీ అధినేత సమీక్షించారు.నాయకుల మధ్య విభేదాల పరిష్కారం, పార్టీలో చేరికలు, భవిష్యత్తు గ్యారెంటీపై ప్రచార కార్యక్రమం వంటి అంశాలపై



చర్చించారు.వీటిని ప్రజల్లోకి బలీయంగా తీసుకుని వెళ్ళాలన్నారు.వర్గపోరు ఉన్న స్థానాలపై చంద్రబాబు ఈ సమీక్షా సమావేశంలో మాట్లాడారు.మనం గెలుస్తున్న తరుణంలో అందుకు కృషి చేయాలన్నారు.గోపాలపురం నియోజకవర్గంలో టీడీపీ నేతల మధ్య విబేధాలు ఆయన పరిష్కరించారు.నియోజకవర్గ ఇన్‌చార్జీప వెంకటరాజు, పార్టీనేత బాపిరాజులతో మాట్లాడి సరిచేసారు. శ్రీకాళహస్తి మాజీ ఎంఎల్ఎ ఎస్‌సీవీ నాయుడు గురువారం టీడీపీలో చేరనున్నారు.ఆయనతో ఆ నియోజకవర్గ నాయకులు కలిసి పనిచేయాలన్నారు.భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం ప్రజల్లోకి తీసుకుని వెళ్ళేందుకు చంద్రబాబు ప్రణాళికలు రూపొందించారు. వచ్చే నెల మొదటి వారం/ రెండో వారం నుంచి భవిష్యత్తుకు గ్యారెంటీపై చంద్రబాబు జిల్లాల్లో ప్రణాళికలు రూపొందించారు.యువగళం పాదయాత్ర ఒక వైపు, భవిష్యత్తుకు గ్యారెంటీపై చంద్రబాబు ప్రచార యాత్రలు మరో వైపు ఉండనున్నాయి.

# తెలుగు భాషాభివృద్ధి ప్రాధికార సంస్థ ఇన్‌చార్జి అధ్యక్షుడుగా విజయబాబు

**విజయవాడ,జూన్28,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ అధికార భాషా సంఘం అధ్యక్షులు పి.విజయబాబుకు మరో అదనపు బాధ్యతను అప్పగించింది.కేబినేట్ హోదాలో అధికార భాషా సంఘం అధ్యక్షునిగా ఉన్న పి.విజయబాబుకు ప్రభుత్వం తెలుగు భాషా అభివృద్ధి ్ధ ప్రాధికార సంస్థ ఇన్‌చార్జీ అధ్యక్షులుగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.ఈ పదవిలో గతంలో ఆచార్య యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ గతంలో వ్యవహరించారు.ఆయన ఈ పదవికి రాజీనామా చేయడంతో ప్రభుత్వం విజయవాబును నియమించింది.సుదీర్ఘకాలం పాత్రికేయ రంగంలో పనిచేసిన విజయబాబు మంచి రచయిత.సాహిత్యం పట్ల, పలు భాషల పట్ల అవగాహన కలిగిన



వారు.ఆంగ్లంలోను.తెలుగులోను ఆయనకు సమపట్టు ు ఉంది.తెలుగు భాషా సాహిత్య ఔనతి తగ్గకుండా పామరులు సైతం సులభంగా గ్రాహ్యం చేసుకునే విధంగా సరళీకృతం కావాలన్నది విజయబాబు ఆకాంక్ష.పాలన పర వ్యవహారాల్లో మాతృభాషా వినియోగానికి ఆయన గురిచేస్తున్నారు.న్యాయవాది కుడా అయిన విజయవాబు సమాచార శాఖ కమీషనర్‌గా వ్యవహరించారు.

# సైకో జగన్ పోవాలి - చంద్రబాబు సిఎం కావాలి

## - యువగళం సభలో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్

**కోట, జూన్ 28 ప్రభాతవార్త** రాష్ట్రానికి పట్టిన దరిద్రం సైకో జగన్ పోవాలి, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రావాలని రాష్ట్ర ప్రజలు




కోరుకుంటున్నారని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చెప్పారు. బుధవారం సాయంత్రం తిరుపతి జిల్లా కోట పట్టణంలో ఓపెన్ టాప్ వ్యాన్‌పై నుంచి లోకేష్ ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. ఎంతో పవిత్రమైన ఈ ప్రాంతం నుంచి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా నేదురుమల్లి జనార్ధన్‌రెడ్డి పనిచేశారని అన్నారు. కుప్పం నుంచి ప్రారంభమైన యువగళం పాదయాత్ర కోటకు చేరిందన్నారు. నా పాదయాత్రను అడ్డుకోవాలని సైకో జగన్ ఎన్ని ప్రయత్నాలు చేసినా ప్రజలు తిప్పికొట్టారన్నారు. పాదయాత్రకు వస్తున్న ప్రజాదరణ చూసి జగన్‌కు జ్వరం పట్టుకుందన్నారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా సాధించాలంటే 25 మంది ఎంపిలు తనకు రావాలని జగన్ కోరారని, 22 మంది ఎంపిలు, తొమ్మిది రాజ్యసభ్యులు ఉన్నా ప్రత్యేక హోదా సాధించలేకపోయారని విమర్శించారు. సొంత చిన్నాన్న వివేకానందరెడ్డిని హత్య చేయించారని ఆరోపించారు. లిక్కర్ స్కామ్‌లో మరో ఎంపి ఇరుక్కున్నారని విమర్శించారు. ఎన్నికల మేనిఫెస్టోను తుంగలో తొక్కారని చెప్పారు. అధికారంలోకి రాగానే మద్యపాన నిషేధం అమలు చేస్తామని చెప్పి నేడు అమలు చేయలేదన్నారు. అధికారంలోకి వస్తే వారంరోజుల్లో సిపిఎస్ రద్దు చేస్తామని, ఇప్పుడు జిపిఎస్ తీసుకురావడం ఏమిటని ప్రశ్నించారు. జగన్ చెప్పిన జాబ్ క్యాలెండర్ ఏమైందని ప్రశ్నించారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామన్నారు. భారతదేశంలోకెల్లా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే రైతుల ఆత్మహత్యలు ఎక్కువగా ఉన్నాయన్నారు. రైతుల మోటార్లకు మీటర్లు బిగించడానికి అధికారులు వస్తే మీటర్లను పగులగొట్టాలని రైతులకు పిలుపునిచ్చారు. టిడిపి అధికారంలోకి వస్తే అన్నదాతల కోసం ప్రతి సంవత్సరం రూ.20 వేలు పెట్టుబడి కింద అందజేస్తామని హామీ ఇచ్చారు. తల్లికి వందనం పేరుతో ఒక ఇంట్లో ఎంతమంది చదువుకుంటే అందరికీ రూ.15 వేలు వంతున అందజేస్తామని, దీపం పథకం కింద ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు అందజేస్తామన్నారు. ఆర్టీసీ ఛార్జీలు మూడుసార్లు వైసీపీ ప్రభుత్వం పెంచిందని విమర్శించారు. టిడిపి అధికారంలోకి రాగానే మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తామన్నారు. వ్యవసాయ శాఖ మంత్రి కోర్టులో దొంగతనం చేసి ఇరుక్కున్నారని ఆరోపించారు. జగన్ పులివెందుల నియోజకవర్గం నుంచి కాదు మంగళగిరికి వచ్చి పోటీ చేయాలని సవాల్ విసిరారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత గూడూరు నియోజకవర్గాన్ని నెల్లూరు జిల్లాలో కలపాలని లోకేష్‌కు విజ్ఞప్తి చేశారు. వంద కిలోమీటర్ల దూరంలోని ప్రజలకు జిల్లా కేంద్రమైన తిరుపతికి వెళ్లడం కష్టమని, నెల్లూరు సమీపంలోని ఉందని గుర్తు చేశారు. తెలుగుదేశం పార్టీలో అందరూ పేదలే అని, అధికారంలోకి రాగానే తమను గమనించాలని లోకేష్‌ను కోరారు. మాజీమంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి మాట్లాడుతూ ఎంఎల్‌సీ బాబు దళిత డ్రైవర్‌ను హత్య చేసి జైలు నుంచి వస్తే ఆ ఎంఎల్‌సికి పూలమాలలతో స్వాగతం పలికారని, ఇంత నీఛమైన పాలన జగన్‌మోహన్‌రెడ్డి చేస్తున్నారని విమర్శించారు. అనంతరం కేంద్ర మాజీమంత్రి పనబాక లక్ష్మి మాట్లాడుతూ చంద్రబాబునాయుడిని రానున్న ఎన్నికల్లో ప్రజలు ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం, మాజీ ఎమ్మెల్యే పరసా రత్నం, జడ్పీ మాజీ ఛైర్మన్ చెంచలబాబు యాదవ్,
పనబాక కృష్ణయ్య, తీగల సురేష్‌బాబు, మండల టిడిపి కన్వీనర్ సర్వోత్తమరెడ్డి, జలీల్ అహ్మాద్, కోట పట్టణ టిడిపి అధ్యక్షుడు షంషుద్దిన్ తదితరులు ఉన్నారు.

# దుర్గమ్మకు భక్తుల ఆషాఢం సారె

**ఇంద్రకీలాద్రి, జూన్ 28, ప్రభాతవార్త :** శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానంలో కొబ్బరికాయ కొట్టాలి అంటే ఇరవై రూపాయలు సమర్పించాల్సిందే. కాంట్రాక్టర్లు భక్తుల నుండి రూ.20 వసూలు చేస్తున్నారని ఆలయ ప్రతిష్టకు భంగం వాటిల్లే విధంగా పలు సామాజిక మాధ్యమాల్లో వచ్చిన మెసేజ్ మరియు వీడియో ప్రచారం అవాస్తవమని రూ.15 లు కొబ్బరికాయ కొని రూ.20 భక్తులు సమర్పించుకున్నట్లు భక్తులు ఎవరూ అంగీకరించలేదు. అలాగే ఆలయ సిసి టీవి కెమెరాలు పరిశీలించినా ఎటువంటి ఆధారాలు లేని ఆరోపణలని, ఇటువంటి అవాస్తవ విషయాలు ఎవరైనా ప్రచారం చేస్తే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకొంటామని ఆలయ ఈవో దర్భముళ్ల భ్రమరాంబ తెలిపారు.- నిత్యన్నదాన విరాళం : శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానంలో నిత్యము నిర్వహించే నిరతాన్నదాన పథకమునకు బాపట్ల చిట్టివారిపాలెంకు చెందిన దాసరి కృష్ణమూర్తి, అంకాలమ్మ'లు రూ.1,01,120/-లు విరాళమును ఆలయ ఈవో దర్భముళ్ల భ్రమరాంబకు అందచేశారు. దాతలకు స్వామి అమ్మవార్ల దర్శనానంతరం వేద పండితులు వేదాశీర్వచనం చేసి అమ్మవారి ప్రసాదము, శేషవస్త్రము అందచేశారు.- ఆషాడం సారె : శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానంలో అమ్మవారికి పవిత్ర సారె సమర్పించుటకు బుధవారం జి.జనర్ధనరావు భక్త



బృందం 75 మంది, ఎస్ సత్యనారాయణ ఉండవల్లి భక్త బృందం 70 మంది, సాయిలలితా భజన, గొల్లపూడి వారి బృందం 60 మంది, నీరెళ్ల పద్మజ బృందం 60 మంది, విజయవాడ పోలీస్ క్వార్టర్స్ భక్తబృందం 55 మంది, వివిధ ప్రాంతాలకు చెందిన భక్త బృందాలు మొత్తం 900 మందికి పైగా భక్తులు ఆషాడం ఆడపడచు అమ్మవారికి సారె సమర్పణకు రాగా, ఆలయాధికారులు వారిని స్వాగతించి, అమ్మవారి దర్శన ఏర్పాట్లు చేసి, 6వ అంతస్థులో అమ్మవారికి వేద పండితులు పూజలు నిర్వహించి, ఆశీర్వచనాలు అందచేయడం జరిగినది.
- శ్రీ దుర్గామల్లేశ్వరుల పౌర్ణిమ గిరి ప్రదక్షిణ ఆహ్వానం : శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రిపై కొలువైన శ్రీ గంగ సమేత దుర్గా మల్లేశ్వర స్వామివారలు ప్రతి పౌర్ణమికి లోక కళ్యాణార్థం నగర విహారానికి కొండదిగి వేద పండితుల మంత్రోచ్చారణలు, మంగళ వాయిధ్యముల నడుమ ప్రచార రథములో కొలువై వైదిక సిబ్బందిచే శాస్త్రోక్తముగా పూజలు నిర్వాహణ అనంతరం శ్రీ స్వామి అమ్మవార్లకు కొబ్బరికాయ కొట్టి, పూలు, పండ్లు సమర్పించి రథయాత్ర ప్రారంభమై శ్రీ కామధేను అమ్మవారి ఆలయము నుండి బయలుదేరిన గిరి ప్రదక్షిణ కుమ్మరిపాలెం సెంటర్, నాలుగు స్థంబాల సెంటర్, సితార కబేళా, పాల ఫ్యాక్టరీ, చిట్టినగర్, కొత్తపేట, నె ౹ వ ా బొ వ ు్మ సెంటర్, బ్రాహ్మణ వీధి మీదుగా మల్లి ఖార్జున మహా మండపమునకు చేరు కుంటుంది. గిరి ప్రదక్షిణకు
భక్తులు విరివిగా పాల్గొన వలసినదిగా ఆలయ ఈవో దర్భ ముళ్ల భ్రమరాంబ తెలిపారు.

# ఆగస్టు వరకు ప్రత్యేక రైళ్లు పొడిగింపు

**గుతకల్లు రైల్వే, జూన్ 28 ప్రభాతవార్త** ఒంద్ర రైల్వే మంత్రిత్వశాఖ ప్రస్తుతం నడుపుతున్న ప్రత్యేక రైలు సర్వీసులను ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని పలు రైళ్లను ఆగస్టు వరకు పొడిగించినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. ప్రతి గురువారం సుబేదార్ గంజ్ నుంచి సికింద్రాబాద్ బయల్దేరే నెంబర్ 04121 వీక్లీఎక్స్‌ప్రెస్ రైలును ఆగస్టు 31 వరకు పొడిగించారు. అలాగే ప్రతి శుక్రవారం సికింద్రాబాద్ నుంచి సుబేదార్ గంజ్‌కు బయల్దేరే నెంబర్04122 వీక్లీ ఎక్స్‌ప్రెస్‌ను, ప్రతి సోమ, బుధ, శుక్రవారాల్లో కాకినాడ టౌన్ నుంచి లింగంపల్లి వెళ్లే నెంబర్ 07445 ట్రై వీక్లీ ఎక్స్‌ప్రెస్‌ను ఆగస్టు 30 వరకు, ప్రతి మంగళ, గురు, శనివారాల్లో లింగంపల్లి నుంచి కాకినాడ టౌన్‌కు బయల్దేరే నెంబర్ 07446 ట్రై వీక్లీ ఎక్స్‌ప్రెస్‌ను ఆగస్టు 31 వరకు, ప్రతి సోమవారం కాచిగూడ నుంచి మధురైకు బయల్దేరే నెంబర్ 07191 వీక్లీఎక్స్‌ప్రెస్‌ను ఆగస్టు 28 వరకు, ప్రతి బుధవారం మధురై నుంచి కాచిగూడకు బయల్దేరే నెంబర్ 07192 వీక్లీ ఎక్ ్స ప్రెస్‌ను ఆగస్టు 30 వరకు, ప్రతి బుధవారం సికింద్రాబాద్ నుంచి రామనాథపురంకు వెళ్లే నెంబర్ 07695 వీక్లీ ఎక్స్‌ప్రెస్‌ను ఆగస్టు 30 వరకు, ప్రతి శుక్రవారం రామానాథపురం నుంచి సికింద్రాబాద్‌కు బయల్దేరే నెంబర్ 07696 వీక్లీ ఎక్స్‌ప్రెస్‌ను ఆగస్టు 25 వరకు ప్రతిశుక్రవారం నాందేడ్ నుంచి ఈరోడ్‌కు బయల్దేరే నెంబర్07189 వీక్లీ ఎక్ ్స ప్రెస్‌ను ఆగస్టు 25 వరకు, ప్రతి ఆదివారం ఈరోడ్ నుంచి నాందేడ్‌కు బయల్దేరే నెంబర్ 07190 వీక్లీ ఎక్స్‌ప్రెస్‌ను ఆగస్టు 27 వరకు పొడిగించారు. అలాగే ప్రతి శుక్రవారం కాచిగూడ నుంచి నాగర్ కోయిల్‌కు బయల్దేరే నెంబర్ 07435 వీక్లీ ఎక్స్‌ప్రెస్‌ను ఆగస్టు 25 వరకు, ప్రతి ఆదివారం నాగర్‌కోయిల్ నుంచి కాచిగూడకు బయల్దేరే నెంబర్ 07436 వీక్లీ ఎక్స్‌ప్రెస్‌కు ఆగస్టు 27 వరకు, ప్రతి సోమ, బుధవారాల్లో పాట్నా నుంచి సికింద్రాబాద్‌కు బయల్దేరే నెంబర్ 03253 బై వీక్లీ ఎక్స్‌ప్రెస్‌ను ఆగస్టు 30 వరకు ప్రతి బుధవారం హైదరాబాద్ నుంచి పాట్నాకు బయల్దేరే నెంబర్ 07255 వీక్లీ ఎక్స్‌ప్రెస్‌ను ఆగస్టు 30 వరకు, ప్రతి శుక్రవారం సికింద్రాబాద్ నుంచి పాట్నాకు బయల్దేరే నెంబర్07256 వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలును సెప్టెంబర్ ఒకటి వరకు, ప్రతి గురువారం దాణాపూర్ నుంచి సికింద్రాబాద్‌కు బయల్దేరే నెంబర్ 03225 వీక్లీ ఎక్స్‌ప్రెస్‌ను ఆగస్టు 10 వరకు, ప్రతి ఆదివారం సికింద్రాబాద్ నుంచి దాణాపూర్‌కు బయల్దేరే నెంబర్ 03226 వీక్లీ ఎక్స్‌ప్రెస్‌ను ఆగస్టు 13 వరకు, త్రపి శనివారం బరౌనీ నుంచి కోయంబత్తూరుకు బయల్దేరే నెంబర్ 03357 వీక్లీఎ క్ ్స ప్రెస్‌ను ఆగస్టు 13 వరకు, ప్రతి శనివారం బరౌనీ నుంచి కోయంబత్తూరు బయల్దేరే నెంబర్ 03357 వీక్లీ ఎక్స్‌ప్రెస్‌ను సెంబర్ 30 వరకు,కోయంబత్తూరు నుంచి బరౌనీకు బయల్దేరే వీక్లీ ఎక్స్‌ప్రెస్‌ను విజయవాడ, గూడూరు, జోలార్ పేటో, క్రిష్ణరాజాపురం) పొడిగించామన్నారు.

# కంటి పరీక్షల్లో ప్రభుత్వం రికార్డ్

## సరోజినిదేవి కంటి ఆసుపత్రిలో ఫ్యాకో మిషన్స్ ప్రారంభం, రాష్ట్ర వ్యాప్తంగా 12 యంత్రాలకు మొత్తం రూ.3 కోట్ల 46 లక్షలు:మంత్రి హరీష్‌రావు



బుధవారం సరోజినిదేవి కంటి ఆసుపత్రిలో ఫ్యాకో మిషన్‌లను ప్రారంభిస్తున్న మంత్రులు తన్నీరు హరీష్‌రావు, మహమూద్ అలీ

**హైదరాబాద్ (మెహిదీపట్నం), జూన్ 28, ప్రభాత వార్త :** కంటి పరీక్షల్లో ప్రభుత్వం ఆల్ టైం రికార్డు సృష్టించిందని ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు అన్నారు. కంటి సమస్యలతో బాధపడుతున్న పేదలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించాలన్న సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా 12 ఫ్యాకో మిషన్లలను ప్రభుత్వం ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. మెహిదీపట్నం సరోజినిదేవి కంటి ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన 2 ఫ్యాకో మిషన్ల ప్రారంభోత్సవానికి హోంమంత్రి మహమూద్ అలీతో కలిసి మంత్రి తన్నీరు హరీష్‌రావులు ముఖ్య అతిథులుగా హాజరై ఫ్యాకో మిషన్‌లను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి తన్నీరు హరీష్‌రావు మాట్లాడుతూ క్యాట్రాక్ట్ సర్జరీల నిర్వహణలో ఈ అత్యాధునిక ఫ్యాకో మిషన్‌లు ఎంతో సహాయం చేస్తాయన్నారు. ఆల్ట్రా సౌండ్ పరిజ్ఞానంతో పనిచేసే ఈ యంత్రాల ద్వారా సర్జరీలు సులభంగా, వేగంగా చేసేందుకు అవకాశం లభించడంతో పాటు సర్జరీ తరువాత రోగులు కూడా తొందరగా కోలుకుంటారని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 12 యంత్రాలను ఏర్పాటు చేశామని, వీటన్నింటిని ఒకేసారి ప్రారంభించుకోవడం సంతోషకరమన్నారు. సరోజినిదేవి కంటి ఆసుపత్రిలో 2 యంత్రాలతో పాటు మలక్‌పేట్ ఏరియా ఆసుపత్రి, మహబూబ్‌నగర్, వరంగల్, నిజామాబాద్, సంగారెడ్డి, ఆదిలాబాద్, కరీంనగర్, వికారాబాద్, నల్లగొండ, ఖమ్మం జిల్లాలో ఒక్కో యంత్రం అందుబాటులోకి తేవడం జరిగిందన్నారు. ఒక్కో మిషన్ విలువ రూ.28 లక్షల 85 వేల ఉంటుందని, మొత్తం 12 మిషన్‌లకు రూ.3 కోట్ల 46 లక్షలు ప్రభుత్వం ఖర్చు చేసిందన్నారు. వీటిని అందుబాటులోకి తేవడం ద్వారా రూ.30 నుండి 40 వేలు అయ్యే సర్జరీ పేదలకు ఉచితంగా అందనుందని తెలిపారు. 100 పని దినాల్లో కోటి 62 లక్షల మందికి కంటి పరీక్షలు చేయడంతో పాటు అందులో దృష్టి లోపం ఉన్న 40.59 లక్షల మందికి అద్దాలు పంపిణీ చేయడం, 22.51 లక్షల మందికి ఉచితంగా మందులు అందించడం గొప్ప కార్యక్రమన్నారు. ఇంత పెద్ద మొత్తంలో కంటి పరీక్షలు నిర్వహించి, కళ్లద్దాలు, మందులు, పంపిణీ చేసిన ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వానికి తప్ప ప్రపంచంలో మరే ప్రభుత్వానికి లేదన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ శ్వేతా మహంతి, నాంపల్లి ఎమ్మెల్యే జాఫర్ హుసేన్ మెరాజ్, సరోజినిదేవి కంటి ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్.వి. రాజలింగం, ఆర్ఎంఓ నజాఫీ బేగం, హెచ్ఓడి మోదీని డాక్టర్స్ బృందం, సిబ్బంది పాల్గొన్నారు.

# కాలువలు నిర్మించకుండా సాగునీరెలా ఇస్తారు?

## అభివృద్ధిపై బహిరంగ చర్చకు వచ్చే దమ్ము ప్రభుత్వానికి ఉందా: కరీంనగర్ మాజీ ఎంపి పొన్నం ప్రభాకర్‌గౌడ్

**హుస్నాబాద్,జూన్28,ప్రభాతవార్త:** అతి త్వరలోనే గౌరవెల్లి ప్రాజెక్టులో నీరు నింపి రైతులకు సాగునీరు అందిస్తామంటున్న ప్రభుత్వం అసలు కాలువలు నిర్మించకుండా సాగునీరు ఎలా అందిస్తోందో ఈ ప్రాంత రైతాంగానికి సమాధానం చెప్పాలని కరీంనగర్ మాజీ ఎంపి పొన్నం ప్రభాకర్‌గౌడ్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. బుధవారం హుస్నాబాద్ పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.ప్రత్యేక తెలంగాణ ఏర్పడ్డ తర్వాత హుస్నాబాద్‌కు మొదటి సారి ముఖ్యమంత్రి కేసీఆర్ వచ్చిన సందర్భంలో గౌరవెల్లి ప్రాజెక్టు వద్ద కుర్చీ వేసుకుని కూర్చొని గౌరవెల్లి,గండిపల్లి ప్రాజెక్టులను పూర్తి చేస్తామని హామీ ఇచ్చి పదేళ్ల గడుస్తున్నా పూర్తి చేయలేక పోయారని ఎద్దేవా చేశారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఏం చేసిందని ప్రశ్నించే ప్రభుత్వానికి కాంగ్రెస్ హయాంలో..బిఆర్ఎస్ హయాంలో జరిగిన అభివృద్ధిపై బహిరంగ చర్చకు వచ్చే దమ్ముందా అని సవా లు విసిరారు. ప్రస్తుత రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడిగా ఉన్న కరీంనగర్ మాజీ ఎంపి వినోద్ కుమార్ హుస్నాబాద్‌కు ఏం చేసారో చెప్పాలని ప్రశ్నించారు. తాను ఎంపిగా ఉన్నప్పుడు హుస్నాబాద్ నియోజకవర్గానికి ఏం చేశానో ప్రజలకు తెలుసన్నారు.తెలియని వారు వస్తే చేసిన అభివృద్ధిని చూపిస్తామన్నారు.ఇటీవల హుస్నాబాద్‌కు వచ్చిన మంత్రి కేటీఆర్ చత్తీస్‌ఘడ్‌లో జరిగిన అభివృద్ధి పై అక్కడికి వెళ్లి చూద్దామన్నారని దానికి తాము సిద్దంగా ఉన్నామన్నారు. వచ్చే ఐదు, ఆరు నెలల్లో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంకాయమని ధీమా వ్యక్తం చేశారు. అధికారంలోకి రాగానే గౌరవెల్లి ప్రాజెక్టు కాలువల నిర్మాణానికి కాలపరిమితి నిర్ణయించి పూర్తి చేస్తామన్నారు.ఈ సమావేశంలో టిపిసిసి మెంబర్ కేడం లింగమూర్తి,సింగిల్‌విండో చైర్మెన్ బొలిశెట్టి శివయ్య,ఆ పార్టీ కౌన్సిలర్లు, అక్కన్నపేట సర్పంచ్ ముత్యాల సంజీవరెడ్డితో పాటు ఆయా మండలాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.



బుధవారం మీడియా సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎంపి పొన్నం ప్రభాకర్‌గౌడ్

## కెసిఆర్‌ది పూటకో మాట రోజుకో వేషం

### వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల

**హైదరాబాద్, జూన్ 28 ప్రభాతవార్త:** జిత్తులమారి కెసిఆర్‌ది పూటకో మాట రోజుకో వేషం అని వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. ఈ మేరకు ఆమె ట్వీట్ చేశారు. కాంగ్రెస్, బిజెపితో దొర దోస్తానా అందితే జుట్టు, అందకపోతే కాళ్ల అన్నట్లు ఉందన్నారు. రెండుపార్టీలతో కలిసి నటించే దొరక సినిమాకు ఇచ్చే సర్టిఫికెట్ ఎ/బి అన్నారు. అసరానికి రంగు మార్చే ఊసరవెల్లి కెసిఆర్ అన్నారు. మీరు ప్రజల పక్షం అని చెప్పుకోవడానికి సిగ్గు ఉండాలే అన్నారు.రుణమాఫీ అంటూ 31లక్షలమందిని మోసం చేశారని, తొమ్మిది సంవత్సరాలలో 9000 మంది రైతులను మోసం చేశారన్నారు. వరి వేస్తేఉరి, దళితులకు మూడు ఎకరాలు, మైనార్టీలకు రిజర్వేషన్లు, గిరిజనులకు పోడు పట్టాలు, జనాలను పట్టి పీడించే బిఆర్ఎస్ దొంగల పక్షం అన్నారు. ఆత్మగౌరవం పేరు చెప్పి తన్ని తరిమేస్తారన్న చోటే రాజకీయం చేస్తే మీరు, తెలంగాణ ప్రజల పక్షం అంటే నమ్మేంత పిచ్చోలు ఎవరూ లేరు అన్నారు.



## గాంధీభవన్‌లో పివికి నివాళులు అర్పించిన కాంగ్రెస్ నేతలు

**హైదరాబాద్, జూన్ 28 ప్రభాతవార్త:** మాజీ ప్రధాని పీవీ నర్సింహారావు 102 జయంతి సందర్భంగా గాంధీభవన్‌లో నేతలు నివాళులు అర్పించారు. గాంధీభవన్‌లో పీవీ నర్సింహారావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీమంత్రి పొన్నాల లక్ష్మయ్య, టిపిసిసి వర్కింగ్ ప్రసిడెంట్‌లు మహేష్‌కుమార్‌గౌడ్, అంజన్‌కుమార్‌యాదవ్, సీనియర్‌నేతలు టి.కుమార్‌రావు, క్రాంతి, మెట్టు సాయికుమూర్, డిసిసి అధ్యక్షులు అనిల్‌కుమార్, వినోద్‌కుమార్ కల్వసుజాతలు పాల్గొని నివాళుల అర్పించారు.

# పివి ఘాట్‌ను కూల్చేస్తామని ఓవైసి అంటే ఎందుకు స్పందించలేదు

**హైదరాబాద్, జూన్ 28 ప్రభాతవార్త:**ముఖ్యమంత్రి కెసిఆర్ అంటేనే మోసానికి ప్రతీక అని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌కుమార్ అన్నారు. ప్రతి రోజు ఎవరిని మోసంచేద్దా? ఏ కులం ఓట్లు కొల్లగొడదామా అనే ఆలోచన తప్ప ప్రజలకు మంచి చేయాలనే తపన లేదన్నారు. గత ఎమ్మెల్సీ ఎన్నికల్లో బ్రాహ్మణ ఓట్లను చీల్చేందుకు పివి జపంచేసి కెసిఆర్ ఆఎన్నికల్లో గెలిచాక మళ్లీ పివి జయంతి, వర్ధంతి కార్యక్రమాలను హాజరుకావడం లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ పివిని అవమానిస్తే కెసిఆర్ మాత్రం ఇంకా పీవీని అవమానిస్తూనే ఉన్నాడని పేర్కొన్నారు. భారత మాజీ ప్రధాని, పివి నర్సింహారావు 102వ జయంతి సందర్భంగా నెక్లెస్ రోడ్డులోని పివి ఘాట్‌లో బండి సంజయ్ కుమార్ ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా తమిళనాడు సహాయ ఇంచార్జ్ పొంగులేటి సుధాకర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ డా.రాంచందర్‌రావు, మాజీ ఎమ్మెల్సీ చింతలరాంచంద్రారెడ్డి, పార్టీ కోశాధికారి శాంతికుమారి, రాష్ట్ర అధికార ప్రతినిధులు ఎన్‌వి సుభాష్, మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షులు గీతామూర్తితో కలిసి మీడితో మాట్లాడారు. పివి నర్సింహారావు గొప్ప వ్యక్తి, బహుభాషా కోవిదుడు, దక్షిణ భారతదేశం నుంచి తొలి ప్రధాని అన్నారు. ఆయన జీవితాంతం సంస్కారవంతంగా జీవిస్తూ ఆదర్శంగా నిలిచారన్నారు. ఆయన తెలంగాణ బిడ్డ కావడం మనందరికి గర్వకారణం అన్నారు. దేశమంతా పివి జయంతిని నిర్వహిస్తూ ఆయనను స్మరించుకుంటుంటే కాంగ్రెస్ పట్టించుకోవడం లేదన్నారు. ఆయన మరణించిన సమయంలో దహన సంస్కారాలు సరిగా నిర్వహించకుండా అవమాన పరిచిందన్నారు. గతంలో ఎమ్మెల్సీ ఎన్నికల సమయంలో బ్రాహ్మణుల ఓట్లను చీల్చేందుకు జయంతి, వర్ధంతి కార్యక్రమాలు నిర్వహించారన్నారు. బ్రహ్మణ సమాజం కెసిఆర్ రాజకీయాలను గుర్తుంచుకోవాలన్నారు. జిహెచ్‌ఎంసి ఎన్నికల సమయంలో పివిఘాట్‌ను కూల్చేస్తామని ఓవైసి హెచ్చరించినా కనీసం స్పందించకపోవడం సిగ్గుచేటు అన్నారు. ఆ వ్యాఖ్యలు విన్నవాడు, చూసినవాడు, ఖండించనోడు లౌకికవాది అట. ఖండించిన వాళ్ల మాత్రం మత తత్వవాదులంటా అన్నారు. పివి, ఎన్‌టిఆర్ ఘాట్‌లపై చేయి వేస్తే ఖబర్దార్ అని స్పందిస్తూ దానిని ఓటు బ్యాంకు రాజకీయాలతో ముడిపెట్టడం సిగ్గు చేటు అన్నారు. పివికి భారతరత్న సంగతి కాదు, ముందు పివి ఘాట్‌కు వెళ్లి నివాళులు అర్పించాలన్నారు.

**మేం స్పందిస్తే మతతత్వ వాదులు అంటారా?**

**కాంగ్రెస్ పివిని అవమానిస్తే, కెసిఆర్ ఇంకా అమానిస్తూనే ఉన్నారు**

**బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌కుమార్**

**నెక్లెస్ రోడ్డులో పివి నర్సింహారావుకు నివాళులు అర్పించిన బండి**





బుధవారం నెక్లెస్‌రోడ్డులోని పివిజ్ఞానభూమి వద్ద నివాళి అర్పిస్తున్న మంత్రి తలసాని

## తెలంగాణలో, కేంద్రంలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే

### టిపిసిసి అధికార ప్రతినిధి కల్వ సుజాత

**హైదరాబాద్, జూన్ 28 ప్రభాతవార్త:** రాబోయే ఎన్నికలలో తెలంగాణతో పాటు, కేంద్రంలో కాంగ్రెస్ విజయాన్ని ఎవరూ ఆపలేరని టిపిసిసి అధికార ప్రతినిధి కల్వ సుజాత అన్నారు. బుధవారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. మోడి, కెసిఆర్‌లు ఒక్కటేనని, దేశంలో, తెలంగాణలో కాంగ్రెస్ బలపడుతున్న సమయంలో కలిసి దష్టపన్నాగం చేస్తున్నారన్నారు. పాట్నాలో బిజిపేతర పక్షాలన్ని ఒక్కటై దేశంలో బిజెపికి వ్యతిరేకంగా పోరాటం చేస్తున్న తరుణలో బిఆర్ఎస్ ఆ కూటమిని దెబ్బతీసేందుకు కెటిఆర్ ఢిల్లీలో రాజకీయాలు చేశారన్నారు. మధ్యప్రదేశ్‌లో పిఎంమోడి కెసిఆర్ గురించి మాట్లాడారు. బిఆర్ ఎస్‌కు ఓటేస్తే కెసిఆర్ బిడ్డ కవిత ఒక్కతే బాగుపడుతుందన్నారు.బిజెపికి ఓటేస్తే మీ కుటుంబమంతా బాగుపడుతుందని మోడిఅన్నారు. మధ్యప్రదేశ్‌లో కెసిఆర్, బిఆర్ఎస్ ఎక్కడ ఉందన్నారు. అక్కడ కెసిఆర్ ప్రస్తావన ఎందుకున్నారు. కర్ణాటకలో కాంగ్రెస్ ఘన విజయం సాధించిన తరువాత తెలంగాణలో కాంగ్రెస్ పట్ల ప్రజల్లో నమ్మకం పెరిగింది. దాంతో బిజెపి, బిఆర్ఎస్‌లు దొంగనాటకాలకు తెరలేపాయన్నారు.

## సిఎం కెసిఆర్ ప్రజలను తప్పదోవ పట్టిస్తున్నారు

### టిపిసిసి ఉపాధ్యక్షుడు చామల కిరణ్‌కుమార్‌రెడ్డి

**హైదరాబాద్, జూన్ 28 ప్రభాతవార్త:** తెలంగాణ ముఖ్యమంత్రి కె.చంద్రశేఖరరావు ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని టిపిసిసి ఉపాధ్యక్షులు చామల కిరణ్ కుమార్‌రెడ్డి మండిపడ్డారు. బుధవారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. తెలంగాణ మోడల్ అంటూ హైదరాబాద్ అభివృద్ధిని తమ ఖాతాలో వేసుకునే ప్రయత్నం చేస్తున్నారన్నారు. డబుల్ బెడ్ రూం ఇళ్లు ఎంత మందికి ఇచ్చారో మంత్రి కెటిఆర్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కెసిఆర్, బిఆర్ఎస్ పార్టీ పేరుతో తెలంగాణ ప్రజల సొమ్మును దుర్వినియోగం చేస్తున్నారన్నారు. తొమ్మిది సంవత్సరాల పాలనలో మిగులు రాష్ట్రంగా ఉన్న తెలంగాణను అప్పుల రాష్ట్రంగా మార్చారన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్‌ను ప్రజలు ఇంటికి పంపడం ఖాయమన్నారు. తెలంగాణ అభివృద్ధి అంతా పైన పటారం లోన లొటారంగా మారిందన్నారు. టిపిసిసి అధికార ప్రతినిధి సామ రాంమోహన్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రజలు బిఆర్ఎస్‌ను నమ్మే పరిస్థితి లేదన్నారు. దేశంలో అన్ని రాష్ట్రాల విద్యపై 14.8శాతం ఖర్చు చేస్తుంటే తెలంగాణ ప్రజలు ఏడు శాతం మాత్రమే ఖర్చు చేస్తుందన్నారు. తెలంగాణలో విద్యా, వైద్యం భారంగా మారిందన్నారు. కాంగ్రెస్ పార్టీ 2004లో అధికారంలోకి వచ్చిన తరువాత ఇచ్చిన మాట ప్రకారం ఒక్క సంతకంతో రైతు రుణమాఫీ చేసిందన్నారు. తెలంగాణ ప్రజలకు ఐదు లక్షల కోట్ల అప్పును బిఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిందన్నారు. నీళ్ల నుంచి అమర వీరుల స్థూపం వరకు తెలంగాణ అవినీతిమయంగా మారిందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాటకు కట్టుబడి ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరస్తుందన్నారు. ఈ సమావేశంలో శ్రీరంగం సత్యం, అవేలి దామోదర్‌లు పాల్గొన్నారు.

# స్టాండింగ్ కమిటీలో 18 అంశాలకు ఆమోదం

**హైదరాబాద్, జూన్ 28 ప్రభాతవార్త:** జిహెచ్‌ఎంసి స్టాండింగ్ కమిటీ సమావేశంలో 18 అంశాలకు సభ్యులు ఆమోదం తెలిపారు. బుధవారం మేయర్ గద్వాల విజయలక్ష్మి అధ్యక్షతన జరిగిన సమావేశంలో 18 అంశాను ఆమోదించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ బక్రీద్ పర్వదినం సందర్భంగా ముస్లిం సోదరులు భక్తి శ్రద్దలతో జరుపుకోవాలని సూచించారు. నగరంలో రహదారులు, మజీదులను శుభ్రం చేయాలని, రహదారులపై పేరుకుపోయి చెత్తను తొలగించేందుకు అన్ని చర్యలు చేపట్టాలన్నారు. కొత్తగా ఏర్పాటైన వార్డు కార్యాలయాల అధికారులు పబ్లిక్ గ్రీవెన్స్‌ను స్వీకరించి నిర్ణీత కాలంలో పరిష్కరించేలా జోనల్ కమిషనర్లు పర్యవేక్షించాలన్నారు. వార్డు కార్యాలయాలపై స్థానిక కార్పోరేటర్లకు అవగాహన కల్పించాలన్నారు. ఈ సమావేశంలో కమిషనర్ లోకేష్‌కుమార్, ఈవిడిఎం డైరక్ట్ ప్రకాష్‌రెడ్డి, అదనపు కమిషనర్లు సరోజ, విజయలక్ష్మి, జయరాజ్‌కెనడీ, సిసిసి దేవేందర్‌రెడ్డి, జోనల్ కమిషనర్ పంకజ, శ్రీనివాస్‌రెడ్డి, మమత, సామ్రాట్ అశోక్, శంకరయ్యలు పాల్గొన్నారు. స్థాయి సంఘం సభ్యులు శాంతి సాయిజెన్ శేఖర్, సయద్స్ సోహెల్ ఖాద్రీ, సమీనా బేగం, అబ్దుల్ వాహెబ్, మహ్మద్ అబ్దుల్ ముక్తర్, మహ్మమ్మద్ రషీద్, ఫరాజుద్దిన్, సునీత, మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు. - సనత్‌నగర్ సర్కిల్ దాసారం బస్తీ వార్డు నెంబరు 100లో రూ.600లక్షల వ్యయంతో మల్టీపర్‌పస్ ఫంక్షన్‌హాల్ నిర్మాణానికి తేది 30.05.22. 20.09.200 జరిగిన స్టాండిగ్ కమిటీలో తీర్మానం చేసిన నేపథ్యంలో అక్కడి నుంచి పాన్ బజాన్ బేగంపేట్ సర్కిల్ వార్డు నెంబరు 148 రాంగోపాల్ పేటలో గల జిహెచ్‌ఎంసికి చెందిన ఓపెన్ ప్లేస్‌లో స్థలం మార్పు చేసి 450 గజాలలో రూ.490లక్షల రివైజ్డ్ అంచనా వ్యయంతో నిర్మాణం చేపట్టేందుకు కమిటీ ఆమోదం. వీటితో పాటు పలు ప్రాంతాలలో రహదారుల విస్తరణ, ఆస్తుల సేకరణకు సభ్యులు ఆమోద ముద్ర వేశారు.



సమావేశంలో మాట్లాడుతున్న సినీ నటి మంచు లక్ష్మి

## జోగులాంబ గద్వాలలో 'టీచ్ ఫర్ చేంజ్'

### 30పాఠశాలలను దత్తత తీసుకున్న సినీ నటి మంచు లక్ష్మి

**మహబూబ్‌నగర్ బ్యూరో, జూన్28, ప్రభాతవార్తః** ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా రాణించాలని, ఇంగ్లీష్‌లోనూ సులభంగా మాట్లాడాలని అందుకు తమ వంతుగా పూర్తి సహకారం అందిస్తామని సినీ నటి మంచులక్ష్మి అన్నారు. జోగుళాంబగద్వాల జిల్లాను బుధవారం ఆమె సం దర్శించారు.ఈ మేరకు నూతనకలెక్టరేట్‌లో కలెక్టర్ వల్లూరుక్రాంతితో సమావేశ మయ్యారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 'టీచ్ ఫర్‌చేంజ్ ' అనే తమ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో గద్వాల జిల్లాలో 30 పాఠశాలలను ఇందులో భాగంగా ఎంపిక చేసినట్లు తెలిపారు. ఈమేరకు కలెక్టర్ సమక్షంలో అగ్రిమెంట్‌పై సంతకం చేశారు. ఎంపిక చేసిన పాఠశాలల్లో 1వ తరగతి నుంచి 5వ తరగతి వరకు విద్యార్థులకు ఆంగ్ల బోధన ఉంటుందని,పాఠశాలలకు టీవీ,వాల్ పెయింటింగ్, కార్పెట్స్,బోధనా సామగ్రి అందజేస్తామన్నారు.ఇప్పటికే తాము యాదాద్రి భువనగిరి జిల్లాలో నిర్వహించిన కార్యక్రమాలు మంచి ఫలితాలు ఇచ్చాయన్నారు. కార్యక్ర మంలో డీఈవో సిరాజుద్దీన్, అదనపు కలెక్టర్ అపూర్వచౌహాన్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# అన్నిరంగాల్లో రాణిస్తున్న మహిళలు

## మహిళా కమిషన్ చైర్‌పర్సన్ వాకాటి సునీతా లక్ష్మారెడ్డి

**హైదరాబాద్ (నాంపల్లి), జూన్ 28 ప్రభాతవార్త :** ఆడపిల్లకు చదువెందుకు అనే దగ్గర నుండి చదివేందుకే అమ్మాయిలు అనే పరిస్థితి వచ్చిందని తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ వాకాటి సునీతా లక్ష్మారెడ్డి అన్నారు. భారతదేశ 75ఏళ్ల ఆజాదికా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ ఆధ్వర్యంలో బుధవారం నాంపల్లి పబ్లిక్ గార్డెన్స్ వద్దనున్న పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలోని డా. నందమూరి తారక రామారావు కళా మందిరంలో మహిళల హక్కులు, సాధికారతపై ఉద్యోగ ఉపాధికల్పనతోనే మహిళా సాధికారిత అంశంపై జరిగిన అవగాహన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆమె మాట్లాడుతూ ఆకాశంలో సగభాగమైన మహిళలు, బాలికలు సంపూర్ణ విద్యావంతులు కాకపోతే ఆ సమాజం అభివృద్ధి ఆగిపోతుందని స్పష్టంచేశారు. లింగ వివక్షతలేని సమాజ నిర్మాణ బాధ్యత ప్రతీ ఒక్కరిపైనా ఉందన్నారు. విద్యార్థినులకు పోటీపరీక్షల్లో శిక్షణ, కంప్యూటర్, డాటాసైన్స్, జావా తదితర అంశాల్లో తర్ఫీదు, ప్రత్యేకంగా కరెంట్ అఫైర్స్, న్యూమరికల్, మెంటల్ ఎబిలిటీ, స్పోకెన్ ఇంగ్లీష్ తరగతులు, మాక్ ఇంటర్వ్యూలు, క్విజ్‌పోటీలో నిర్వహిస్తూ వారిని మెరికలుగా తీర్చిదిద్దుతున్నారని సునీతాలక్ష్మారెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా కమిషన్ సభ్యులు కె. ఈశ్వరిబాయ్, కటారి రేవతిరావు, డైరెక్టర్ శారద, కార్యదర్శి కృష్ణకుమారి, డిఆర్డివో స్వర్ణలత, హైకోర్టు అడ్వకేట్ మంజుష, కృష్ణవేణిపాల్గొన్నారు.



బుధవారం అవగాహన సభలో ప్రసంగిస్తున్న సునీతా లక్ష్మారెడ్డి, ఈశ్వరిబాయ్, రేవతిరావు, శారద, కృష్ణకుమారి, స్వర్ణలత తదితర అతిథులు



పాలశీతలీకరణ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న సోమభరత్ కుమార్, కలెక్టర్ రవినాయక్

## పాడి పరిశ్రమ ద్వారా నిరంతరాదాయం..

### రాష్ట్ర పాడి పరిశ్రమాభివృద్ధి సమాఖ్య చైర్మన్ సోమభరత్ కుమార్

**మహబూబ్‌నగర్ బ్యూరో, జూన్28, ప్రభాతవార్త:**మహారాష్ట్రలోని ఒక్కో గ్రామంలో సుమారు 10వేల లీటర్ల పాలను ప్రతి రైతు విక్రయిస్తున్నారని, పాడి వల్ల రైతులకు నిరంతర ఆదాయం వస్తుందని రాష్ట్ర పాడి పరిశ్రమాభివృద్ధి సమాఖ్య చైర్మన్ సోమభరత్ కుమార్ అన్నారు. బుధవారం మహబూబ్‌నగర్ జిల్లా గండీడ్ మండల కేంద్రంలో విజయ డెయిరీ ఎండీ అదేర్ సిన్హా, కలెక్టర్ జి రవినాయక్, జెడ్పీ చైర్ పర్సన్ స్వర్ణసుధాకర్‌రెడ్డి, పరిగి ఎమ్మెల్యే కొప్పుల మహేశ్వర్‌రెడ్డితో కలిసి రూ.2.80కోట్ల రూర్బన్ నిధులతో నిర్మించిన విజయ డెయిరీ పాల శీతలీకరణ కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించిందని, వ్యవసాయానికి అదనంగా పాడి పరిశ్రమ వస్తే బాగుంటుందన్నారు. గండీడ్ మండలంలో 1000 మంది రైతులకు ముద్ర రుణాలిచ్చేందుకు కృషి చేస్తామన్నారు.

# జులై 4న నగరానికి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము రాక

## హకీంపేట్ ఎయిర్‌పోర్టు పరిధిలో ఏర్పాట్లపై సమీక్షించిన మేడ్చల్ జిల్లా కలెక్టర్ అమోయ్‌కుమార్

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి జూన్ 28, ప్రభాతవార్త:** జులై 4వ తేదీన భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము హైదరాబాద్ పర్యటన నిమిత్తం మేడ్చల్ జిల్లా పరిధిలోని హకీంపేట్ ఎయిర్‌పోర్టుకు ప్రత్యేక విమానంలో విచ్చేస్తున్నందున జిల్లా అధికార యంత్రాంగం పకడ్బంధీగ అన్ని ఏర్పాట్లు చేయాలని మేడ్చల్ జిల్లా కలెక్టర్ అమోయ్‌కుమార్ ఆదేశించారు. బుధవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ నర్సింహ్మారెడ్డితో పాటు జిల్లా అధికారులతో భారత రాష్ట్రపతి రాక సందర్భంగ హకీంపేట్ ఎయిర్‌పోర్టు పరిధిలో ఏర్పాట్ల నిమిత్తం జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగ జిల్లా కలెక్టర్ అమోయ్‌కుమార్ మాట్లాడుతూ భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము హైదరాబాద్‌కు హకీంపేట్ విమానశ్రయానికి జులై 4న ప్రత్యేక విమానంలో విచ్చేస్తున్నందున దీనికి సంబంధించి హకీంపేట్ ఎయిర్‌పోర్టు పరిధిలో ఆయా శాఖల అధికారులు అప్రమత్తంగ ఉండి అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. ముందస్తుగానే చేపట్టాల్సిన పనులు ప్రణాళిక బద్దంగ అన్ని కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. రాష్ట్రపతి పర్యటన నేపథ్యంలో రోడ్ల మరమ్మతు పనులు, బారికేడింగ్ చేపట్టాలని ఆర్అండ్‌బి ఇఇ శ్రీనివాస్‌మూర్తిని కలెక్టర్ ఆదేశించారు. పటిష్టంగ పోలీస్ బందోబస్తును సంబంధిత పోలీస్ అధికారులకు ఆయన సూచించారు. రాష్ట్రపతి వచ్చినప్పటి నుంచి తిరిగి వెళ్లే వరకు హకీంపేట్ ఎయిర్‌పోర్టులో అన్ని రకాల ఏర్పాట్లు జాగ్రత్తగా నిర్వహించాలన్నారు. అధికారులు ఏర్పాట్ల విషయంలో భాధ్యతాయుతంగ వ్యవరించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ నర్సింహ్మారెడ్డి, డిఆర్ఓ లింగ్యానాయక్, ఆర్అండ్‌బి ఈఈ శ్రీనివాస్‌మూర్తి, డిఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ శ్రీనివాస్, కీసర ఆర్డీఓ రవి, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



బుధవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో రాష్ట్రపతి రాక సందర్భంగ ఏర్పాట్లపై అధికారుల సమీక్ష నిర్వహిస్తున్న కలెక్టర్ అమోయ్‌కుమార్, పాల్గొన్న అదనపు కలెక్టర్ నర్సింహ్మారెడ్డి

## ధరణిలో లొసుగులున్నాయి అందుకే సమాధానాలు ఇవ్వడం లేదు

### రూ.40వేల కోట్ల ప్రభుత్వం సొమ్ము బినామీల చేతుల్లోకి

### కిసాన్ కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు కోదండరెడ్డి

**హైదరాబాద్, జూన్ 28 ప్రభాతవార్త:** అవినీతి, దళారి వ్యవస్థని తీసేయడానికి ధరణి తెచ్చామని సిఎం కెసిఆర్ చెప్పారని కానీ ధరణిలో లోపాలపై ఆధారాలతో సిఎంకి వివరించినా పట్టించుకోవడం లేదని కిసాన్ కాంగ్రెస్ జాతీయ ఉపాధ్యక్షుడు కోదండరెడ్డి అన్నారు. బుధవారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ధరణికి సంబంధించి తాము అడిగే ప్రశ్నకు సమాధానం చెప్పాలన్నారు. అమరవీరుల స్థూపం వద్ద తేది, సమయం, పెట్టాలని, తెలంగాణ కోసం పోరాడిన పెద్దలు ఉన్నారు కాంగ్రెస్ నుంచి మేము వస్తామన్నారు. మంత్రి కెటిఆర్ అడిగిన దానికి సమధానాలు చెప్పాలన్నారు. ధరణిలో లోపాలపై ఆధారాలతో సహా సిఎం ముందుంచామన్నారు. ధరణిపై సిఎస్ సోమేష్‌కుమార్‌కు కాంగ్రెస్ నేతలతంతా మూడు పేజీల నోట్ ఇచ్చామన్నారు. అయితే దీనిపై సమాధానం ఇవ్వడం లేదని, ధరణిలో లోపాలు ఉన్నాయని అందుకే సమాధానం ఇవ్వడం లేదన్నారు. ఒక్క రంగారెడ్డి జిల్లాలోనే వేల కోట్ల అవినీతి జరిగిందన్నారు. రికార్డులు తారుమారు చేశారన్నారు. రూ.40కోట్ల ప్రభుత్వం సొమ్ము బినామీలకు వెళ్లిందన్నారు. దేవాలయానికి 1022 ఎకరాల భూమిని ఒక పెద్దాయని ఇస్తే దాన్ని ఫార్మకి ఇచ్చారన్నారు. కాంగ్రెస్ హయాంలో పేదలకు 24లక్షల ఎకరాల అసైన్డ్ భూములను పంచిందన్నారు. ముఖ్యమంత్రి నియోజకవర్గంలో 1500 ఎకరాల అసైన్డ్ భూమి చట్ట విరుద్దంగా 600 ఎకరాలు అమూల్ కంపెనీకి గంగుల కమలాకర్ 50 ఎకారాలు ఇచ్చారన్నారు. ఓఆర్ఆర్ లీజు విషయంలో అభియోగం వచ్చినప్పుడు మంత్రి సమాధానం ఇవ్వాలని, అధికారం ఎలా ఇస్తారన్నారు. అరవింద్‌కుమార్ అవినీతి అధికారి, మాట్లాడితే వివరాలు ఇవ్వకుండా కేసు వేస్తామనడం ఏమిటన్నారు. ఈ సమావేశంలో అధికార ప్రతినిధులు శ్రీరంగం సత్యం, కృష్ణ తేజ, కల్వసుజాత, వచన్, దామోదర్ అవేలిలు పాల్గొన్నారు.

పశ్చిమగోదావరి,ఏలూరు
వార్త

# ముఖ్యమంత్రి జగన్ కు అక్షరాలురావు

## -భీమవరంలో జనసేన జెండా ఎగరాలి -పోరాటం తో మార్పు వస్తుంది..
## -ధైర్యం ఉన్నవాళ్లే రాజకీయాల్లో ఉండాలి -జనసేన అధినేత పవన్ కళ్యాణ్

భీమవరం, జూన్ 28 ప్రభాతవార్త : అక్షరాలు పలకడం రాని ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డికి వారాహికి, వరాహికి తేడా తెలియని స్థితిలో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ విమర్శించారు. పశ్చిమగోదావరి జిల్లా భీమవరంలో పవన్ కళ్యాణ్ స్థానిక నాయకులతో మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం పై విమర్శలు చేశారు. పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ ఒక నియంతల పాలన సాగిస్తున్నారన్నారు. ఈనెల 30న వారాహి విజయ యాత్ర సభకు అందరి సంపూర్ణ సహకారం కావాలని కోరారు. గత ఎన్నికల సమయంలో నిర్మలాదేవి ఫంక్షన్ హాల్ వారు తనకు పూర్తి సహాయ సహకారాలు అందించారని, ఈసారి భీమవరంలో జనసేన జెండా ఖచ్చితంగా ఎగరాలన్నారు. అమ్మ ఒడి పథకంలో ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి మాట్లాడిన విధానం చాలా దారుణంగా ఉందన్నారు. ధైర్యం ఉన్నవాళ్లే రాజకీయాల్లో ఉండాలన్నారు. మనం భయపడే కొద్ది భయపెట్టేవారు అధికమవుతున్నారన్నారు. ఎమ్మెల్యేల గుత్తాధిపత్యం సరికాదు అన్నారు. కస్తూరిబా గాంధీ కళాశాల పేరు మార్పుపై ఆయన స్పందించారు. ఈ కళాశాల పేరు మార్చడం సరికాదన్నారు. మహానుభావులు పెట్టిన కళాశాలను పేర్లు మార్చేయడం సరికాదు అన్నారు. సొంత డబ్బులు ఖర్చు పెట్టుకుని, కళాశాలను ఏర్పాటు చేసుకొని దానికి తన తండ్రులు, తాతల పేర్లు పెట్టుకోవాలని భీమవరం ఎమ్మెల్యే ను ఉద్దేశించి మాట్లాడారు.ప్రజలు సేవ చేయడానికి వచ్చిన ఎమ్మెల్యేలలో కొందరు గుప్తాధిపత్యంతో ప్రజలపై ఆధిపత్యాన్ని చలాయిస్తున్నారన్నారు. ఉభయగోదావరి జిల్లాల్లో వైసీపీ జెండా



ఎగరకూడదని అన్నారు. ఇందుకు గల కారణాలను ఈ నెల 30న నిర్వహించే బహిరంగ సభలో వెల్లడిస్తానన్నారు.

# రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి



అత్తిలి -ప్రభాత వార్త : మంచిలి ఆసుపత్రి నుండి కోరుకొల్లు వెళుతున్న మోటారు మోపెడ్ ను ఆర్టీసీ బస్ ఢీకొన్న ప్రమాదంలో కోరుకొల్లు కు చెందిన పాత్రపల్లి వరలక్ష్మి (60) అని మహిళ మృతి చెందింది .కోరుకొల్లు నుండి దంతాలు చూపించుకొనేందుకు భర్త సత్యనారాయణ తోకలసి మోపెడ్ పై మంచిలి వచ్చి చికిత్స పొందిన అనంతరం మంచిలి డంపింగ్ యార్డ్ వద్ద భీమవరం నుండి తణుకు వస్తున్న ఆర్టీసీ బస్సు కు మోపెడ్ హ్యాండిల్ తగలటంతో పడిపోయారు . ఈ ప్రమాదంలో వరలక్ష్మి తలపైనుండి ఆర్టీసీ చక్రము వెళ్ళటం తో అక్కడికక్కడే మృతి చెందింది . భర్త సత్యనారాయణ మోకాళ్లపై గాయాలు కావటంతో తణుకు ప్రభుత్వాసుపత్రికి తరలించారు . అత్తిలి ఏఎస్ ఐ ఎన్ . వెంకట్రావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు .

## గోవా నుండి మద్యం తరలిస్తున్న
# ముగ్గురు మహిళలు అరెస్టు




కైకలూరు జూన్ 28 (ప్రభాతవార్త) అక్రమంగా గోవా రాష్ట్రం నుండి మద్యం తరలిస్తున్న ముగ్గురు మహిళలను కైకలూరు టౌన్ సిఐ ఆకుల రఘు తన సిబ్బందితో కలిసి బుధవారం అరెస్టు చేసి మీడియా ముందు హాజరు పరిచారు.పోలీసులు తెలిపిన వివరాల మేరకు ఏలూరు జిల్లా ఎస్పీ మేరీ ప్రశాంతి,డిఎస్పీ ఈ. శ్రీనివాసులు ఆదేశాలపై కైకలూరు పరిసరప్రాంతాలలో అక్రమ మద్యం రవాణా మరియు అమ్మకాలపై కైకలూరు టౌన్ సిఐ ఆకుల రఘు నిఘా పెట్టగా బుధవారం ఉదయం 6గంటలకు కైకలూరు రైల్వే స్టేషన్ సమీపంలో ముంబై నుండి వచ్చిన ఎల్టిటి ట్రైన్ దిగిన 1.కట్టా కోకిల , 2 కొలిపల్లి మరియమ్మ,3 గోదావరి భవాని అను ముగ్గురు మహళలను కైకలూర్ ఎస్ఐ జ్యోతిబస్ మధ్యవర్తుల సమక్షం లో విచారించగా ముద్దాయిలది చీరాల మండలం బాపట్ల జిల్లా గతంలో నాటుసారా అమ్మేవారని, ఈ మధ్య గోవా వెళ్లినప్పుడు అక్కడ మద్యం రేట్ తగ్గువగా వుందని అక్కడ నుండి మన రాష్టానికి మద్యం తీసుకువచ్చి అమ్ముకుంటే ఎక్కువ డబ్బులు సంపాదించవచ్చని వీరు ట్రైన్ లో గోవా వెళ్ళి అక్కడ రైల్వే స్టేషన్ సమీపంలోని షాప్ లలో మద్యం బాటిల్స్ కొనుగోలు చేసి బ్యాగ్ లలో లగేజ్ లాగా ఎవరకి అనుమానం రాకుండా ట్రైన్ ద్వారా వారి గ్రామములకు చేరవేసి అక్కడ విడివిడి గా అధిక ధరలకు అమ్ముతున్నారని విచారణలో తేలిందన్నారు.వీరు ట్రైన్ లో గోవా నుండి అక్రమ మద్యం తో వచ్చేటప్పుడు రద్దీగా ఉండే స్టేషన్ ల లో ట్రైన్ దిగకుండా, చిన్న స్టేషన్ ల లో ట్రైన్ దిగి అక్కడ నుండి వారి గ్రామాలకు చేరుకునేవారని చెప్పడంతో ముద్దాయిలను కైకలూరు ఎస్ఐ అరెస్టు చేసి వారి వద్ద నుండి 24 బ్యాగ్ లలో మద్యం మొత్తం 2949 మద్యం సీసాలను స్వాదీన పర్చుకోగా వాటి విలువ గోవా లో రూ. 1,35,600లు వుండగా వీటిని ఆంధ్ర ప్రదేశ్ లో రూ. 4,54,400 వరకు అమ్ముతున్నట్లు అంచనా వేశారు.ఈ సంధర్భంగా సిఐ రఘు మాట్లాడుతూ కైకలూరు పట్టణంలో అక్రమ మద్యం రవాణా చేసినా,అమ్మినా సహించేది లేదని వారిపై కఠిన చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు. అదేవిధంగా ఈ కేసులో ప్రతిభ కనబరిచిన ఏఎస్ఐ పి. పాండురంగరావు , హెచ్ సి బోడి పెద్దిరాజు, కే. రవి కుమార్ పిసి 1056, కె. మల్లేశ్వరరావు, డి. నాగ భూషణం,పి. రాంబాబులను జిల్లా ఎస్పీ అభినందించినట్లు తెలిపారు.

## ఎస్సీ, ఎస్టీ నిర్వాసితులకు ఉచిత విద్యుత్ అమలు చేయాలి



**జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త :** పోలవరం నిర్వాసిత కాలనీల్లో ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు 200 యూనిట్లు ఉచిత విద్యుత్ అమలుచేయాలని కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆంద్రు మాల్యాద్రి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక ప్రజాసంఘాల కార్యాలయంలో విలేఖర్ల సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాల్యాద్రి మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టు నిర్వాసిత కాలనీల్లో ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు పూర్తి స్థాయిలో ఉచిత విద్యుత్ పథకాన్ని అమలుచేయకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని విమర్శించారు. విద్యుత్ అధికారులు కుల ధృవీకరణ పత్రాలు అందలేదనే సాకుతో నిర్వాసిత కాలనీ లబ్ధిదారులకు అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు. ఎస్సీ, ఎస్టీ నిర్వాసితుల ఆధారాలు పూర్తి స్థాయిలో అధికారలు దగ్గ ఉన్నప్పటికి పరిశీలన చేయడంలో నిర్లక్ష్యంగ కనబడుతుందన్నారు. ఇప్పటికైనా ఎస్సీ, ఎస్టీ నిర్వాసిత కాలనీల్లో 200 యూనిట్లు ఉచిత విద్యుత్ పథకం అమలు చేయాలని డిమాండ్చేశారు. లేనియెడల ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి అందుగుల ఫ్రాన్సిస్ పాల్గొన్నారు.

## అక్కమ్మ కోనేరు రజక చెరువును కాపాడాలి



**జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త :** జంగారెడ్డిగూడెంలోని అక్కమ్మ కోనేరు రజక చెరువును కాపాడాలని, రజకుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ బుధవారం జంగారెడ్డిగూడెం మున్సిపల్ కమిషరన్ పి.భవానీప్రసాద్, మున్సిపల్ చైర్పర్సన్ బత్తిన నాగలక్ష్మిలకు పట్టణ రజక సంఘం వినతి పత్రాన్ని అందజేశారు. అధికారులు మాట్లాడుతూ రజకుల సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని హామీనిచ్చారు. అక్కమ్మ కోనేరు రజక సంఘం సమావేశం రజక చెరువు వద్ద అధ్యక్షుడు చాటపర్తి వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. రజకుల చెరువును కమ్యూనిటీ భవనం అభివృద్ధి చేయాలని అధికారులకు, ప్రజాప్రతినిధులకు వినతి పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి గోదావరి జిల్లాల రజక సంఘం అధ్యక్షుడు చాటపర్తి పోశిబాబు, రజక సంఘం పెద్దలు కోనేటి చంటి, సంపంగి నాని, కశింకోట సతీష్, సూదివరపు నాని, కట్టుంగ సుబ్రహ్మణ్యం, మఠం రమణ, గోవాడ పోతురాజు, సంపంగి రమణ, వెంకటేశ్వరరావు, లక్ష్మణరావు పాల్గొన్నారు.

## జులై 1 నుంచి జగనన్న సురక్ష కార్యక్రమం

జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం మండలంలో జగనన్న సురక్షను సమగ్రంగా అమలు చేయడానికి మండల తహసీల్దార్ కె.స్లీవ జోజి, ఈవోపీఆర్డీ ఎం.సునీల్కుమార్ ఒక టీమ్గా, ఎంపీడీవో కె.కిరణ్కుమార్, డిప్యూటీ తహసీల్దార్ ఎం.వరలక్ష్మిలతో మరొక టీమ్ ఏర్పడింది. ఈ రెండు టీమ్ల అధికారులు మండలంలోని వివిధ సచివాలయాల పరిధిలో పర్యటించి ప్రజలు సమస్యలను వారికి అందుతున్న సంక్షేమ పథకాలను అడిగి తెలుసుకోనున్నారు. తహసీల్దార్ స్లీవ జోజి టీమ్ జులై 3 నుంచి 21వ తేది వరకు తొమ్మిది సచివాలయాల పరిధిలో పర్యటించనున్నారు. 3న గుర్వాయిగూడెం, 5న పట్టెన్నపాలెం, 7న కేతవరం, 10న లక్కవరం-1, 12న చక్రదేవరపల్లి, 14న మైసన్నగూడెం, 17న పంగిడిగూడెం, 19న తాడువాయి-2, 21న వేగవరం-2 సచివాలయాల పరిధిలో ఉదయం 9 నుంచి పర్యటించనున్నారు. మరొక టీమ్ నిర్వాహకులైన ఎంపీడీవో కిరణ్కుమార్ 10 సచివాలయాల పరిధిలో పర్యటించనున్నారు. 1న టెక్కినవారిగూడెం, 3న ఎ.పోలవరం, 5న శ్రీనివాసపురం, 7న తిరుమలాపురం, 10న లక్కవరం-2, 12న దేవులపల్లి, 14న పేరంపేట, 17న పుట్లగట్లగూడెం, 19న తాడువాయి-1, 21న వేగవరం-1 లలో ఉదయం 9 నుంచి జగనన్న సురక్ష కార్యక్రమంలో పాల్గొంటారు. మండల ప్రత్యేకాధికారి బి.రాము ఈ కార్యక్రమాలను పర్యవేక్షించనున్నారు.

# ఎపి విద్యారంగం దేశానికే దిక్సూచి :మంత్రి కారుమూరి

భీమవరం జూన్ 28 ప్రభాతవార్త : దేశంలో ఎక్కడా లేని విధంగా, దేశానికే దిక్సూచిగా విద్యారంగంలో ప్రభుత్వం అమలు చేస్తున్న విప్లవాత్మక సంస్కరణలను విద్యార్థులు అందిపుచ్చుకోవాలని రాష్ట్ర పౌరసరఫరాలు వినియోగదారుల శాఖ మంత్రి డా.కారుమూరి నాగేశ్వరరావు తెలిపారు. జగనన్న అమ్మ ఒడి పథకం ద్వారా తల్లులకు అండగా ఉండేందుకు గాను 2022-23 విద్యా సంవత్సరానికి రాష్ట్రంలోని 42,61,965 తల్లుల ఖాతాల్లో వరుసగా నాలుగోవ విడత ఆర్థిక సాయం రూ.6,393 కోట్ల రూపాయలను రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పార్వతీపురం మన్యం జిల్లా కురుపాం నుండి బుధవారం ఉదయం బటన్ నొక్కి నగదు మొత్తాన్ని తల్లుల ఖాతాల్లో జమ చేయడం జరిగింది. బుధవారం పశ్చిమగోదావరి జిల్లా భీమవరం అల్లూరి సీతారామరాజు సాంస్కృతి కేంద్రంలో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి అమ్మ ఒడి కార్యక్రమంలో రాష్ట్ర పౌరసరఫరాలు, వినియోగదారుల శాఖ మంత్రి డాక్టర్ కారుమూరి వెంకట నాగేశ్వరరావు, జిల్లా కలెక్టర్ శ్రీమతి పి. ప్రశాంతి, శాసన మండలి సభ్యులు జయ మంగళం వెంకటరమణ, వంకా రవీంద్రనాథ్, తదితరులు పాల్గొని ముఖ్యమంత్రి కార్యక్రమాన్ని వర్చువల్ గా తిలకించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న రాష్ట్ర పౌరసరఫరాలు, వినియోగదారుల శాఖ మంత్రి డాక్టర్ కారుమూరి వెంకట నాగేశ్వరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అత్యంత పాదాన్నితనిస్తూ కొట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్నదన్నారు. మట్టిలో మాణిక్యాలను వెలికి తీయాలని, మిమ్మల్ని బాగా చదివించాలనే కృతనిచ్చేయంతో ప్రభుత్వం ఉందన్నారు. విద్యా దీవెన, వసతి దీవెన, అమ్మఒడి కార్యక్రమాలను ప్రవేశపెట్టి నిరుపేద కుటుంబాలకు చెందిన విద్యార్థులకు మెరుగైన విద్యను అందించడం జరుగుచున్నదన్నారు. గతంలో విద్యలో రాష్ట్రం 15వ స్థానంలో ఉండేదని, ఇప్పుడు మూడో స్థానంలో ఉందన్నారు. నూటికి నూరు శాతం విద్యార్థులు, తల్లిదండ్రులు ఆంగ్ల మాధ్యమాన్ని కోరుకుంటున్నారని, కావాలనే ప్రతిపక్షం అడ్డు చెప్పిందన్నారు. గతంలో మరుగుదొడ్లకు ఇబ్బంది పడేవారని, నేడు అటువంటి పరిస్థితి లేదన్నారు. నేను చదువుకున్న రోజుల్లో పాఠశాలలో బెంచ్ లు లేవని దాతల సహకారంతో ఒకటి రెండు పాఠశాలకు ఉండేవన్నారు. ఆనాడు అన్ని పాఠశాలలకు బెంచీలు ఉంటే బాగుండు అని అనుకునేవాడిననీ ఆనాటి పరిస్థితులను నేడు గుర్తు చేసుకున్నారు. నేడు అటువంటి పరిస్థితికి భిన్నంగా పూర్తిస్థాయిలో అన్ని పాఠశాలల్లో మౌలిక వసతులు ఏర్పాటుతోపాటు, నాణ్యమైన డెస్క్ లను కూడా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పిల్లల్ని విద్యావంతులను చేస్తే కుటుంబ పరిస్థితి మెరుగవుతుందని ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం విద్యకు ప్రాధాన్యత ఇవ్వడం జరిగిందన్నారు. పిల్లలు ప్రయోజకులు అవ్వాలని, వివిధ రంగాల్లో స్థిరపడాలనేదే ప్రభుత్వ ధ్యేయమన్నారు. విద్య కొరకు



ప్రభుత్వం సుమారు 67 వేల కోట్లు రూపాయలను ఖర్చు చేయడం జరిగిందన్నారు. విదేశాలకు వెళ్లాలనే లక్ష్యంతో చదవాలని, విద్యార్థులు బాగా ప్రయోజకులవ్వాలని ఈ సందర్భంగా మంత్రి కారుమూరి నాగేశ్వరరావు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా పాల్గొన్న జిల్లా కలెక్టర్ శ్రీమతి పి.ప్రశాంతి మాట్లాడుతూ నేడు అన్ని పాఠశాలలో ఆహ్లాదకరమైన వాతావరణంలో చదువుకునేందుకు అవసరమైన అన్ని వసతులను ప్రభుత్వం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అలాగే డిజిటల్ క్లాస్ రూమ్స్, 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్ లు అందజేయడం జరిగిందన్నారు. గతంలో 9వ తరగతిలోనికి వచ్చేవరకు పాఠశాలలో బెంచీలు ఉండేవి కావని, టాయిలెట్స్ లేక ఇబ్బంది పడే పరిస్థితి ఉండేదన్నారు. నేడు అటువంటి పరిస్థితి లేదన్నారు. గతంలో పాఠశాలలో ఎదుర్కొన్న ఇబ్బందులను గుర్తుపెట్టుకున్నప్పుడే సుఖం విలువ తెలుస్తుందన్నారు. పాఠ్యపుస్తకాలు దసరా నాటికి కూడా అందేవి కాదని, నేడు పాఠశాలలు ప్రారంభం నాటికే అందించడం విద్యార్థులకు ఎంతో దోహదపడుతున్నాయన్నారు. ఏదైనా సాధించాలనే తపనతో ఉండాలని, ప్రభుత్వం వేల కోట్ల రూపాయలు విద్యా రంగానికి ఖర్చు పెడుతుందన్నారు. దేశంలోని ఇతర రాష్ట్రాలు కూడా ఆంధ్ర ప్రదేశ్ వైపు చూస్తున్నాయన్నారు. ప్రాథమిక విద్య ఎంతో ప్రాముఖ్యత కలిగిందన్నారు. మానవ అభివృద్ధి విద్య ద్వారానే సాధ్యమని, విద్య భవిష్యత్ ను నిర్ణయిస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మూడోవంతు విద్యకు ఖర్చు చేస్తుందన్నారు. విద్యార్థులందరూ ప్రగతి సాధించాలనదే దీని ముఖ్య ఉద్దేశం అన్నారు. బాగా చదువుకోవాలని, ఉన్నతంగా ఎదగాలని, మంచి సత్ప్రవర్తన కలిగి ఉండాలని ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వం విద్యార్థులకు అవసరమైన అన్ని వసతులు కల్పించడంతోపాటు అదనంగా అమ్మబడి కూడా అందజేయడం జరుగుతుందని తల్లిదండ్రులు పిల్లలను బడికి పంపించి చదివించాలని కలెక్టర్ విన్నవించారు. పిల్లలు బాగా చదువుకోవాలని, తల్లిదండ్రులు వారిని బాగా చదివించాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోరారు జిల్లా ఎస్పీ యు.రవి ప్రకాష్ మాట్లాడుతూ నేను ప్రభుత్వ బడిలోనే చదువుకుని నేడు ఈ స్థాయిలో ఉన్నానని అన్నారు. అప్పట్లో విద్యను అభ్యసించడానికి చాలా ఇబ్బందులు ఉండేవన్నారు. చదువు మధ్యలోనే ఆపేసే పరిస్థితులు ఎక్కువ ఉండేవన్నారు. నేడు ఎన్ని అడ్డంకులు ఎదురైనా ప్రభుత్వం విద్యార్థులకు వసతులను కల్పించిందని, ప్రభుత్వ లక్ష్యం నెరవేరాలంటే మీరందరూ బాగా చదువుకోవాలని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

# నాయకర్ను పవనే గుర్తించలేదు

## ధోరణి మార్చుకోకపోతే నియోజకవర్గంలో తిరగలేరు

## జనసేన నేతకు వైసిపి నేతలు కౌంటర్

ప్రభాతవార్త నరసాపురం : జనసేన నియోజకవర్గ కన్వీనర్ నాయకర్ చేసిన విమర్శలను వై సి పి నేతలు విలేకర్ల సమావేశంలో తిప్పి కొట్టారు. నాయకత్వం ఆ పార్టీ నాయకుడు పవన్ బహిరంగ సభలో కనీసం గుర్తించలేదని దానిని నాయకర్ గమనించలేదా అని వైసిపి నాయకుడు కామన బాల సత్యనారాయణ అన్నారు. విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ముదునూరి ప్రసాదరాజు నియోజకవర్గంలో చేస్తున్న అభివృద్ధి కనబడకపోవడం నాయకర్ రాజకీయ పరిస్థితిని గుర్తు చేస్తుందని విమర్శించారు. అసలు నాయకర్ నాయకత్వం ఎక్కడ నడుస్తున్నదఅని అన్నారు. ఆయన స్థితి ఏమిటో ఆయనకే తెలియడం లేదు అన్నారు .గత నాలుగు సంవత్సరాల్లో 3700కోట్ల రూపాయలు అభివృద్ధి పనులను ఆయన చేస్తే ఏ అభివృద్ధి జరిగిందని అడగడం విడ్డురంగా ఉందని అన్నారు. పవన్ కళ్యాణ్ జక్కం బాబ్జి ఇంట్లో ఉంటే పవన్ పరిస్థితిని బట్టి బాబ్జి యోగా శిక్షణ ఇస్తున్నారని అందరూ భావించారన్నారు .నియోజవర్గానికి యూనివర్సిటీ జూనియర్ కళాశాలలతేవడం జరిగిందని ఇవేమీ న్యాయకరుఖూ కనబడడం లేదు అన్నారు .ముదునూరి కుల రాజకీయాలు నడపలేదన్నారు. కేవలం పవన్ దగ్గర మెప్పుకోసం నాయకర్ మాట్లాడడం తగదన్నారు పవన్ సభకు వచ్చే వారిని ఎవరు ఆపారని జనం లేకపోవడానికి జగన్ కారణమా అని ప్రశ్నించారు ఎమ్మెల్యేను అమర్యాదగా మాట్లాడడం సరికాదన్నారు ప్రసాద్ రాజు అభివృద్ధిని సమస్యల పరిష్కారాన్ని చూపిస్తూ జన బలం కలిగిన నేతని స్పష్టం చేశారు వైసిపి మరో నాయకుడు చాగంటి సత్యనారాయణ మాట్లాడుతూముదునూరి నిజాయితీని గుర్తించలేక రాజకీయాలు కోసం మాట్లాడుతున్నారన్నారు. మీరు నియోజకవర్గంలో తిరగాలంటే ముందు మర్యాద నేర్చుకోవాలన్నారు. సెంట్రల్ బ్యాంక్ డైరెక్టర్ జాన్ కన్నడి మాట్లాడుతూ విమర్శలు సహజంగా ఉండాలన్నారు .అసలు




నాయకరుకు టికెట్ వస్తుందా అని ప్రశ్నించారు .పవన్ ఆయనను పట్టించుకోలేదన్నారు .కనీసం వారాహి పైకి కూడా తీసుకు రాలేదని ఎద్దేవా చేశారు .స్లిప్పులు చూసి పవన్ మాట్లాడుతున్నారని అందువల్ల జగన్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూడలేకపోతున్నారన్నారు . జగన్ జైలుకు వెళ్లి జనంలోకి వచ్చి సీఎం అయ్యారనే విషయాన్ని గుర్తించాలన్నారు. కౌన్సిలర్ బర్రె జయరాజు మాట్లాడుతూ మున్సిపాలిటీపై అవినీతి బురద చల్లటనికి యత్నంచేస్తున్నారన్నరు. అండరాజు చల్లారావు భూసారపు జయప్రకాష్ నాయకులు మాట్లాడారు

# టైలర్ హై స్కూల్

## - స్కూల్ ఆస్తులు ప్రభుత్వానికి స్వాధీనం
## - వెల్లడించిన పోతుల జగన్

నరసాపురం టైలర్ హై స్కూల్ ప్రభుత్వానికి స్వాధీనం అయింది. దాదాపు 150 సంవత్సరాల పాటు ఎయిడెడ్ పాఠశాల గా నడిచిన స్కూలు ఇప్పుడు ప్రభుత్వ పాఠశాలగా మారబోతోంది .అల్లూరి ఎల్లాప్రగడ బాపు వంటి ఎందరో మహానుభావులు ఈ పాఠశాలలో చదివారు .ప్రభుత్వ సహకారంతో శతాబ్దన్నరపైగా నడిచిన పాఠశాలను భవిష్యత్తులో పిల్లలు లేక మూతపడుతుందని గుర్తించి ప్రభుత్వానికి పూర్తిస్థాయిలో స్వాధీనం చేస్తున్నట్లు పాఠశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ పోతుల జగన్ బుధవారం స్కూల్లో జరిగిన విలేకరుల సమావేశంలో తెలిపారు. పాఠశాల పాలకవర్గం ఏకగ్రీవ తీర్మానం చేయడం జరిగిందని అందరి సమ్మతితో పాఠశాల యొక్క భవిష్యత్తును పిల్లల యొక్క చదువు వారి భవిష్యత్తు గుర్తించి ప్రభుత్వానికి అందజేస్తున్నట్లు తెలిపారు . అవసరమైన పత్రాలను నరసాపురం సబ్ కలెక్టర్ సూర్య తేజకు అందజేయడం జరిగిందన్నారు .పాఠశాలలో పిల్లలు ప్రతి సంవత్సరం తగ్గిపోతున్నారని ఇది పాఠశాలకు ఏమాత్రం మంచిది కాదని ఇంగ్లీష్ మీడియం లో విద్యను బోధించడానికి చేసిన ప్రయత్నం కూడా పూర్తిగా ఫలించలేదని ఈ దశలో టైలర్ హై స్కూల్ కలియుగం ఉన్నంతవరకు నెలవాలనే సంకల్పంతో ప్రభుత్వానికి టైలర్ హై స్కూల్ కమిటీ ద్వారా వచ్చిన హక్కులను సర్కారుకు అందే చేసినట్లు తెలిపారు. పాఠశాలలో కొన్ని కాంప్లెక్సు షెల్టర్ టైలర్ హై స్కూల్ బ్రాంచ్ లీజులో ఉన్నాయని వాటిని కొనసాగించేలా ప్రభుత్వాన్ని కూడా కోరడం జరిగింది న్నారు. పాఠశాలకు



సాలేనా వచ్చే ఆదాయాన్ని పాఠశాల నిర్వహణకు అన్ ఎయిడెడ్ సిబ్బందికి పాఠశాల మరమ్మతులకు ఖర్చు చేయడం జరిగిందన్నారు స్కూల్లో నిధులు ఏమి లేవని స్పష్టం చేశారు. పాఠశాలకు గల ఆస్తులను ఈ సందర్భంగా వివరించారు. వాటన్నిటిని కూడా ప్రభుత్వానికి స్వాధీనం చేస్తున్నట్లు తెలిపారు. పాఠశాలను ప్రభుత్వానికి స్వాధీనం చేయడంపై తనకు ఎలాంటి ఒత్తిడి లేదని కేవలం రాను రాను పాఠశాల విద్యార్థుల సంఖ్య తగ్గిపోవడం ద్వారా భవిష్యత్తును గుర్తించి ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ప్రభాతవార్త నరసాపురం

## పట్టెన్నపాలెం బ్రిడ్జి నిర్మించాలని టీడీపీ నాయకుల జలదీక్ష

**జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త :** జంగారెడ్డిగూడెం మండలం పట్టెన్నపాలెం వద్ద జల్లేరు వాగుపై ఎప్పటి నుంచో అసంపూర్తిగా ఉన్న బ్రిడ్జిని నిర్మించాలని డిమాండ్‌చేస్తూ బుధవారం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో టీడీపీ నేతలు కాలువలో దిగి జలదీక్ష చేపట్టారు. ఈజలదీక్షలో పోలవరం నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ బొరగం శ్రీనివాస్, రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ దాసరి శ్యామ్‌చంద్రశేషు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోలవరం నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ బొరగం శ్రీనివాసులు మాట్లాడుతూ గిరిజన ప్రాంతాలైన వేలేరుపాడు, కుకునూరు, బుట్టాయగూడెం మండలాల నుంచి ఆర్డీవో కేంద్రమైన జంగారెడ్డిగూడెం వెళ్ళడానికి ప్రధాన రహదారి ఇది అని, ఎంతో ప్రసిద్ధి గాంచిన గిరిజనులు ఆరాధ్య దేవత గుబ్బల మంగమ్మ తల్లి దేవాలయానికి వెళ్ళడానికి కూడా ఇదే ప్రధానమార్గమని, అందువల్ల ఈ బ్రిడ్జి నిర్మాణాన్ని వెంటనే చేపట్టాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ దాసరి శ్యామ్‌చంద్రశేషు మాట్లాడుతూ రీ ఎస్టిమేషన్ల తర్వాత రూ. 3.20కోట్లు బ్రిడ్జి నిర్మాణం కోసం,మరో రూ. 40లక్షలు అప్రోచ్ రోడ్డు నిర్మాణం కోసం బడ్జెట్ కేటాయింపులు చేశారని, దీనిపై ప్రభుత్వ అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా సమాధానం మాత్రం ఒక్కటే వస్తోందని విమర్శించారు. టెండర్ ఓపెన్‌లో ఉంది. ఎవరైనా కాంట్రాక్టర్ వస్తే పనులు పూర్తి చేస్తామని చెప్పడంతోనే సరిపోతుందని, కాంట్రాక్టర్‌తో సంబంధం లేకుండా ప్రభుత్వమే పనులు చేపట్టాలన్నారు. ప్రతీ ఏటా వరదల ప్రవాహంలో ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జంగారెడ్డిగూడెం మండల టీడీపీ అధ్యక్షుడు సాయిల సత్యనారాయణ మాట్లాడుతూ పనులు వెంటనే చేపట్టి బ్రిడ్జి నిర్మాణం చేపట్టకపోతే త్వరలోనే జంగారెడ్డిగూడెంలోని ఆర్ అండ్ బీ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి చిట్టిబోయిన



రామలింగేశ్వరరావు, భీమేశ్వరరావు, ఆకుల దుర్గారావు, బొబ్బర ఎలీషా, పసుపులేటి సూర్యచంద్రరావు, ఎలికే ప్రసాద్, రాగాని శ్రీను, తాళ్లూరి వెంకటేశ్వరరావు, రాజు, శ్రీనివాస్, గన్నిన సూర్యచంద్రరావు, చిలకమూడి సుధాకర్, బాలు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధి వైకాపా ప్రధాన లక్ష్యం

పెనుమంట్ర, జూన్-28, ప్రభాతవార్త: మండలంలోని సత్యవరం గ్రామంలో కుమ్మరి పుంత రోడ్ అధ్వాన్నంగా ఉందని వెంటనే రోడ్ వేయాలని స్థానికులు ఆచంట నియోజకవర్గ శాసన సభ్యులు, జిల్లా వైస్సార్సీపీ పార్టీ అధ్యక్షులు చెరుకు వాడ శ్రీ రంగనాథ రాజును కోరారు.వెంటనే రంగనాథ రాజు స్పందించి రోడ్ వెంటనే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.అలాగే వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సత్యవరం సర్పంచ్ చుక్క అప్పారావు, వైస్సార్సీపీ సీనియర్ నాయకులు నల్లి మిల్లి ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే ప్రసాద్ రాజును విమర్శించే హక్కు మీకు లేదు కొల్లాబత్తుల



మొగల్తూరు జూన్ 28ప్రభాతవార్త :ఈనెల వారాహి యాత్రలో భాగంగా నరసాపురం నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ బొమ్మిడి నాయకర్ ,రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని స్థానిక ఎమ్మెల్యే ముదునూరి ప్రసాద్ రాజు ను విమర్శించడంతో స్పందించిన నరసాపురం మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ కొలబత్తుల రవికుమార్ విమర్శలను తిప్పికొట్టారు ఈ సందర్భంగా బుధవారం రవికుమార్ వార్త ప్రతినిధి తో మాట్లాడుతూ నరసాపురం నియోజకవర్గంలో జనసేన పార్టీ రెండు వర్గాలగా ఏర్పాడిన విషం అధినాయకుడుకు తెలుసా లేదా అని బొమ్మిడి నాయకర్ ను విమర్శించారు ప్రజలుకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పైన ఉన్న నమ్మకాన్ని ఎవరు విడదీయ లేరన్నారు రోజు రోజుకు ప్రజల్లో ముఖ్యమంత్రి కి స్థానిక ఎమ్మెల్యేకు ఎంతగానో ఆదరణ లభించడంతో వారవలేక బొమ్మిడి నాయకర్ దృశ్యప్రసారం చేస్తున్నారు అన్నారు నాయకర్ ప్రజల ముందుకు వెళ్ళేటప్పుడు ముందుగా జనసేన పార్టీ లో రెండు ముక్కలుగా ఆయిన పార్టీని ఒకటిగా చేసుకోలేనోడువు మా నాయకులపై విమర్శించే హక్కు మీకు లేదన్నారు అంతేకాకుండా వారాహి మీటింగులో కూడా తన పేరు ఎక్కడా సభలో ప్రాశంగించలేదని పిచ్చి ఎక్కి విమర్శించడం తప్ప మరో కోటి లేదన్నారు మా ప్రభుత్వం పట్ల మా నాయకులపై తప్పు గా విమర్శిస్తే ఖాబ్దార్ అన్నారు

## మార్టేరులో ఫిష్ ఆంధ్ర ప్రారంభం

పెనుమంట్ర, జూన్-28, ప్రభాతవార్త: మండలంలోని మార్టేరు గ్రామంలో ప్రభుత్వ సహకారంతో ఆలమూరు మాజీ సర్పంచ్ వసంతాడ నాగేశ్వరరావు నేతృత్వంలో ఏర్పాటుచేసిన ఫిష్ ఆంధ్ర లైవ్ ఫిష్ అండ్ చికెన్ సెంటర్ ను జిల్లా వైఎస్ఆర్సీపీ అధ్యక్షులు,ఆచంట శాసనసభ్యులు చెరుకువాడ శ్రీరంగనాథరాజు బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి చిన్న వ్యాపారస్తులను ప్రోత్సహించాలని దిశగా ప్రభుత్వము నుండి ఆర్థిక సహకారం అందిస్తూ అన్ని వర్గాల ప్రజలకు పలు సంక్షేమ పథకాలను ఏర్పాటు చేయడం గమనార్హం అన్నారు. మంచి నాణ్యమైన ఉత్పత్తులను అందించాలని నిర్వాహకులను కోరారు. అనంతరం మార్టేరు జంక్షన్ నందు ఎమ్మెల్యే శ్రీ రంగనాథరాజు సహకారంతో ఏర్పాటు చేస్తున్నటువంటి బస్సు షెల్టర్ల పనుల నాణ్యతను స్థానిక శాసనసభ్యులు చెరుకువాడ శ్రీరంగనాథరాజు పర్యవేక్షించారు. నిర్మాణ పనులను త్వరగా పూర్తిచేసి అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు.అక్కడ వున్న ప్రయాణికులతోముచ్చటించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ




కర్రి గౌరి సుభాషిణి, ఎంపీటీసీలు కర్రి అనురాధ జోగిరెడ్డీ, పలివెల ఆశాజ్యోతి ప్రేమ్, మార్టేరు ఉప సర్పంచ్ కర్రీ వేణుబాబు, జిల్లా బీసీ నాయకులు గుత్తుల బోస్ వైసీపీ నాయకులు పాలసత్తి రాజా, మత్స్య శాఖ అధికారులు, స్థానిక సచివాలయ సిబ్బంది, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ జిల్లా చైర్మన్‌గా వెంకన్న

**జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త :** లయన్స్ క్లబ్ యూత్ క్యాంప్స్ జిల్లా చైర్మన్‌గా జంగారెడ్డిగూడెంకు చెందిన లయన్స్ ప్రముఖులు పంతగాని వెంకన్న నియమితులయ్యారు. జులై 1వ తేది నుంచి ఏడాది కాలం పాటు ఆయన ఈ పదవిలో కొనసాగుతారు. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలోని లయన్స్ క్లబ్‌ల ద్వారా యూత్ యాక్టివిటీస్ చేపట్టేందుకుగాను ఆయనకు ఈ పదవిలో నియమించారు. వెంకన్న ప్రస్తుతం లయన్స్ క్లబ్ జోనల్ చైర్మన్‌గా వ్యవహరిస్తున్నారు. గతంలో జంగారెడ్డిగూడెం లయన్స్ క్లబ్ అధ్యక్షుడిగా పనిచేశారు. అంతర్జాతీయ ప్రెసిడెంట్ అవార్డుతో సేవా రంగంలో పలు అవార్డులు వెంకన్నను వరించాయి. ఈ సందర్భంగా జిల్లా చైర్మన్ పంతగాని వెంకన్న బుధవారం మీడియాతో మాట్లాడుతూ తనకు ఈ అవకాశం కల్పించిన జిల్లా గవర్నర్ మాణిక్యాలరావుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. లయనిజంతో తన ఎదుగుదలను నిరంతరం ప్రోత్సహిస్తున్న జంగారెడ్డిగూడెం లయన్స్ క్లబ్ పెద్దలకు, నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. తనపై నమ్మకంతో అప్పగించిన ఈపదవికి న్యాయం చేకూరుస్తానన్నారు. ఈ ఏడాది యువతపై ప్రత్యేక దృష్టి సారించి



జిల్లా వ్యాప్తంగా వినూత్న కార్యక్రమాలు చేపట్టేందుకు తగిన కార్యాచరణ ప్రణాళిక రూపొందిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా పలువురు జంగారెడ్డిగూడెం పట్టణ ప్రముఖులు వెంకన్నను అభినందించారు.

## ఐశ్వర్య కుటుంబానికి ముఖ్యమంత్రి సహాయ నిధి పంపిణీ

పెనుమంట్ర, జూన్-28, ప్రభాతవార్త: పెనుమంట్ర మండలం జుత్తిగ గ్రామంలో సచివాలయంలో వ్యవసాయ అగ్రికల్చర్ అసిస్టెంట్ గా పని చేస్తున్న మంగా ఐశ్వర్య 2019 సంవత్సరం లో విధి నిర్వహణ లో ఉండగా ప్రమాదంలో మృతి చెందారు. ఆమె తండ్రి నారాయణ రావు కు మంగళవారం తూర్పుపాలెం క్యాంపు కార్యాలయంలో ఆచంట శాసనసభ్యులు చెరుకువాడ శ్రీ రంగనాథరాజు సీఎం సహాయనిధి నుంచి రూ. 10.00 లక్షలు చెక్కును అందించారు. ఈ కార్యక్రమంలో పెనుమంట్ర వైస్ సర్పంచ్ శ్రీనివాసరాజు, గ్రామ వైకాపా అధ్యక్షులు సుధీర్ రెడ్డి, తాడిపర్తి ప్రసన్నకుమార్, మండల వ్యవసాయ సలహా మండలి



చైర్మన్ కొవ్వూరి చిన్నారెడ్డి పాల్గొన్నారు.

## పెదవేగి మండలంలో జగనన్న సురక్ష సర్వే ప్రారంభం



జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త : పెదవేగి మండలంలో బుధవారం జగనన్న సురక్ష సర్వే కార్యక్రమం ప్రారంభించామని ఎంపీడీవో జి.ఆర్.మనోజ్ తెలిపారు. అమ్మపాలెం, పెదవేగిలోని రెండు సచివాలయాల పరిధి సర్వేను సచివాలయాల సిబ్బందితో ప్రారంభించామని ఎమ్పీటీసీ రమ్యకుమారి, ఇరువురు గృహ సారథులు పాల్గొన్నారని ఆయన తెలిపారు. ఈ నెల 29వన నడిపల్లిఓ గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం జరుగుతుందని, గ్రామసచివాలయంలోని సిబ్బందితో ప్రిపరేటరి మీటింగ్ నిర్వహించామని, ఈ సమావేశంలో సర్పంచ్, స్థానిక నాయకులు, సిబ్బంది పాల్గొన్నారని మనోజ్ తెలిపారు.

## శాంతియుతంగా బక్రీద్ పండుగను నిర్వహించాలి

జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త : ముస్లీంలు బక్రీద్ పండుగను ఉత్సాహకరమైన వాతావరణంలో శాంతియుతంగా, ప్రశాంతంగా నిర్వహించాలని జంగారెడ్డిగూడెం సీఐ పి.రాజేష్ సూచించారు. జంగారెడ్డిగూడెం సర్కిల్ పోలీస్ స్టేషన్‌లో ముస్లీం పెద్దలతో మంగళవారం రాత్రి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ రాజేష్ మాట్లాడుతూ పండుగ నేపథ్యంలోఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ముస్లీంలు ఐక్యతతో పండుగను జరుపుకోవాలన్నారు. తగిన జాగ్రత్తలు పాటించడం ద్వారా బక్రీద్ పండుగ ఆత్మను పరిరక్షించుకోవాలని సూచించారు. ముందుగా ముస్లీంలకు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు



తెలిపారు. ఈ సమావేశంలో పట్టణంలోని అన్ని మసీదు పెద్దలు, కమిటి సభ్యులు, ముస్లీంలు పాల్గొన్నారు.

## జులై 3న గురుపౌర్ణమి వేడుకలు

జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం పాత బస్టాండ్ సమీపంలోని ఎంబి సోషల్ క్లబ్ ఆవరణలో వేంచేసియున్న షిర్డి సాయిబాబా వారి ఆలయంలో జులై 3వ తేదిన గురుపౌర్ణమి వేడుకలు నిర్వహిస్తున్నట్టు ఆలయ కమిటి బుధవారం ఒక ప్రకటనలో తెలిపింది. ఉదయం 4.30 గంటలకు కాగడ హారతితో కార్యక్రమాలు ప్రారంభమై రాత్రి 9 గంటలకు శేజ్ హారతితో పరిపూర్ణమవుతాయని వివరించారు. గురుపౌర్ణమి వేడుకల్లో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని, వారి సహాయ, సహకారాలు అందించాలని కమిటి కోరింది.

## బావాయిపాలెం ప్రజలకు మంచినీటి సరఫరా



**నిడమర్రు, జూన్ 28, ప్రభాతవార్త :** మండలంలోని బావాయిపాలెం ప్రజలు తాగునీటి కోసం ఇబ్బందులు పడుతుండటంతో ఈ విషయం తెలిసిన లక్ష్మీనారాయణ ఫౌండేషన్ చైర్మన్ పత్సమట్ల ధర్మరాజు ట్యాంకరు ద్వారా బుధవారం మంచినీటిని సరఫరా చేశారు. ఈ సందర్భంగా ఆయనకు స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముత్యాల కాశి, వినాయక్, గ్రామ జనసైనికులు పాల్గొన్నారు.

## ధర్మాజీగూడెం గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం



లింగపాలెం ప్రభాతవార్త జూన్ 28... లింగపాలెం మండలం దర్మాజిగుడెం గ్రామంలో గడపగడపకు కార్యక్రమంలో పాల్గొన్న చింతలపూడి శాసనసబ్యులు ఉన్నమట్ల ఎలిజా ఈ సందర్భంగా నవరత్నాల్లో లబ్ధి పొందిన వారితో ఎమ్మెల్యే ఎలిజా చర్చించారు సమస్యలు అడిగి తెలుసుకున్నారు సమస్యలు ఉంటే వెంటనే అధికారులు దృష్టికి తీసుకువెళ్లి సమస్యలు లేకుండా గ్రామాల్లో సమస్యలు లేకుండా చూడాలని అన్నారు ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సురక్ష అని కార్యక్రమాన్ని ప్రవేశ పెట్టడం జరిగిందని వాలంటీర్లు తమకు కావలసిన సర్టిఫికెట్లు వాలంటీర్లు ఇంటింటికి వెళ్లి ఇంటి వద్ద పరిపాలన తమకు కావలసిన సర్టిఫికెట్లు అందజేయడం జరుగుతుందని పలువురు లబ్ధిదారులు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే ఎలిజా తెలిపారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ ముసునూరి వెంకటలక్ష్మి ధర్మాజీగూడెం సొసైటీ చైర్ పర్సన్ ఉప్పలపాటి ప్రసాద్ స్థానిక సర్పంచ్ కొత్తూరి మౌనిక వైసిపి సీనియర్ నాయకులు ముసునూరి వెంకటేశ్వరరావు మండల పరిషత్ ఉపాధ్యక్షులు మట్టా. సురేష్ నూతల పాటి శ్రీనివాసరావు ఎంపీటీసీ టు మేక రాజలక్ష్మి పలు శాఖల అధికారులు వైయస్సార్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## కొయ్యలగూడెం డీసీసీబీ ఇన్‌ఛార్జ్ మేనేజర్ సస్పెన్షన్

జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త : కొయ్యలగూడెం డీసీసీబీ బ్రాంచ్ ఇన్‌ఛార్జ్ మేనేజర్‌గా పనిచేస్తున్న సవరం శ్రీనివాస్ సస్పెండ్ అయ్యారు. శ్రీనివాస్ పాల్పడిన అవక తవకలపై ఉన్నతాధికారుల దృష్టికి రాగా, ఆయనను సస్పెండ్ చేస్తూ ఈ నెల 22వ తేదిన ఉత్తర్వులు జారీ చేశారు. శ్రీనివాస్ గతంలో చింతలపూడి కోఆపరేటివ్ బ్యాంకులో సూపర్‌వైజర్‌గా,మేనేజర్‌గా పనిచేసిన కాలంలో బ్యాంకు పరిధిలోని పలు సహకార సంఘాల కార్యదర్శులు అవక తవకలకు పాల్పడటానికి సహకరించారన్న ఆరోపణలు ఆయనపై వచ్చాయి. కార్యదర్శులను ప్రలోభాలకు గురి చేసి తన కుటుంబ సభ్యులు స్థలాల దస్త్రాలను టి.నర్సాపురం, చింతలపూడి సహకార సంఘాల్లో పెట్టి రూ. 67లక్షలు రుణాలను అక్రమంగా పొందారు. నేటికీ వాటిని తిరిగి చెల్లించలేదు. దీనిపై గత నెలలో డీసీసీబీ, సహకార శాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ సమీక్ష నిర్వహించి, శ్రీనివాస్‌ను సస్పెండ్ చేయమని ఆదేశించారు. కాలయాపన అనంతరం డీసీసీబీ సీఈవో శ్రీదేవి ఆయన్ని సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

## 40మంది ఎమ్మెల్యేల్లో ఎలీజా



జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా ప్రవేశపెట్టిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో రాష్ట్రంలో 150 రోజులు పూర్తి చేసుకున్నఉ మొదటి 40 మంది ఎమ్మెల్యేల్లో చింతలపూడి ఎమ్మెల్యే ఉన్నమట్ల ఎలీజా ఉండటంతో నియోజకవర్గంలోని వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని గత ఏడాది మే 21న ప్రారంభమైంది.

## ఏకలవ్య మహారాజ్ జయంతి వేడుకలకు మంగళగిరి టిడిపి ఆఫీసుకు

### బయలుదేరిన ఉండి నియోజకవర్గ టిడిపి ఎస్టి నాయకులు.


పాలకోడేరు: ప్రభాత వార్త:( జూన్ 28).: ఈనెల 29న ఆత్మకూరు మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో తెగ శ్రీ శ్రీ ఏకలవ్య మహారాజ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించనున్నారు. ఎస్సీ ఎస్టీ డాక్టర్ కొండారెడ్డి నరహరి వరప్రసాద్ గారి అధ్యక్షతన జరిగే ఈ సమావేశానికి తెలుగుదేశం పార్టీఅది నాయకులు ముఖ్య అతిథులు హాజరవునున్నారు. ఈ సందర్భంగా ఉండి నియోజకవర్గ శాసనసభ్యులు మంతెన రామరాజు గారి ఆశీస్సులతో ఉండి నియోజకవర్గం నుంచి ఎస్టీ నాయకులు సుమారు మూడు బస్సులలో, 20 కార్లతో తరలి వెళ్ళనున్నారు. ఈ మేరకు పశ్చిమగోదావరి జిల్లా టిడిపి ఎస్టీ సెల్ అధ్యక్షులు సాల మల్లేశ్వరరావు తెలిపారు.



## కేంద్ర పథకాలను ఇంటింటికి వివరించే కార్యక్రమం

ఆగిరిపల్లి జూన్ 28 ప్రభాతవార్త :ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 9 సంవత్సరాల సుపరిపాలనలో భాగంగా రాష్ట్ర జిల్లా పార్టీ ఆదేశాల మేరకు ఆగిరిపల్లి మండలం లో శోభనాపురం బొద్దనపల్లి ఈదురు గ్రామాలలో బుధవారం గృహ సంపర్క కేంద్ర పథకాలను ప్రజలకు ఇంటింటికి వెళ్లి వివరించే పథకం బిజెపి అధ్యక్షులు బుధవారం చేపట్టారు. ఉచిత బియ్యం పథకాన్ని కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న విషయాన్ని ప్రతి చౌక ధరల దుకాణం ముందు ప్రత్యేక బోర్డు ఏర్పాటు చేయాలని కేంద్ర ఆహార ప్రజా పంపిణీ వ్యవహార శాఖ నిర్ణయం తీసుకుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షులు కే బాబురావు మండల ప్రముఖులు జి ఆర్ కె రంగారావు అన్నపునేని రామచంద్రరావు టీవీ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రారంభమైన సాయి నామ సప్తాహ మహా యజ్ఞం



ఆగిరిపల్లి జూన్ 28 ప్రభాతవార్త : ఆగిరిపల్లి సింగన్నగూడెం బస్ స్టాప్ వద్దగల శ్రీ సర్వ కార్య సిద్ధి షిరిడి సాయిబాబా మందిరం 16వ వార్షికోత్సవం పురస్కరించుకొని బుధవారం నుండి ఆలయం వద్ద సాయి నామ సప్తాహ మహా యజ్ఞం ప్రారంభమైంది. ఓం సాయి శ్రీ సాయి జయ జయ సాయి అను సాయి నామము జులై ఐదో తేదీ ఉదయం వరకు జరుగుతుందని ఆలయ చారిటబుల్ ట్రస్ట్ వారు తెలిపారు. మూడో తేదీన గురు పౌర్ణమి సందర్భంగా ఆరు గంటలకు కాగడ హారతి, అనంతరం విశేష క్షీరాభిషేకము 11 గంటలకు లడ్డూ వేలం పాట మధ్యాహ్న హారతి అనంతరం అన్న ప్రసాద వితరణ జరుగును. ఐదో తేదీ బుధవారం 16వ వార్షికోత్సవ సందర్భంగా బాబా వారికి విశేష ఫలా మృతాభిషేకము, విశేషాలంకారము అర్చన అనంతరము అన్న ప్రసాద వితరణ కార్యక్రమం జరుగునని తెలిపారు. ఈ కార్యక్రమంలు ఆలయ ప్రధాన అర్చకులు దేవులపల్లి నరసింహమూర్తి, పాలకవర్గ సభ్యులు, సేవకులు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

## కనకదుర్గాలయం సందర్శించిన వేణుగోపాల అప్పారావు

ఆగిరిపల్లి జూన్ 28 ప్రభాతవార్త :ఆగిరిపల్లి లోని మెట్ల కోనేరు దగ్గర ఉన్న శ్రీ కనకదుర్గ అమ్మవారి దేవాలయము స్థానిక ఎమ్మెల్యే మేక వెంకట ప్రతాప్ అప్పారావు తనయుడు మేక వేణుగోపాల అప్పారావు బుధవారం సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు . ఈ కార్యక్రమంలో మండల వైఎస్ఆర్సిపి అధ్యక్షులు పి. నరసింహారావు, మండల నాయకులు మచ్చా హరిబాబు నకనబోయిన శ్రీమన్నారాయణ, వాక సక్కే శ్వరరావు సాదం గోపి తదితరులు పాల్గొన్నారు.

## కుముదువల్లిలో ప్రకృతి పద్ధతిలో విత్తన శుద్ధి చేయడంపై అవగాహన కల్పిస్తున్న సిబ్బంది



పాలకోడేరు: ప్రభాతవార్త :( జూన్ 28): ప్రకృతి నుంచి లభించే జొన్న పిండి బియ్యం పిండి, బెల్లం ను ఉడకబెట్టి వచ్చిన ద్రావణంతో వరి విత్తనాలను శుద్ధి చేసుకోవడం ద్వారా మేలైన ఫలితాలను పొందవచ్చని ప్రకృతి వ్యవసాయ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ నూకరాజు అన్నారు కుముదపల్లి గ్రామంలో ప్రకృతి వ్యవసాయం చేసే రైతులకు బుధవారం విత్తన శుద్ధి చేసే విధానం గురించి అవగాహన కల్పించారు ఈ సందర్భంగా ప్రాజెక్టు మేనేజర్ నూకరాజు మాట్లాడుతూ బెల్లం బియ్యం పిండి జొన్న పిండి నీ ఉడకబెట్టి వచ్చిన ద్రావణంతో విత్తన శుద్ధి చేసుకోవడం ద్వారా చీడపీడల నుంచి, రక్షణ పొందవచ్చు అన్నారు తక్కువ ఖర్చుతో ఈ ద్రావణాన్ని తయారు చేసుకోవడం ద్వారా అధిక దిగుబడులను సైతం పొందవచ్చు అన్నారు ప్రకృతి నుంచి తయారుచేసిన సుడోమోనాస్, ట్రైకో దర్మా ద్రావణాన్ని విత్తన శుద్ధి తో పాటు , పంట పైన చేసుకోవడం ద్వారా పురుగుల ఉధృత నుంచి పంటను కాపాడుకోవచ్చు అన్నారు ప్రతి ఒక్కరూ ఈ విధానాన్ని పాటించడం ద్వారా గాలి కాలుష్యం, నీటి కాలుష్యం తో పాటు మంచి ఆహారాన్ని ప్రతి ఒక్కరూ తీసుకువచ్చని సూచించారు ప్రకృతి వ్యవసాయ సిబ్బంది వీరేంద్ర, మహిళలు రైతులు పాల్గొన్నారు

## హెల్మెట్‌పై అవగాహన కార్యక్రమం



జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం మసీదుసెంటర్‌లో బుధవారం సీఐ రాజేష్ ఆధ్వర్యంలో సిబ్బంది హెల్మెట్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ రాజేష్ మాట్లాడుతూ హెల్మెట్ ధరించడం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

## గుడ్ టచ్ బ్యాడ్ టచ్ పై బాలికలకు అవగాహన

ఆగిరిపల్లి జూన్ 28 ప్రభాతవార్త :ఆగిరిపల్లి ఉన్నత పాఠశాలలో బుధవారం స్థానిక ఎస్సై నంబూరు చంటిబాబు ప్రీ ప్రైమరీ విద్యార్థులకు గుడ్ టచ్ బ్యాడ్ టచ్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎవరైనా తప్పుగా ప్రవర్తిస్తే వారి గురించి తల్లిదండ్రులకు లేదా ఉపాధ్యాయులకు తెలియపరచాలని అన్నారు. ఇతని ఇబ్బందులు ఏమైనా ఉన్నట్లయితే మహిళా పోలీసులకు తెలియజేయాలని ఆడపిల్లలు ప్రతి విషయాన్ని ధైర్యంగా ఎదుర్కోవాలన్నారు. బాలికలు బాగా చదువుకొని ఉన్నత ఉద్యోగాలు చేయాలని, చట్టాలు గురించి తెలుసుకోవాలని వివరించారు. జిల్లా ఎస్పీ మేరీ ప్రశాంతి ఆదేశాలు మేరకు డిఎస్పీ అశోక్ కుమార్ ఆధ్వర్యంలో సీఐ పర్యవేక్షణలో కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎస్సై తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ శ్రీనివాస్ హెచ్ ఎం పుష్పలత ఉపాధ్యాయులు, మహిళా పోలీసులు ,రెండవ తరగతి నుండి ఆరో తరగతి వరకు బాలికలు పాల్గొన్నారు.

# జగనన్న సురక్ష ఒక వరం

చాట్రాయి, జూన్ 28, ప్రభాతవార్త : జగనన్న సురక్ష అనే పథకం ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని దీన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకార సంఘ యూనియన్ చైర్మన్ దేశి రెడ్డి రాఘవ రెడ్డి చెప్పారు. చిత్తపూర్ లో ఏర్పాటు చేసిన జగనన్న సురక్ష పై అవగాహన సదస్సులో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూలై 4 నుండి జగనన్న సురక్ష పథకం అమలు చేయనున్నట్లు చెప్పారు. ఈ పథకం ద్వారా ప్రజలకు ఎలాంటి అవసరాలు ఉన్నా తెలియచెప్పి పరిష్కారం చేయించుకోవాలని కోరారు. ముఖ్యంగా ఆదాయ కుల ధృవపత్రాలు పైసా ఖర్చు లేకుండా పొందవచ్చు అని కావలసినవారు ఈ పథకంలో దరఖాస్తు చేసుకోవాలని ఆయన కోరారు. ప్రజలకు మరింత మేలు చేయాలని లక్ష్యంతోనే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వినూత్నమైన పథకాలను ఏర్పాటు చేసి ప్రజల ముందుకు తీసుకెళుతున్నారని ప్రతి ఒక్కరు ఆయనకు అండగా నిలవాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఇప్పటికే ఎన్నో పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారని ఇంకా ఎవరికైనా పథకాలు రాకుంటే తమ దృష్టికి తీసుకురావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. నిత్యం అధికారులు కూడా అందుబాటులో ఉండే విధంగా సచివాలయ వ్యవస్థను రూపకల్పన చేయటం వల్ల ప్రజలకు ఎంతో మేలు జరిగిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ విశ్వనాధరావు, సర్పంచ్ తిరువీధి రమేష్, పలువురు పాల్గొన్నారు.

# మేధాశక్తి పెరగాలి



చాట్రాయి, జూన్ 28, ప్రభాతవార్త : విద్యార్థుల్లో మేధాశక్తి పెరగాలని అప్పుడే ఉత్తమ పౌరులుగా తయారవుతారని జిల్లా విద్యాశాఖ అధికారి రవి సాగర్ చెప్పారు. రిజర్వ్ బ్యాంక్ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ శాఖ నిర్వహించిన జిల్లా స్థాయిలో క్విజ్ పోటీలో విజేతలకు నగదు,ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు పోటీపడి చదవాల్సిన పరిస్థితి ఏర్పడిందని బాగా చదివిన విద్యార్థులకు ఎన్నో ప్రోత్సాహాలు ఉన్నాయని చెప్పారు. భారత రిజర్వ్ బ్యాంకు అఖిలభారత స్కూలు పేరుతో ముందుగా ప్రతి మండలంలో క్విజ్ పోటీలు నిర్వహించడం జరిగిందని ఆ తర్వాత జిల్లా స్థాయిలో పోటీ నిర్వహించగా చాట్రాయి మండలంలో చిన్నంపేట జిల్లా పరిషత్ హై స్కూల్ కి చెందిన విద్యార్థులు విజేతలుగా భూబత్తుల కేదార్నాథ్ గౌడ్, డి. మధు లు ద్వితీయ స్థానం సాధించడంతో 7500 నగదు తో పాటు ప్రశంస పత్రాలను అందజేశారు. అయితే వీరిద్దరూ మండల స్థాయిలో కూడా ప్రథమ స్థానం సాధించడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా యూనియన్ బ్యాంక్ రీజినల్ మేనేజర్ ఎం ఆర్ కే మూర్తి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో సకల సౌకర్యాలతో కూడిన ఉత్తమ విద్యను అందిస్తున్నందున విద్యార్థులు తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాల వైపు మొగ్గు చూపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి వి బ్రహ్మచారి,ప్రధానోపాధ్యాయులు డి హర్ష తదితరులు విద్యార్థులను అభినందించారు.

# కేసుల్లో పట్టుబడిన వాహనాలు వేలం

చాట్రాయి, జూన్ 28, ప్రభాతవార్త : చాట్రాయి పోలీస్ స్టేషన్ పరిధిలో వీరు కేసుల్లో పట్టుబడిన వాహనాలను ఈనెల 30న వేలం వెయినున్నట్లు చాట్రాయి ఎస్సై ప్రతాప్ రెడ్డి ఒక పాటలో తెలియజేశారు. ఈనెల 30న ఉదయం 10 గంటలకు వేలం ప్రారంభమవుతుందని మొత్తం 31 వాహనాలు వేలం వేసేందుకు రంగం సిద్ధం చేసినట్లు ఆయన వివరించారు. వేలంపాటలో పాల్గొనేవారు తమ ఆధార్, పాన్ కార్డులను జిరాక్స్ కాపీలు తీసుకురావాలని ద్విచక్ర వాహనాలు పాడుకోవదలచినవారు ముందుగా 5000 డిపాజిట్ కట్టాలని, ఆటో కార్లు పాడదల్చినవారు 10000 డిపాజిట్ కట్టాలని ఆయన చెప్పారు. వేలం పూర్తయిన తర్వాత వేలంలో పాడిన పైకానికి అదనంగా 18 శాతం జీఎస్టీ చెల్లించాలని చెప్పారు. మరిన్ని వివరాలు కావలసినవారు చాట్రాయి పోలీస్ స్టేషన్లో సంప్రదించాలని ఆయన తెలిపారు.

# జగనన్న సురక్ష సర్వే వివరాలు

తణుకు, అత్తిలి- ప్రభాత వార్త: తణుకు మండలం లో జగనన్న సురక్ష సర్వే కి సంభందించి న రిపోర్ట్ ను ఎంపిడిఓ శ్రీనివాస్ తెలిపారు. కోణాల లో 738 గృహములుకు 604 పూర్తయినట్లు తెలిపారు. 234 సేవలకు టోకెన్లు ఇచ్చారు. 190 సర్వీసెస్ అప్లోడ్ చేసారు కొమరవరం లో 1914 గృహములుకు 1546 పూర్తయినట్లు తెలిపారు. 482 టోకెన్లు ఇచ్చారు. 360 సర్వీసెస్అ ప్లోడ్ చేసారు. ముద్దాపురం లో 1008 గృహములుకు 358 పూర్తయినట్లు తెలిపారు. 72 టోకెన్లు ఇచ్చారు. 35 సర్వీసెస్ అప్లోడ్ చేసారు. వేల్పూరు-1 లో 1859 గృహములుకు 887 పూర్తయినట్లు తెలిపారు. 38 టోకెన్లు ఇచ్చారు. 102 సర్వీసెస్ అప్లోడ్ చేసారు.

# మలేరియా వ్యాధి పై విద్యార్థులకు పోటీలు

తణుకు , అత్తిలి - ప్రభాత వార్త :తణుకు మునిసిపాలిటీ పరిధిలోని రవీంద్రనాథ్ ఠాగూర్ మునిసిపల్ స్కూల్ నెంబర్ 4 వద్ద సబ్ యూనిట్ ఆఫీసర్ జి.వెంకటేశ్వరరావు మలేరియా నివారణ మాసోత్సవం నిర్వహణలో భాగంగా మలేరియా వ్యాధిపై విద్యార్థులకు"వక్తృత్వ పోటీలు నిర్వహించారు. మొదటి రెండు స్థానాల్లో నిలిచిన జి.మానస,ఆర్.లలిత్ లకు హెడ్ మాస్టర్ కె.కర్నేలు ఆధ్వర్యంలో బహుమతులు అందచేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు వ్యాధుల పట్ల అవగాహన కలిగి,ముందస్తు జాగ్రత్తలలో భాగంగా వ్యక్తిగత మరియు పరిసరాల పరిశుభ్రత పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఫైలేరియా యూనిట్ సూపర్వైజర్ కె.సత్యన్నారాయణ, వార్డ్ హెల్త్ సెక్రెటరీ కె. వెంకట లక్ష్మీ, సబ్ యూనిట్ హెల్త్ అసిస్టెంట్స్ ఎన్.తాతాజీ,ఎం.శ్రీనివాస్,క్లాస్ టీచర్ పి.మాధవి, ఆశా కార్యకర్త వై.సువార్తమ్మ పాల్గొన్నారు.

# సచివాలయం కన్వీనర్స్ సమావేశం

అత్తిలి- ప్రభాత వార్త :రాష్ట్ర పౌరసరఫరాల వినియోగదారుల శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు ఆదేశాలు మేరకు అత్తిలి మండల అధ్యక్షులు పైబోయిన సత్యనారాయణ అధ్యక్షతన అత్తిలి మండల జే సి ఎస్ కన్వీనర్ రామరాజు తో అత్తిలి గ్రామ పంచాయితీ భవనం వద్ద అత్తిలి మండల సచివాలయాల కన్వీనర్స్ సమావేశం ఏర్పాటుచేశారు. 20 గ్రామాల సచివాలయాల కన్వీనర్స్ పాల్గొనాలని రామరాజు కోరారు.

# తణుకు లో జగనన్న సురక్ష శిక్షణ

తణుకు , అత్తిలి - ప్రభాత వార్త :తణుకు పురపాలకసంఘము నందుల 11, 12వ వార్డ్ 11వ నెంబర్ సచివాలయం ఇరగవరం రోడ్ నందు, 10, 20వ వార్డ్ 10వ సచివాలయం ఎర్రమిల్లి వారి వీధి నందు జగనన్న సురక్ష కార్యక్రమములో భాగంగా ట్రైనింగ్ కార్యక్రమం నిర్వహించారు. పట్టణ కన్వీనర్ యిందుగుపల్లి బాలరామకృష్ణ ,సచివాలయ కన్వీనర్స్ నర్గాని సత్యనారాయణ ,సామంతుల అప్పారావు ,జల్లూరి జగదీష్ ,మెహరున్నిసా బేగం ,కోట్ల నాగమణి,నాయకులు పొట్ల సురేష్ ,హనుమంతు నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# రిటైర్డ్ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకుడు మృతి.

తణుకు, అత్తిలి ప్రభాత వార్త: తణుకు పురపాలకసంఘం రిటైర్డ్ పారిశుధ్య కార్మికుడు, తణుకు మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకుడు గూడెల్లి ఎర్రియ్య (76)బుధవారం తణుకులో తన నివాసమందు గుండెపోటుతో ఆకస్మిక మృతి చెందారు. ఎర్రియ్యకు భార్య, ఇరువురు కుమారులు, ఇరువురు కుమార్తెలు వున్నారు. మున్సిపల్ పారిశుధ్య కార్మికునిగా పనిచేస్తూ ఎర్రియ్య ఎఐటియుసి కార్మిక హక్కులు సాధనకు జరిగే పోరాటాల్లో చురుగ్గా పాల్గొనేవారు. ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు కోనాల భీమారావు, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ తణుకు శాఖ అధ్యక్షుడు బొద్దాని నాగరాజు గూడెల్లిఎర్రియ్య భౌతికకాయానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఎర్రియ్య మృతికి తీవ్ర సంతాపాన్ని, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

# పూర్వ ప్రాథమిక విద్యపై శిక్షణ

అత్తిలి - ప్రభాత వార్త: తిరుపతిపురం సెక్టార్ పరిధిలో గల అంగన్వాడీ కార్యకర్తలకు హబ్ అంగన్వాడీ టీచర్ తో పూర్వ ప్రాథమిక విద్యపై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు .నిత్యం వాట్సాప్ గ్రూప్ లో వచ్చే కార్యక్రమాలతో నైపుణ్యాలు పెంపొందించటం జరుగుతుందనీ ప్రాజెక్ట్ పర్యవేక్షకురాలు ఎం .శ్రీదేవి తెలిపారు .మేధాభివృద్ధి , శరీరాభివృద్ధి , సామాజికాభివృద్ధి , భాషాభివృద్ధి , గణితాభివృద్ధి గురించి తెలియజేసారు .మహిళా సంరక్షణాధికారి రాగసుధ , సీహెచ్ .ఆర్ .కె .కుమారి తదితరులు పాల్గొన్నారు.

# మొగల్తూరు లో ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం

మొగల్తూరు జూన్ 28ప్రభాతవార్త : మండలంలోని మొగల్తూరు గ్రామ సచివాలయం మూడు పరిధి కొత్తకాయలతిప్పనందు బుధవారం ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో భాగంగా మెడికల్ ఆఫీసర్ డాక్టర్ దినేష్ గ్రామ ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు చేశారు అనంతరం ప్రాథమిక పాఠశాల, అంగన్వాడీ, విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది వివిధ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు

# సిఎం జగనన్న విద్యారంగంలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకువచ్చారు



కైకలూరు జూన్ 28 (ప్రభాతవార్త) :పేదరికం నుండి బయట పడాలంటే చదువు ఒక్కటే మార్గం-జగనన్న విద్యారంగంలో విప్లవాత్మకమైన మార్పులు తేవడం ద్వారా ఆంధ్రప్రదేశ్ ను దేశంలోనే నెంబర్ 1 స్థానంలో నిలిపారని ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి బుధవారం పార్వతీపురం మన్యం జిల్లా కురుపాంలో జగనన్న అమ్మఒడి నాలుగో విడత కార్యక్రమాన్ని ప్రారంభించి బటన్ నొక్కి నగదు తల్లుల ఖాతాలలో జమ చేశారు. ఈ నేపథ్యం లో పచ్చిమ గోదావరి జిల్లాస్థాయి కార్యక్రమం భీమవరం లో ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో జిల్లా యంత్రాంగం నిర్వహించింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరావు తో కలసి ఎమ్మెల్సి జయమంగళ వెంకటరమణ ముఖ్యఅతిథిగా పాల్గొని జిల్లా కలెక్టర్, స్థానిక శాసనసభ్యులు ప్రజాప్రతినిధులుతో కలిసి జగనన్న అమ్మఒడి పథకం కింద జిల్లాలో రూ. 215, 30, 10, 000 (రెండు వందల పదిహేను కోట్ల ముప్పై లక్షల పది వేలు రూపాయిల ) చెక్కు నమూనా చెక్కును తల్లులకు అందజేశారు. జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి, జిల్లా ఎస్పీ యూ. రవి ప్రకాష్, సయ్యపరాజు గుర్రాజు, విద్యాశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలి




పోడూరు, జూన్ 28, ప్రభాత వార్త : మండలంలో సమస్యల పరిష్కారానికి, గ్రామాల సమగ్ర ప్రగతికి అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని జడ్పీటీసీ సభ్యుడు గుంటూరి పెద్దిరాజు అన్నారు. పోడూరు ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ ఎస్.సుమంగళి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో నెలకొన్న సమస్యలు అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించాల్సిన బాధ్యత ప్రజాప్రతినిధులందరిపై ఉందన్నారు. పార్టీలు, ప్రాంతాలనే విభేదాలు లేకుండా పరస్పర ఒకరికొకరు సహకారం అందించాలన్నారు. ప్రభుత్వం నిర్వహించే అభివృద్ధి పనులు, అంగన్వాడీ కేంద్రాలు, పాఠశాలలను తరచూ పర్యవేక్షించాలన్నారు. ఎంపీడీవో సుహాసిని మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టే సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల్లో అధికారులకు ప్రజాప్రతినిధులు భాగస్వామ్యులై తోడ్పాటు అందించాలన్నారు. అర్హులైనవారికీ అందని పథకాలను వర్తింపజేసేందుకు జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రభుత్వం నిర్వహిస్తుందన్నారు. దీనిని ప్రజలు సద్వినియోగం చేసుకునేలా చూడాలన్నారు. పలువురు సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు పలు సమస్యలను ఆయా శాఖల సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. సకాలంలో చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో వైఎస్ ఎంపీపీలు ఇందుకూరి సీతారామారాజు, సత్యనారాయణ, తహశీల్దార్ ఆర్వీ కృష్ణారావు, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా ముళ్ళపూడి వెంకటరమణ జయంతి



భీమవరం జూన్ 28 ప్రభాతవార్త :సినీ హాస్య రచయిత ముళ్ళపూడి వెంకటరమణ జయంతి కార్యక్రమాన్ని స్థానిక వెంకట్రామ థియేటర్ కాన్ఫరెన్స్ హాల్లో పట్టణ కళాకారుల సంఘం అధ్వర్యంలో నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కళాకారుల సంఘం కన్వీనర్ చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ ఒక తరం సినిమా రంగానికి తనదైన శైలిలో సేవలు అందించి మన భారతీయ చలన చిత్ర చరిత్రలో చాటి చెప్పిన ముళ్ళపూడి ఒకరని అన్నారు. బాపు రమణల సమ్మేళనంతో వేలాది చిత్రాలు యుగాంతం వరకు నిలిచిపోతాయని అన్నారు. కళరంజని నాటక పరిషత్ అధ్యక్షులు జవ్వాధి శ్రీనివాస్, శోభనబాబు అసోసియేషన్ సభ్యులు భట్టిప్రోలు శ్రీనివాసరావు, తెలుగు పండితులు కలిగోట్ల గోపాలశర్మ మాట్లాడుతూ రెండు ముందు తరాల సినీ రంగాన్ని శాసించిన ముళ్ళపూడి బాపులు చిరస్మరణీయులని, వెంకటరమణ రచనలు, బాపు చిత్రాలు సమాంతరంగా నడిచాయని, సినిమా రంగానికి వీరు చేసిన సేవలు వర్ణించలేమని అన్నారు. కార్యక్రమంలో పులపర్తి శ్రీనివాస్, కలిదిండి శిరీష పాల్గొన్నారు.

## బాధిరుల పాఠశాల నూరు శాతం పాస్



భీమవరం జూన్ 28 ప్రభాతవార్త :శ్రీవేంకటేశ్వర బధిర ఉన్నత పాఠశాలలో పదో తరగతిలో నూరుశాతం ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు ప్రశంసాపత్రాలు, నగదు, మెడల్స్ అందించే కార్యక్రమాన్ని శ్రీవిజ్ఞానవేదిక అధ్వర్యంలో నిర్వహించారు. ఆర్టీసి డిపో మేనేజర్ గిరిధర్ కుమార్ మాట్లాడుతూ మూగ చెవుడు విద్యార్థులకు విద్యను బోధించడం అనితర సాధ్యమని, తిరుమల తిరుపతి దేవస్థానం వారు ఇటువంటి అభాగ్యులకు ప్రత్యేక పాఠశాలను ఏర్పాటు చేసి వారి జీవితాల్లో వెలుగు నింపడం గొప్ప విశేషమని అన్నారు. నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ 2022-23 విద్యా సంవత్సరంలో పదో తరగతి శ్రీవేంకటేశ్వర బధిర ఉన్నత పాఠశాలలోని 12 మంది నూరుశాతం ఉత్తీర్ణత సాధించారని, వారి పరిధిలో అత్యధిక మార్కులు సాధించారని, వారిని ప్రోత్సహిస్తూ గన్నాబత్తుల పద్మిని (హైదరాబాద్) సౌజన్యంతో ప్రశంసాపత్రాలు, నగదు, మెడల్స్ అందించామని తెలిపారు. కార్యక్రమంలో ఆక్వా సీహెచ్ రవికుమార్, బధిర పాఠశాల ప్రిన్సిపాల్ తిరుపతిరావు, అధ్యాపకులు పద్మనాభరాజు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## సచివాలయాల ద్వారా మెరుగైన సేవలు



భీమవరం జూన్ 28 ప్రభాతవార్త :గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా మెరుగైన సేవలు అందించి ప్రజల మన్ననలు పొందాలని జిల్లా జాయింటు కలెక్టరు ఎస్.రామ్ సుందర్ రెడ్డి అన్నారు . బుధవారం పురపాలక సంఘం పరిధిలో 36 వ వార్డు శివరావు పేట, 37వ వార్డు సూర్యనారాయణ పురం వార్డు సచివాలయాలను జిల్లా జాయింటు కలెక్టరు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. మొత్తం ఎంత మంది పనిచేస్తున్నారు, ఈ రోజు ఎంత మంది హాజరు అయ్యారని ఆయన ఆరా తీశారు. సచివాలయంలో సిబ్బంది హాజరు పట్టిక, సంక్షేమ పథకాల క్యాలెండరు, ప్రజా సమస్యల పరిష్కారం నివేదిక రిజిస్టరు, తదితర వాటిని జిల్లా జాయింటు కలెక్టరు పరిశీలించారు. వచ్చే నెలలో ప్రభుత్వం అమలు చేసే పథకాలకు సంబంధించి లబ్ధిదారుల జాబితాను సోషల్ ఆడిట్ చేశారా లేదా అన్నది పరిశీలించారు. సంబంధిత అర్హుల జాబితాను ప్రతినెల గ్రామ, వార్డు సచివాలయంలో ప్రదర్శించాలని ఆయన అన్నారు. జగనన్న సురక్ష పథకం ఇంటింటి సర్వే ఎలా జరుగు తుందని ఆరా తీశారు. ప్రజలు ఇచ్చిన ప్రతి పిర్యాదును స్వీకరించి ఏ రోజు డేటా ఆ రోజు ఆన్లైన్ చేయాల న్నారు. ప్రజలకు సేవలను ఇంటి వద్దనే అందించేందుకు సచివాలయ వ్యవస్థ ఎంతో కీలకమని సచివాలయ ఉద్యోగులు సక్రమంగా విధులు నిర్వర్తించి ప్రభుత్వ పథకాలకు సంబంధించి ప్రజ లందరికీ అవగాహన కల్పించాలన్నారు. సచివాలయంలో ఆలస్యం లేకుండా ప్రజలకు పౌర సేవలు అందాలి అని, అవి కూడా ప్రజలు సంతృప్తి చెందే విధంగా నిర్దిష్ట సమయంలో అందించడం ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. సచివాలయ వ్యవస్థ ప్రజలు మెచ్చే విధంగా పని చేయాలని, ఎక్కడా పిర్యాదులు రాకుండా సేవలు అందించాలని ఆయన అన్నారు. ప్రతి పథకం లబ్ధి దారులు జాబితా బయట డిస్ప్లే తప్పక చెయ్యాలని, పథకాలు అందరికీ తెలిసేలా బయట డిస్ప్లే బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. నోటీస్ బోర్డులు, బయట వివిధ పథకాల ఫ్లెక్సీలను పరిశీలించి అధికారులకు, సిబ్బందికి తగు సూచనలను జిల్లా జాయింటు కలెక్టరు ఎస్.రామ్ సుందర్ రెడ్డి సూచించారు. జిల్లా జాయింటు కలెక్టరు వెంట తహశీల్దారు వై రవి కుమార్ , సచివాలయం, రెవిన్యూ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# రైల్వే అండర్ బ్రిడ్జి సీఫేజ్ అరికట్టాలి :కలెక్టర్ ప్రశాంతి




భీమవరం జూన్ 28 ప్రభాతవార్త :రైల్వే అండర్ బ్రిడ్జి సీపేజ్ లను వెంటనే అరికట్టాలని జిల్లా కలెక్టర్ శ్రీమతి పి. ప్రశాంతి సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ జిల్లా కలెక్టర్ ఛాంబర్ నందు జిల్లా కలెక్టర్ శ్రీమతి పి.ప్రశాంతి భీమవరం పట్టణంలోని మూడు ఆర్.యు.బి ల సీపేజ్ లపై సంబంధిత రైల్వే అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆర్ యు బి లలో సీపేజ్ ల వలన ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారన్నారు. వెంటనే రైల్వే అధికారులు సంబంధిత కాంట్రాక్టర్ లతో మాట్లాడి రెండు, మూడు రోజుల్లో సీపేజ్ లను అరికట్టేందుకు పూర్తిస్థాయిలో చర్యలు తీసుకోవాలన్నారు. ఆర్ యు బి లు ఎప్పుడు శుభ్రంగా ఉంచేలా మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో రైల్వే ఎడిఎం ఆ శంకర్, మున్సిపల్ ఇంజనీర్ పి. త్రినాధరావు, ఆర్ అండ్ బి ఈఈ లోకేశ్వర్, సంబంధిత కాంట్రాక్టర్లు, తదితరులు పాల్గొన్నారు.

# భీమవరం లో జనసేన సభ స్థలి పరిశీలిస్తున్న నేతలు, పోలీస్



భీమవరం జూన్ 28 ప్రభాతవార్త :ఈ నెల 30 వ తేదీన జరిగే వారాహి విజయ యాత్రలో బాగంగా జరిగే బహిరంగ సభకు సంబందించిన వివరాలను పోలీస్ అధికారులకు తెలియజేస్తున్న జిల్లా అధ్యక్షులు,నియోజవర్గం ఇంఛార్జి కొటికలపూడి గోవిందరావు, రాష్ట్ర ప్రోగ్రామ్ కమిటీ చైర్మన్ కళ్యాణం శ్రీనివాస్ (కేకే ) . వీరితో పాటు పి ఎ సి సభ్యులు కనకరాజు సూరి గ జిల్లా ప్రధాన కార్యదర్శులు కరాటం సాయి , చెనమల్ల చంద్రశేఖర్ ,నాయకులు బండి రమేష్ కుమార్ ఉన్నారు .

# పేద విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ



కైకలూరు జూన్ 28 (ప్రభాతవార్త). మండలంలోని గోపవరం ,చింతలచెరువు,రాచపట్నం గ్రామాల్లో ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర వాణిజ్య విభాగ ప్రధాన కార్యదర్శి పి జె ఎస్ మాల్యాద్రి సహకారంతో పుస్తకాల పంపిణీ చేశారు. మాజీ ఎమ్మెల్సీ కమ్మిలి విఠల్ రావ్ ,మండల పార్టీ అధ్యక్షులు పి త్రినాధరాజు చేతుల మీదుగా 250 మంది విద్యార్థులకు నోట్ బుక్స్ మరియు పెన్నులు అందజెశారు. ఈ సందర్భంగా కమ్మిలి మాట్లాడుతూ ప్రతి ఏడాది పేద విద్యార్థులకు పయిడి మర్రి వెంకటసుబ్బారావు అభిలాష మేరకు వారి కుమారుడు మాల్యాద్రి నోట్ పుస్తకాలు పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. దాత మాల్యాద్రి మాట్లాడుతూ విద్యార్థులందరూ చక్కగా చదువుకొని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను చేరాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో టిడిపి నేతలు రాష్ట్ర యాదవ సాధికార సమితి తలారి రాజేష్, కార్యదర్శి చెక్క పూర్ణచంద్రరావు,గంగుల యేసు రాజు కంచర్ల రామకృష్ణ తదితర నేతలు పాల్గొన్నారు.

# ప్రభుత్వానికి గుణపాఠం చెప్పేందుకు ప్రజలు సిద్ధం.... పవన్ ప్రశ్నించడం తప్పా.... బొమ్మిడి నాయకర్



ప్రభాతవార్త నరసాపురం : ప్రజా శ్రేయస్సు లక్ష్యంగా జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ప్రారంభించిన వారాహి యాత్రలో భాగంగా నరసాపురం నియోజకవర్గంలో నిర్వహించిన వారాహి బహిరంగ సభను ఘన విజయం చేయడానికి సహకరించిన పోలీస్ సిబ్బందికి, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులకు, మెడికల్ సిబ్బందికి, జనసేన పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, జనసైనికులకు, వీర మహిళలకు మరియు ప్రజలందరికీ నరసాపురం జనసేన పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించి హృదయపూర్వక కృతజ్ఞతలు నరసాపురం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ మరియు రాష్ట్ర మత్స్యకార వికాస విభాగ చైర్మెన్ బొమ్మిడీ నాయకర్ తెలిపారు. ఈ సంధ్బంగా నాయకర్ మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ వారాహి యాత్ర విజయవంతం అయిన తర్వాత జిల్లాలో ఉన్న మంత్రులు గాని స్థానిక శాసనసభ్యులుగాని ప్రెస్ మీట్ లు పెట్టి వారికి తోచిన విధంగా అర్థం పర్థం లేని మాటలు మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. పవన్ కళ్యాణ్ వారాహి యాత్రలో మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో జరుగుతున్న అవినీతి గురించి ముందుకి సాగలేని ప్రాజెక్టుల గురించి ప్రజలు పడుతున్న ఇబ్బందులు గురించి రాష్ట్ర ప్రభుత్వాన్ని నిలదీయడం ప్రశ్నించడం తప్పా అని నాయకర్ అడిగారు. పవన్ జీవన విధానంలో ఆయన సినిమా తీస్తేనే ఆర్థికం వస్తుందని తద్వారా రాష్ట్రంలో ఎంతోమంది ప్రజలకు ఆర్థిక సహాయం చేశారని అన్నారు. అంతేగాని తండ్రులు ఇచ్చిన ఆస్తులు గాని అవినీతి ఆస్తులు గాని ఆయన దగ్గర లేవని అన్నారు. అలాగే కొందరి ముఖ్య మంత్రులు లాగా నేర చరిత్ర , జైలు జీవితం అనుభవించిన మనిషి కాదని తెలిపారు, ఇదే సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. రాష్ట్రంలో రోడ్లు సరిగా లేవని మన నియోజకవర్గానికి వచ్చేటప్పటికి త్రాగునీరు సమస్య తీవ్రంగా ఉందని అన్నారు. విద్యుత్ సమస్య తో ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని అనేకమార్లు కరెంటు తీసేసిన వైనం కనపడుతుందని అన్నారు.